
అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 7-8-2023 | సమగ్ర తెలుగు దినపత్రిక | www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 218 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



మీకు పాటనిచ్చి పోతున్నానమ్మో..



అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో గద్దర్ అస్తమయం

- సివిల్ ఇంజినీరింగ్ చదివి పీపుల్స్‌వార్‌వైపు పయనం
- ఉద్యమమేదైనా పాటే తన ఆయుధం
- ఆయన ప్రతిపాటా ఓ తూటా
- సంతాపం ప్రకటించిన శాసనసభ, మండలి
- నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు : సీఎం ఆదేశం
- ప్రజల సందర్శనార్థం ఎల్బీస్టేడియంలో భౌతికకాయం
- సంతాపం తెలిపిన గవర్నర్, సీఎంలు కేసీఆర్, జగన్, సీపీఐ(ఎం) నేతలు రాఘవులు, తమ్మినేని, బి.వెంకట్
- అపోలో ఆస్పత్రిలో గద్దర్ భౌతికకాయానికి రేవంత్, రాక్రే నివాళి
- సంతాపం తెలిపిన సాంస్కృతిక సంస్థలు, ప్రజా సంఘాలు, నవతెలంగాణ సీజీఎం పి. ప్రభాకర్, ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్

వివరాలు 5లో..

అరుణ పతాకానికి అగ్ని స్వరాలనందించిన ఆ కంఠం ఆగిపోయింది. చరిత్రపై చెరగని సంతకం చేసి వెళ్లిపోయింది. అతడు జనం గుండెల చప్పుడు... పీడితజన గర్జన... ప్రజా కళారంగానికి నూతన వొరవడి... సాంస్కృతికోద్యమ చరిత్రలో ఓ మైలురాయి. అతని పాట ఓ ఎర్రెర్రని బాట... విప్లవోద్యమానికి ఓ సరికొత్త నేపథ్య సంగీతం... ఒక్క మాటలో చెప్పాలంటే, పొడుస్తున్న పొద్దై ఈ నేలను ముద్దాడిన డెబ్బైనాలుగేండ్ల యుద్ధగీతం గద్దర్... ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని విషాదం



మోడీ హయాంలో ఆర్థిక స్థితి దుర్భరం

ధరలు పెరుగుదల, నిరుద్యోగంపై దేశవ్యాప్త పోరు

- సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు ఆందోళనలు
- బీజేపీని ఏకాకిని చేసి ఓడించేందుకు ఉమ్మడి ప్రయత్నాలు
- ఎస్కేఎం, కార్మిక సంఘాల ఆందోళనకు మద్దతు
- లైంగికదాడులకు వ్యతిరేకంగా మహిళా ర్యాలీకి మద్దతు
- పార్లమెంట్‌లో చర్చ లేకుండా కీలక బిల్లు ఆమోదం దారుణం : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వం దేశాన్ని ఆర్థికంగా దుర్భర స్థితికి తీసుకొచ్చిందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ధ్వజమెత్తారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరల పెరుగుదల, నిరుద్యోగంపై వారం రోజుల పాటు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు వారం రోజుల పాటు దేశవ్యాప్తంగా ఆందోళనలకు కేంద్ర కమిటీ పిలుపు ఇచ్చిందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు హరికిషన్ సింగ్ సుర్జీత్ (హెచ్‌కెఎస్) భవన్‌లో జరిగిన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమావేశాలు ఆదివారం ముగిశాయి. అనంతరం సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడుతూ కేంద్ర కమిటీ నిర్ణయాలను

...11లో

ముంచింది కాంగ్రెస్సే

హస్తంపై శివాలెత్తిన సీఎం

ఏ అంశాన్ని.. ఎప్పుడు, ఎక్కడ ఎలా ఉపయోగించుకోవాలో తెలిసిన నేత సీఎం కేసీఆర్. ఏ వేదిక నుంచి ఏయే విషయాలను ప్రస్తావిస్తే.. తమకు ప్రయోజనం కలుగుతుందో కూడా ఆయనకు బాగా తెలుసు. అందుకే రానున్న శాసనసభ ఎన్నికల ప్రచారానికి ఆయన అసెంబ్లీనే వేదిక చేసుకున్నారు. అందులో భాగంగా ఆదివారం 'తెలంగాణ ఆవిర్భావం.. సాధించిన ప్రగతి...' అనే అంశంపై సభలో లఘు చర్చ సందర్భంగా దాదాపు రెండు గంటలకు పైగా ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల పూర్వాపరాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆనాటి ఉద్యమం, కాల్పులు, అణచివేత గురించి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా అంశాలను వివరిస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి చెందిన నాటి నెహ్రూ నుంచి నేటి రేవంత్ వరకూ అందరిపైనా విమర్శలు గుప్పించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ మోకాలడ్డుతోందని ఆయన దుయ్యబట్టారు. ఆ పార్టీకి చెందిన రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ గతంలో చెప్పిన మాటలను ఉటంకిస్తూ ఎద్దేవా చేశారు. తొమ్మిదేండ్ల కాలంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఏకరువు పెట్టిన ఆయన... రాష్ట్రం సాధించిన ప్రగతిని సోదాహరణంగా వివరించారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా ఉద్యోగులకు పే స్కేలును అమలు చేస్తామంటూ సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. సమయం వచ్చినప్పుడు పింఛన్లు కూడా పెంచుతామని హామీనిచ్చారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, సీఎం కేసీఆర్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీ కమిటీ హాల్‌లోని ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. మరోవైపు రాష్ట్ర శాసనసభ, మండలిలో ఆర్టీసీ బిల్లు ఆమోదం పొందింది. అనంతరం ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.



తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలపై సుదీర్ఘ ప్రసంగం

- అభివృద్ధి, సంక్షేమ పథకాల ఏకరువు
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పే స్కేలు అమలుకు హామీ
- ప్రశ్నోత్తరాలు రద్దు- జయశంకర్‌కు నివాళి
- ఆర్టీసీ బిల్లుకు ఆమోదం.. ఉభయ సభలు నిరవధిక వాయిదా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉన్న తెలంగాణను ఊడగొట్టింది.. ముంచింది కాంగ్రెస్ పార్టీయేననీ, జవహర్‌లాల్ నెహ్రూనే దానికి కారణమని సీఎం కేసీఆర్ విమర్శించారు. 'రాష్ట్ర ఆవిర్భావం, సాధించిన ప్రగతి'పై ఆదివారం శాసన సభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ దగ్గర నుంచి నేటి రేవంత్‌రెడ్డి వరకు ఇదే తీరుగా ఉన్నారని తెలిపారు. భట్టి విక్రమార్క మాట మాట్లాడితే.. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అంటరు కదా!.. ఆ పార్టీయే మన కొంపముంచిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని విడిగొట్టిన సందర్భంలో ఇచ్చిన హామీలను కాలరాస్తే కాంగ్రెస్ పార్టీ ప్రేక్షకపాత్ర వహించిం దని విమర్శించారు. చివరకు 1969 ఉద్యమ సమయంలోనూ ఆపార్టీ కర్కషంగా వ్యవహరించింద న్నారు. ఎంత రాసి రంపాన పెట్టారో.. ఎంత మందిని కాల్చి చంపారో.. ఆ ఘన చరిత్ర అంతా కాంగ్రెస్‌దే అంటూ విమర్శించారు. ఇది చరిత్రలో రికార్డయిందని చెప్పారు. 58 సంవత్సరాల సుదీర్ఘ

...5లో


> కరెంట్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే..

రాష్ట్ర గ్రాంట్లలో 44 శాతం కోత

- రూ.38,668 కోట్లలో కేంద్రం ఇచ్చింది రూ.8,619 కోట్లే
- 2021-22 ఆర్థిక సంవత్సరానికి కాగ్ నివేదికలో వెల్లడి

2లో..

రైట్...రైట్...



- టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విలీనానికి గ్రీన్ సిగ్నల్
- బిల్లుపై సంతకం చేసిన గవర్నర్
- ఆమోదించిన ఉభయసభలు
- వాళ్లూ మా బిడ్డలే : సీఎం కేసీఆర్
- ఆర్టీసీ ఉంటుంది : రవాణామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తయ్యింది. ప్రభుత్వం-గవర్నర్‌కు మధ్య జరిగిన అనేక నాటకీయ పరిణామాల మధ్య ఎట్టకేలకు ఆదివారం గవర్నర్ ఈ బిల్లుపై సంతకం చేశారు. శాసనసభ,

...11లో

రైల్వేస్టేషన్ల ఆధునీకరణకు శంకుస్థాపన

- రాష్ట్రంలోని 21 స్టేషన్ల పనులను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ



నవతెలంగాణ- విలేకరులు

అమృత్ భారత్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వేస్టేషన్లను రైల్వే శాఖ ఆధునీకరించనున్నది. ఈ పథకం కింద తొలిదశలో రాష్ట్రంలోని 21 రైల్వే స్టేషన్లను రూ.894.09 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న స్టేషన్లను

...11లో

పాక్‌లో పట్టాలు తప్పిన రైలు..

- 33 మంది మృతి..80 మందికి గాయాలు..
- కరాచీ నుంచి రావల్పిండి వెళ్తున్న హజారా ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం..



కరాచీ: పాకిస్తాన్‌లో ఆదివారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. రావల్పిండి వెళ్తున్న హజారా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 10 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో

...11లో

భగ్గుమంటున్న బియ్యం ధరలు

- ప్రపంచ దేశాలలో 12 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిక



న్యూఢిల్లీ : బాస్మతి యేతర బియ్యం ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం గత నెలలో నిషేధం విధించడంతో అంతర్జాతీయంగా బియ్యం ధరలు గత పుష్కర కాలంలో ఎన్నడూ లేని విధంగా గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఐక్యరాజ్యసమితి ఆహార-వ్యవసాయ

...2లో

బీరెన్ సర్కార్‌కు షాక్..

- మణిపూర్‌లో కేపీఏ మద్దతు ఉపసంహరణ
- 15 ఇండ్ల దహనం..ఆగని మూకదాడులు




ఇంఫాల్: మణిపూర్‌లో సీఎం ఎన్ బీరెన్‌సింగ్ ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఎన్డీయే మిత్రపక్షం కుకీ పీపుల్స్ అలయన్స్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఆదివారం సాయంత్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ ప్రకటించింది. మణిపూర్‌లో

...11లో

కాంక్రీట్ జంగిల్ !

పచ్చదనం మటుమాయం... అటవీ బిల్లుతో అనర్థాలు



అటవీ ప్రాంతంలో పచ్చదనాన్ని హరించి, దీర్ఘకాలంలో వాతావరణ మార్పులపై ప్రతికూల ప్రభావం చూపే అడవుల (సంరక్షణ) సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదించాయి. ప్రభుత్వం హడావిడిగా ఉభయ సభల చేత బిల్లుకు ఆమోదముద్ర వేయించుకుంది. బిల్లుకు మార్చిలోనే సవరణలు ప్రతిపాదించగా, వాటిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. అటవీ బిల్లు అనర్థాలకు కారణమౌతుందని పర్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ నేతృత్వంలో ఆ కమిటీ పని చేస్తోంది. చివరికి ఎట్టకేలకు బిల్లును పార్లమెంట్ సంయుక్త కమిటీ (జేపీసీ)కి నివేదించారు. ఈ కమిటీకి వెయ్యి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ కనీసం ఒక్క మార్పును కూడా సూచించలేదు. కమిటీలోని 31 మంది సభ్యులలో ఆరుగురు అసమ్మతి నోట్ అందజేశారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి సైతం అభ్యంతరాలు వచ్చాయి. వీటన్నింటినీ విస్మరించి, కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే లోక్‌సభ మూజువాణీ ఓటుతో దీనిని ఆమోదించింది.

అభివృద్ధి పేరిట దోపిడీ

2015-20 మధ్యకాలంలో దేశం 6,68,400 హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయింది. ప్రపంచంలో అటవీ భూములను కోల్పోతున్న దేశాల జాబితాలో

...11లో

ఎస్ఎఫ్ఐ చలో అసెంబ్లీ ఉద్రిక్తం

పెండింగ్ స్కాలర్‌షిప్స్, రియంబర్స్‌మెంట్‌పై కదం తొక్కిన విద్యార్థులు

- విద్యార్థి నాయకులపై పోలీసుల దాడి, అరెస్టు
- ముందస్తు అరెస్టులు, దాడిని ఖండిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపు





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్ఎఫ్ఐ 'చలో అసెంబ్లీ' కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలనీ, విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆదివారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని అసెంబ్లీకి చేరుకున్న విద్యార్థులు, నాయకులు.. నినాదాలు చేస్తూ అసెంబ్లీ వైపునకు దూసుకెళ్తుండగా పోలీసులు అడ్డుకొని వారిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు. ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి

...5లో



జాబిల్లిపై మొదటి చిత్రాన్ని పంపిన చంద్రయాన్-3

జైనులు మతపరమైన మైనార్టీలే

- మండలిలో అల్పసంఖ్యాక వర్గాల కమీషన్ (సవరణ) బిల్లు ఆమోదం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఐదు మతపరమైన అల్పసంఖ్యాకులతో పాటు జైనులు కూడా ఆ జాబితాలో చేరారు. ఈ మేరకు ఆదివారం శాసనసమండలిలో మంత్రి కొప్పుల ఈశ్వర్, అల్పసంఖ్యాక వర్గాల కమీషన్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ జాతీయ మైనార్టీ కమిషన్ జైనులకు మైనార్టీ హెూదా కల్పించిందనీ, దానికి అనుగుణంగా రాష్ట్రంలో ఈ సవరణ చేసినట్టు తెలిపారు. దీంతో రాష్ట్ర మైనార్టీ కమిషన్‌లో జైన మతస్తుల నుంచి ఒకరికి సభ్యునిగా ప్రాతినిథ్యం కల్పించాల్సి ఉంటుందన్నారు.

చర్చిల నిర్మాణ అనుమతి అధికారాన్ని కలెక్టర్లకివ్వాలి :జీవన్ రెడ్డి

చర్చిల నిర్మాణ అనుమతుల అధికారాన్ని జిల్లాల కలెక్టర్లకివ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి కోరారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల నుంచే అనుమతి పొందాలనే నిబంధనలతో ఆటంకాలేర్పడుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలు అనుమతి ఇవ్వని చోట నేరుగా కలెక్టర్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిష్కరిస్తాం :కొప్పుల

చర్చిల నిర్మాణ అంశంపై చాలా గ్రామాల్లో గొడవలు జరుగుతున్న విషయాన్ని పరిశీలించి, పరిష్కరిస్తామని మంత్రి కొప్పుల ఈశ్వర్ హామీ ఇచ్చారు. వాటి నిర్మాణానికి చాలా గ్రామ పంచాయతీలు అనుమతించడం లేదని తెలిపారు. ఈ సమస్యకు తగిన పరిష్కారం చూపిస్తామని స్పష్టం చేశారు.

ఎస్‌ఐ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

- సెలెక్టెడ్ అభ్యర్థులు ఈ నెల 8 నుంచి 11 లోపు వివరాలు పొందుపర్చాలి
- టీఎస్ఎల్‌పీఆర్‌బీ బోర్డు చైర్మెన్ వివి.శ్రీనివాసరావు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన సబ్‌ఇన్‌స్పెక్టర్, ఏఎస్‌ఐ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం ప్రకటించింది. మొత్తం ఎంపికైన 587 అభ్యర్థుల (434 పురుష+153 మహిళా అభ్యర్థులు) కటాఫ్ మార్కులతో సహా జాబితాను సోమవారం తమ అధికారిక వెబ్‌సైట్ ష్ష్ష్.ంశ్రీ-జూతీఎ.ఱఅలో పొందుపర్చనున్నట్టు బోర్డు చైర్మెన్ వివి.శ్రీనివాసరావు తెలిపారు. ఆ అభ్యర్థుల పూర్తివివరాలతో కూడిన పత్రాన్ని కూడా వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా ఎంపికైన అభ్యర్థులు అడిగిన వివరాలను వెబ్‌సైట్‌లో ఈనెల 8 నుంచి11 వ తేదీ వరకు పొందుపర్చాలని సూచించారు. అంతేగాక, ఆ పత్రాలకు సంబంధించిన మూడు కాపీలను డౌన్‌లోడ్ చేసుకుని వాటిలో చెప్పబడిన చోట ఫొటోలను అతికించి గెజిటెడ్ అధికారుల సంతకాలను తీసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. వాటిని 14వ తేదీన వెబ్‌సైట్‌లో పేర్కొన అధికారుల వద్ద సమర్పించాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు సంబంధించి వారి సర్టిఫికెట్లు, ఇతర ధ్రువ పత్రాలు నిర్ధారణ, వైద్య పరీక్షల అనంతరం ఉద్యోగానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎంపికకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే ఎస్సీ, ఎస్టీ సామాజిక తరగతులకు చెందిన అభ్యర్థులు రూ.2వేలు, బీసీ, ఇతర సామాజిక తరగతుల వారు రూ.3 వేలు చెల్లించి తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా వివరణ కోరవచ్చునని తెలిపారు. సంబంధిత అభ్యర్థులకు వెబ్‌సైట్‌లో కేటాయించిన అకౌంట్‌లలో వివరణ ఇస్తామని పేర్కొన్నారు.



భగ్గుమంటున్న బియ్యం ధరలు

(మొదటిపేజీ తరువాయి)

సంస్థ విడుదల చేసిన బియ్యం ధరల సూచిక ప్రకారం గత సంవత్సరంతో పోలిస్తే ధరలు 19.6% పెరిగాయి. 2011 సెప్టెంబర్ తర్వాత ప్రపంచ దేశాలలో బియ్యం ధరలు ఇంతగా పెరగడం ఇదే ప్రథమం. వివిధ దేశాలలో బియ్యం ధరలు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. ఉపఖండంలో సాగు చేస్తున్న బియ్యం రకాలకు సంబంధిం చిన సూచిక జులైలో 135.4 పాయింట్లకు చేరింది. 2022-23లో దేశం నుంచి ఎగుమతి అయిన 22.35 మెట్రిక్ టన్నుల బియ్యంలో ఒక్క బాస్మతి యేతర తెల్ల బియ్యమే 9.94 మెట్రిక్ టన్నులు. ఈ స్థాయిలో ఎగుమతి అవుతున్న తెల్ల బియ్యంపై ప్రభుత్వం నిషేధం విధించడంతో ప్రపంచ దేశాలలో ధరలు భగ్గుమంటున్నాయి. ప్రస్తుతం దేశం నుంచి 4.56 మెట్రిక్ టన్నుల బాసుమతి బియ్యం, 7.85 మెట్రిక్ టన్నుల ఉడకబెట్టిన బాస్మతి యేతర బియ్యం ఎగుమతులు మాత్రమే జరుగుతు న్నాయి. గోధుమలతో పోలిస్తే మన దేశం నుండి బియ్యం వాణిజ్యమే అత్యధికంగా జరుగుతోంది. ప్రపంచ దేశాలలో 214-215 మెట్రిక్ టన్నుల గోధుమల వాణిజ్యం జరగగా అందులో భారత్ వాటా చాలాస్వల్పం. 2021-22లో మాత్రం గరిష్టంగా 7.24 మెట్రిక్ టన్నుల వాణిజ్యం జరిగింది. గత సంవత్సరం మేలో గోధుమ ఎగుమతులపై భారత్ నిషేధం విధించినప్పటికీ అంతర్జాతీయ ధరలపై దాని ప్రభావం పెద్దగా పడలేదు.

అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందాలి

కొందరి చేతుల్లో కేంద్రీకృతం అవుతున్న భూమి

- ప్రాథమికోన్నత పాఠశాలలకు మనుగడ లేదు : మండలిలో నర్సిరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందాల్సిన అవసరముందనీ, అదే నిజమైన సమ్మిళిత అభివృద్ధి అని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అప్పుడే తెలంగాణ మానవాభివృద్ధి సూచికలో ముందుంటుందని చెప్పారు. ఆదివారం శాసనమండలిలో 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం-స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతి'అనే అంశంపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగే సంపద అందరికీ అందాలనీ, ఆ దిశగా పాలన కొనసాగాలని సూచించారు. తలసరి ఆదాయం రూ.3.12 లక్షలుందని చెప్పారు. కానీ రాష్ట్రంలో నాలుగో తరగతి ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు రూ.15,500 వేతనం వస్తున్నదని అన్నారు. వారి జీతాలు పెరిగితేనే సమ్మిళిత అభివృద్ధి అవుతుందన్నారు. హైదరాబాద్‌లో భూముల ధరలు రూ.వంద కోట్ల వరకు అమ్మకాలు జరుగుతున్నాయనీ, అవి కార్పొరేట్లు కొంటున్నారని చెప్పారు. తెలంగాణ బిడ్డలు భూములు కొనేలా ధరలను ప్రభుత్వం నియంత్రించాలని కోరారు. రాష్ట్రంలో భూమి కేంద్రీకృతమవుతున్నదనీ, కొద్దిమంది చేతుల్లోకి వెళు తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నల్లా ద్వారా నీళ్లు వెళ్తున్నా ప్రజలు ప్యూరిఫైడ్ వాటర్ తెచ్చుకుని తాగుతున్నారనీ, ఈ పరిస్థితిలో మార్పు రావాలని సూచించారు. రాష్ట్రంలో 26,065 ప్రభుత్వ స్కూళు న్నాయనీ, వాటిలో 19 లక్షల మంది చదువుతున్నారని వివరించారు. 18,235 ప్రాథమిక పాఠశాలలున్నాయనీ, అందులో 1,290 స్కూళ్లు సున్నా ప్రవేశాలున్నవి, 1,600 స్కూళ్లు పది మందిలోపు, 2,600 స్కూళ్లు 20 మందిలోపు, 3,200 స్కూళ్లు 30 మందిలోపు, 1,050 స్కూళ్లు 50 మందిలోపు ఉన్నాయని వివరించారు. 50 మందిలోపు ఉన్నత పాఠశాలలు 450 ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో 3,100 ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయనీ, వాటికి మనుగడ లేదన్నారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు అవసరం లేదని అన్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని పిల్లలు ఎక్కువున్న పాఠశాలలు, బడిఈడు పిల్లలున్న గ్రామాల్లోని బడుల్లోనే అమలు చేస్తే మంచి ఫలితాలొస్తాయని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, గురుకులాలు కలిపి 1,775 వరకు ఉన్నాయని చెప్పారు. వాటి ద్వారా చైనా విద్యాసంస్థలను నిర్వీర్యం చేయొచ్చని కోరారు.

విద్యావాలంటీర్లను నియమించాలి : జీవన్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు విద్యావాలంటీర్లను వెంటనే నియమించాలని కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. 20 వేల ఉపాధ్యాయ ఖాళీలున్నాయని చెప్పారు. టెట్‌కు మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారనీ, వాటి ఫలితాలు వచ్చి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ అయ్యే వరకు ఎన్నికలొస్తాయని అన్నారు. దీంతో ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు పరిశ్రమల్లో తెలంగాణ స్థానిక యుతవకు రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు రూ.3,016 భృతి ఇవ్వాలని కోరారు. చక్కెర కర్మాగారాలను తెరిపించాలని సూచించారు. రాష్ట్రంలో భూమి ఉన్న పటేల్ చనిపోతే రూ.ఐదు లక్షల బీమా వస్తున్నదనీ, పాలేరు చనిపోతే ఒక్క రూపాయి రావడం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించాలని కోరారు.

తెలంగాణ ఉద్యమాన్ని పాఠ్యాంశంగా తేవాలి : తాతా మధు

భారత స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో తెలంగాణ ఉద్యమాన్ని సాంఘిక శాస్త్రంలో పాఠ్యాంశంగా తేవాలని బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు సూచించారు. కల్పిత కథలైన రామాయణం, మహాభారతం కంఠస్తం చేస్తున్నామనీ, కానీ వాస్తవ కథ అయిన తెలంగాణ ఉద్యమాన్ని చదవడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రవాస భారతీయుల శాఖను ఏర్పాటు చేస్తే మరిన్ని పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ సభ్యులు పి మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, టి భానుప్రసాదరావు, టి రవీందర్‌రావు, యెగ్గె మల్లేషం, పాడి కౌశిక్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, దయానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వస్తే అసెంబ్లీ, శాసనమండలికి కొత్త భవనాన్ని కడతారని అన్నారు. దేశంలో నదులన్నీ అనుసంధానం కావాలంటే కేసీఆర్ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. ఎంఐఎం సభ్యులు మీర్జా రియాజుల్ హసన్ ఎఫెండీ, మీర్జా రహమత్ బేగ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో పేదలకు 58 జీవో ప్రకారం ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలని సూచించారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : మండలిలో అలుగుబెల్లి నర్సిరెడ్డి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఆదివారం శాసనమండలిలో ఆయన ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారు గత 31 రోజులుగా సమ్మె చేస్తున్నారని తెలిపారు. నాలుగైదేండ్లలో వారి జీతాలను కొంత మేరకు పెంచినప్పటికీ నెలకు రూ.9,500 మాత్రమే వస్తుందని చెప్పారు. ఇది తక్కువగా ఉందనీ, వారి పనికి, పెరిగిన తలసరి ఆదాయం, జీడీపీ రీత్యా నెలకు రూ.25 వేల వరకు ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల్లో స్వీపర్లు, పారిశుధ్య సిబ్బందికి రూ.16,500, డ్రైవర్లు తదితరులకు రూ.20 వేలపైన జీతం అడుగుతున్నారని తెలిపారు.

ఆ రాష్ట్రాల కన్నా ఎక్కువే ఇస్తున్నాం : హరీశ్ రావు

అలుగుబెల్లి నర్సిరెడ్డి చేసిన ప్రత్యేక ప్రస్తావనకు ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సమాధానమిస్తూ, గత పాలకులు గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు కేవలం రూ.1,500 మాత్రమే ఇచ్చేవారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం వారికి రూ.9,500 చెల్లిస్తున్నదన్నారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ లో వారికి రూ.6,000 మాత్రమే చెల్లిస్తున్నారనీ, మరి కొన్ని రాష్ట్రాల్లో ఇంటింటికి రూ.25 చొప్పున వసూలు చేసుకునే పరిస్థితి ఉందని తెలిపారు. సీఎం కేసీఆర్ వారి శ్రమను, కష్టాన్ని గుర్తించి జీతం పెంచారని గుర్తుచేశారు.భవిష్యత్తులో వారిని మరింత ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అందువల్ల కార్మికులు తమ సమ్మెను విరమించాలని కోరారు. కొన్ని రాజకీయ పార్టీలు సమ్మెలను ప్రోత్సహిస్తున్నాయనీ, వాటికి ఇది తగదని అభిప్రాయపడ్డారు. స్వచ్ఛ తెలంగాణ సాధించుకున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో సీజనల్ రోగాలు పెరిగే అవకాశముందని చెప్పారు. అందువల్ల కార్మికులు తమ సమ్మెను విరమించి విధుల్లో చేరాలని కోరారు.

70 ఏండ్లలో ఒక్క సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించలేదు

వారం రోజుల్లో కొత్త మండలాలకు పీహెచ్‌సీల మంజూరు : మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత పాలకులు 70 ఏండ్ల లో ఒక్క సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించలేదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం శాసనమండలిలో తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థ (టిమ్స్) బిల్లును ఆయన సభలో ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐటీ, వ్యాక్సిన్, ఫార్మా హబ్ గా నిలిచిన హైదరాబాద్ రాబోయే రోజుల్లో హెల్త్ హబ్ కావడం ఖాయమని తెలిపారు. మోకాలి చిప్పల మార్పిడి గతంలో కేవలం హైదరాబాద్ నాలుగైదు ప్రయివేటు ఆస్పత్రులకు పరిమితమైతే, ప్రస్తుతం అన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రుల్లోకి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. దేశంలోనే అత్యధిక అవయవ దానాలు, అవయవమార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్న నగరం హైదరాబాద్ అని ప్రకటించారు. ప్రతి రోజూ ఇతర రాష్ట్రాల నుంచి మూడు, నాలుగు ఎయిర్ అంబులెన్సులు నగరానికి వస్తున్నాయని చెప్పారు.

కొత్తగా ఏర్పాటు చేయబోయే టిమ్స్‌లో 30 శాతం పడకలకు అంటే 300 పడకలకు వెంటిలేషన్ పెడుతున్నామని తెలిపారు. ప్రతి 300 జనాభాకు క్షేత్రస్థాయిలో ఇద్దరు ఏఎన్ఎంల సేవలందుతాయనీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు సబ్ సెంటర్లన్నింటినీ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వారం రోజుల్లో కొత్త మండలాలకు 40కి పైగా పీహెచ్‌సీలను మంజూరు చేయనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలో 3,206 పల్లె దవాఖానాలు, 466 బస్తీ దవాఖానాలు, ప్రతి మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీతో పాటు 10 వేల సూపర్ స్పెషాలిటీ పడకలు రాబోతున్నాయన్నారు. ప్రస్తుతం దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ, వైద్యమందించే రాష్ట్రం కూడా కాబోతుందని తెలిపారు. పదేండ్ల క్రితం 17 వేల పడకలుంటే ఇప్పుడు 34 వేలకు పెరిగాయనీ, ఏడాదిలో అవి 50 వేలు కానున్నాయని చెప్పారు.

అమెరికా కన్నా చవకైన, మెరుగైన వైద్యం :వాణీదేవి

అమెరికాలో ఎలాంటి మెరుగైన వైద్యమందుతుందో హైదరాబాద్‌లో కూడా అలాంటి వైద్యమే అందుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి తెలిపారు. విదేశీయులు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తున్నారనీ, హైదరాబాద్ హెల్త్‌కేర్ హబ్‌గా మారిందని కొనియాడారు. ఇటీవల తనకు తెలిసిన ఒకరు దంత వైద్యం కోసం అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చారని తెలిపారు.

నిమ్స్‌లో వెంటిలేటర్ల కొరత : జీవన్ రెడ్డి

నిమ్స్‌లో వెంటిలేటర్ల కొరత ఉందనీ, దీంతో ప్రయివేటుకు పంపిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. ఆ కొరతను తీర్చాలని మంత్రి హరీశ్ రావును కోరారు.

గతంలో ...ఆ పరిస్థితి :హరీశ్ రావు

నిమ్స్‌లో వెంటిలేటర్ల కొరత అనేది గతంలో ఉండేదని మంత్రి హరీశ్ రావు బదులిచ్చారు. వైద్య పరికరాల కొనగోలు కోసం రూ.156 కోట్లు ఇచ్చినట్టు తెలిపారు. ఒకప్పుడు నిమ్స్‌లో 20 నుంచి 30 వెంటిలేటర్లు మాత్రమే ఉండేవనీ, ప్రస్తుతం 150 వెంటిలేటర్లు ఇచ్చినట్టు చెప్పారు.

మళ్లీ అధికారం మాదే

- 24 గంటలు కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలా?
- 3 గంటలు విద్యుత్ చాలన్న కాంగ్రెస్ కావాలి : మండలిలో కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారం తమదేనని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు ధీమా వ్యక్తం చేశారు. ఇందులో అనుమానం అవసరం లేదనీ, మూడోసారి సీఎంగా కేసీఆర్ అవుతారని స్పష్టం చేశారు. ఆదివారం శాసనమండలిలో 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం-స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతి'అనే అంశంపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సమాధానమిస్తూ కేసీఆర్ కారణజన్ముడని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అభివృద్ధి చేసి చూపిస్తున్నారని అన్నారు. మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయనీ, 24 గంటల కరెంటును ఉచితంగా ఇచ్చే కేసీఆర్ కావాలా?, మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ కావాలా? తేల్చుకోవాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు రెండుసార్లు రుణమాఫీ చేసిన కేసీఆర్ కావాలా? వద్దా? ఆలోచించాలని సూచించారు. ధరణి ఎత్తేస్తే రైతుబంధు, రైతుబీమా ఎలా ఇస్తారంటూ కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో సమగ్ర, సమతుల్యత, సమ్మిళిత, సమీకృత అభివృద్ధి జరుగుతున్నదని వివరించారు. ఉచిత పథకాలు వద్దంటూ ప్రధాని మోడీ అంటున్నారని విమర్శించారు. కానీ కార్పొరేట్ దోస్తులకు రూ.12 లక్షల కోట్లు కేంద్రం రాయితీలిచ్చిందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులకు దసరా, దీపావళికి రూ.వెయ్యి కోట్లు బోనస్ ప్రకటిస్తామని చెప్పారు. సుస్థిరమైన పాలన, పటిష్టమైన నాయకత్వం అవసరమని అన్నారు. పదవుల కోసం కొట్లాడే వాళ్లు ఎందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి జోక్యం చేసుకుని వచ్చే ఎన్నికల తర్వాత అధికారంలోకి ఎవరొస్తారోనని అన్నారు. ఇందులో అనుమానం ఎందుకనీ, బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ అధికారం చేపడుతుందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

పాత పెన్షన్ పునరుద్ధరణ పట్ల

సీఎం సానుకూలత

- సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో హర్షం : స్థితప్రజ్ఞ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాత పెన్షన్ పునరుద్ధరణ పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలత పట్ల సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో హర్షం వ్యక్తమవుతున్నదని టీఎస్‌సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎస్ రద్దు అంశాన్ని అసెంబ్లీలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ లేవనెత్తడం పట్ల ధన్యవాదాలు ప్రకటించారు. దీనికి సీఎం కేసీఆర్ స్పందిస్తూ పాత పెన్షన్ పునరుద్ధరణ పట్ల సానుకూల దృక్పథంతో ప్రభుత్వం ఉందనీ, ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులు అడిగేది వారి జీవిత భద్రతనే అనీ, రాష్ట్రంలోని 1.72 లక్షల సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగును నింపాలని భావించడం పట్ల కేసీఆర్ వారు కృతజ్ఞతలు ప్రకటించారు.

రాష్ట్ర గ్రాంట్లలో 44 శాతం కోత

- మొత్తం రూ.38,668 కోట్లలో కేంద్రం ఇచ్చింది... రూ.8,619 కోట్లు
- బడ్జెట్ అంచనాల్లో ఇది 22 శాతమే : 2021-22 ఆర్థిక సంవత్సరానికి కాగ్ నివేదికలో వెల్లడి
- ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రాభివృద్ధికి అడుగడుగునా కేంద్రం మోకాలడ్డుతున్నదని మరోసారి స్పష్టమైంది. వివిధ ఆర్థిక సహాయాలు, గ్రాంట్‌లకు సంబంధించిన కోతలే ఇందుకు నిదర్శనం. పన్నుల వాటాల్లో సైతం కేంద్రం ఇదే రకమైన కోతలు విధిస్తూ వస్తున్నది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) రూపొందించిన నివేదిక ఇదే విషయాన్ని తేటతెల్లం చేస్తోంది. సంబంధిత నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం, శాసససభ, శాసనమండలిలో ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో కేంద్ర గ్రాంట్లలో 44 శాతం తగ్గుదల నమోదైనట్టు కాగ్ తెలిపింది. మరోవైపు ఆ ఆర్థిక సంవత్సరంలో గ్రాంట్లు, ఇతర సహాయాల రూపంలో రూ.38,669 కోట్లు వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసుకుంటే అందులో కేంద్రం కేవలం రూ.8,619 కోట్లు మాత్రమే ఇవ్వడం గమనార్హం. ఇదే రకంగా మిగతా అంశాల్లోనూ రాష్ట్రం పట్ల మోడీ సర్కార్ వివక్ష చూపుతున్నట్టు కాగ్ నివేదిక ద్వారా స్పష్టమైంది.

కేంద్ర గ్రాంట్‌లో 44 శాతం తగ్గుదల...

కేంద్రం నుంచి రెండు పద్దుల రూపంలో రాష్ట్రాలకు ఆర్థిక ఆసరా అందుతుంది. మొదటిది.. రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన పన్నుల్లో వాటా. రెండోది.. వివిధ పథకాల అమలుకు కేంద్రం ఇచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్. అయితే.. ఈ రెండింటిలోనూ కేంద్రం రాష్ట్రంపై వివక్షే చూపుతున్నది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.38,669 కోట్లు వస్తుందని బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. కేంద్రం మాత్రం కంటితుడుపు చర్యగా రూ.8,619 కోట్లు మాత్రమే విదిలించింది. బడ్జెట్ అంచనాల్లో కేంద్రం ఇచ్చింది కేవలం 22 శాతమే. రాష్ట్ర జీఎస్‌డీపీలో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఒక్కశాతం మాత్రమే. 2021-22లో రాష్ట్ర రాబడుల్లో కేంద్రం ఇచ్చిన గ్రాంట్ 7 శాతమే. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.15,471 కోట్లు వచ్చింది. అంటే.. 2020-21తో పోలిస్తే 2021-22వ ఆర్థిక సంవత్సరంలో వచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ 44 శాతం తక్కువ. 2017-18లో గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.26,857 కోట్లు వస్తుందని రాష్ట్రం అంచనా వేయగా రూ.8,059 కోట్లు, 2018-19లో రూ.29041 కోట్లు వస్తుందని ఆశించగా రూ. 8,178 కోట్లు, 2019-20లో రూ. 8177 కోట్లు వస్తుందని అంచనా వేయగా రూ. 11,598 కోట్లు, 2020-21లో రూ. 10,525 కోట్లు వస్తుందని ఆశించగా రూ. 15,471 కోట్లు, 2021-22లో రూ. 38,669 కోట్లు వస్తుందని అంచనా వేయగా రూ.8,619 కోట్లు వచ్చాయి.ఐదేండ్లలో రాబడిలో తెలంగాణ 30 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.88,824 కోట్లుగా ఉన్న రాష్ట్ర రాబడి 2021-22లో రూ.1,27,468 కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో రాష్ట్ర రాబడి శాతం ఆశాజనకంగా ఉందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. 2017-18లో జీఎస్‌డీపీలో రాబడి శాతం 11.81 శాతంగా ఉన్నది. 2018-19లో 11.72 శాతం, 2019-20లో 10.58 శాతం, 2020-21లో 10.29 శాతం, 2021-22లో 11.10 శాతం రాబడి జీఎస్‌డీపీతో పోలిస్తే వచ్చింది.

నేడు జీపీ కార్మికులు, ఉద్యోగ సంఘాల జేఏసీతో మంత్రి ఎర్రబెల్లి చర్చలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మంత్రుల నివాస సముదాయంలో సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ చర్చలు జరుగనున్నట్టు జేఏసీ ప్రకటించింది. సమ్మె యధావిథిగా కొనసాగుతున్నదని స్పష్టం చేసింది. జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం రాస్తారోకోలు, ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఆదివారం ఈ మేరకు జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్(సీఐటీయూ), ప్రధాన కార్యదర్శి యజ్ఞనారాయణ (టీజీకేబీయూ), కన్వీనర్లు వెంకటరాజం (ఏఐటీయూసీ), అరుణ్ కుమార్(ఐఎఫ్‌టీ యూ), శివబాబు(ఐఎఫ్‌టీయూ), ఎన్.దాసు(ఐఎఫ్‌టీయూ) ఒక ప్రకటన విడుదల చేశారు.

భయంలేని స్వేచ్ఛా తెలంగాణ కావాలి

భావవ్యక్తీకరణ లేదు:భట్టివిక్రమార్క

- ప్రయివేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లుండాలి:ఈటల
- కిరాయాదార్లంకాదు..జిమ్మేదార్లం:అక్బరుద్దీన్
- కేసీఆర్‌ను కన్నది తెలంగాణ: బాల్క సుమన్
- వాడీవేడిగా అసెంబ్లీ స్వల్పకాలిక చర్చ




నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం..స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతి' పై ఆదివారం చోటుచేసుకున్న స్వల్పకాలిక చర్చ వాడీవేడిగా సాగింది. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన చర్చ సీఎం కేసీఆర్ సమాధానంతో ముగిసింది. ఎంఐఎం సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ చర్చకు శ్రీకారం చుట్టగా, కాంగ్రెస్ సభ్యులు భట్టివిక్రమార్క ముగించారు. ఇందులో బీఆర్ఎస్ సభ్యులు బాల్క సుమన్, పెద్దిరెడ్డిసుదర్శన్‌రెడ్డి, బీజేపీ సభ్యులు ఈటల రాజేందర్ సైతం పాల్గొన్నారు. వివరాలు వారి మాటల్లోనే..

భయంలేని తెలంగాణ కావాలి: భట్టివిక్రమార్క

రాష్ట్రంలో స్వేచ్ఛకరువైంది. భావవ్యక్తీకరణ లేదు. భయం లేకుండా ఉండాలి. పదేండ్ల తెలంగాణ సాధనలో అందరమూ భాగస్వాములమే. ఆత్మగౌరవం, స్వేచ్ఛ ఎంతవరకు ఉందో ఒకసారి పరిశీలించుకోవాలి. అనుకున్నదేంటి..సాధించేంటి..చేయాల్సిందేంటి ? తదితర విషయాలు సమీక్షించుకోవాలి. గోదావరి, కృష్ణానదుల పరివాహక ప్రాంతాల్లో సమస్యలు ఇంకా ఉన్నాయి. అటవీ భూముల నుంచి గిరిజనుల నుంచి పట్టాలు వెళ్లగొడుతున్నారు. ఇప్పటికీ వారిపై కేసులు పెడుతున్నారు. ఐటీడీఏలను నిర్వీర్యం చేశారు. పెండ్లీలు సైతం చేయలేకపోతున్నారు. అటవీ భూములు వారికే ఇచ్చేయాలి. పాసుబుక్కులు అందించాలి. ధరణిలో గిరిజనుల పేర్లు రావడం లేదు. ఫార్మాసీటీ, బహులజాతీ కంపెనీల కోసం గిరిజనులపై ఒత్తిడి చేస్తున్నారు. అసైన్డ్ భూములను తీసుకుని వెంచర్లు వేస్తున్నారు. వృత్తి మీద బతికే గిరిజనులపై దౌర్జన్యం సరికాదు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతున్నది. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతున్నది. ఉద్యోగాలు రావడం లేదు. ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథపై భారీగా ఖర్చుపెట్టారు. వాటిలోనూ లోపాలున్నాయి. కడెం, కుమ్రంభీమ్ ప్రాజెక్టుల నిర్వహణ సరిగ్గా లేదు. ప్రాణహిత ప్రాజెక్టు డిజైన్ మార్చడంతో నష్టం జరిగింది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఆగిపోయాయి. కృష్ణా కాలువను పూర్తిచేస్తే నల్లగొండకు నీళ్లు ఇవ్వొచ్చు. ప్రజల మధ్య అసమానతలు తీవ్రంగా ఉన్నాయి. ఆస్తులను సృష్టించడంతోపాటు ఉపాధి అవకాశాలు పెంచాలి. కేంద్రంలోని బీజేపీ ఉపాధి హామీ నిధులను తగ్గించింది. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలనే డిమాండ్ నేను చేసిన పాదయాత్రలో వచ్చింది. గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, ఐకేపీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.

ప్రయివేటులో రిజర్వేషన్లుండాలి:ఈటల రాజేందర్

ప్రయివేటు విశ్వవిద్యాలయాల్లో పేదలకు రిజర్వేషన్లు ఉండాలి. అక్కడ ఉండే భారీ ఫీజులను పేద విద్యార్థులు చెల్లించలేని పరిస్థితి ఉంది. దీంతో ఉన్నత విద్య వారికి దూరమవుతున్నది. నాలుగు లక్షల నుంచి 12 లక్షల వరకు డోనేషన్లు వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. ఆపోస్టులను భర్తీ చేయాలి. పేద విద్యార్థులకు చదువుకునేందుకు అవకాశముండాలి. 41 సంవత్సరాలు దాటిన గెస్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలి. వరదల్లో నష్టపోయిన భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లోని పేద రైతులకు రూ. 10 వేల ఆర్థిక సాయం చేయాలి. రైతు భీమా పక్కాగా అమలుచేయాలి.

కిరాయదార్లంకాదు: అక్బరుద్దీన్ ఓవైసీ

ముస్లీంలు దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ కిరాయదార్లు కాదు..జిమ్మేదార్లం. మాకు హిందువుల్లానే హక్కులున్నాయి. మత ఘర్షణలు రాష్ట్రంలో లేవు. గౌరవం ఉంది. కేవలం 50 లక్షల జనాభా రాష్ట్రంలో ఉంటే, రూ. 2000 కోట్లకుపైగా బడ్జెట్ కేటాయించారు. ఆదే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో దారుణ పరిస్థితులున్నాయి. ఇక్కడ బుల్డోజర్ లేదు. డబుల్‌బెడ్‌రూమ్ ఇస్తున్నారు. వివక్ష మంటల్లో హరియాణా, మణిపూర్ మండుతున్నాయి. ప్రభుత్వ భూమికి వేలం వేస్తే ఎకరం రూ. 100 కోట్లు పలకడం ఇక్కడి అభివృద్ధికి సూచిక. ప్రాణంపోతే ఉద్యోగమిచ్చారు. లౌకీకత్వాన్ని కాపాడుకోవాలి. టోపీ పెట్టేవాళ్లకు, తిలకం దిద్దేవాళ్లకు, పగిడి ధరించేవారికి తెలంగాణలో సమానగౌరవం ఉంది. మేము ఎవరి 'బీ' కాదు. సీఎం కేసీఆర్ నుంచి నేర్చుకోవాలి. మైనార్టీల విద్యకోసం ఎస్సీఎస్టీలతో సమానంగా నిధులు ఇస్తున్నారు. వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి నడిపారు. ఘర్‌వాపసీ లేదు.

కేసీఆర్‌ను కన్నది తెలంగాణ :బాల్క సుమన్, పెద్దిరెడ్డి

స్వరాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ కారణజన్ముడు. తెలంగాణ కేసీఆర్‌ను కన్నది. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. అహర్నిశల పోరాటంతోనే సాధ్యమైంది. కేసీఆర్ సచ్చుడో..తెలంగాణ వచ్చుడో నినాదంతో ఉద్యమిస్తే సొంత రాష్ట్రం సాకారమైంది. తెలంగాణకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. దళితుల కోసం కేసీఆర్ అనేక పథకాలు తెచ్చారు. ఉద్యమనేతనే ప్రభుత్వాధినేతగా ఉంటే అభివృద్ధి సుళువవుతుంది. ఇప్పటి తెలంగాణే నిదర్శనం. యావత్తు దేశాన్ని ఒప్పించి తెలంగాణను తెచ్చిండు కేసీఆర్. వందలాది మంది ప్రాణత్యాగం చేస్తే వచ్చింది. అవినీతిలేని ఆర్థిక భరోసాను కేసీఆర్ ఇచ్చారు. ఉప్పుసత్యాగ్రహం తరహాలో జరిగిన మహాగర్జన ప్రపంచాన్ని ఆకర్షించింది.



ఆర్టీసీ బిల్లులో స్పష్టత లేకుంటే క్లారిటీ తీసుకోవచ్చు

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఆర్టీసీ బిల్లులో స్పష్టత లేకుంటే క్లారిటీ తీసుకునే అవకాశం ఉందని, స్పష్టత లోపించిన అంశాలపై విధి విధానాలు చర్చించి ఆర్టీసీ కార్మికుల సమస్య పరిష్కారం చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి కోరారు. ఆదివారం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చించిన విధంగా చీఫ్ సెక్రటరీతో చర్చించాల్సినదని, ఆర్టీసీ విలీనాన్ని బీజేపీ రాజకీయ అంశంగా పరిగణిస్తున్నదని విమర్శించారు. బిల్లులు కార్మిక సంక్షేమం కోసం ఉండాలని, ప్రభుత్వం మాత్రం రోడ్డు, రవాణా సంస్థ, కార్మికుల సంక్షేమం గురించి ఆలోచిస్తున్నట్టు కనబడటం లేదన్నారు. పెన్షన్ బెనిఫిట్స్, పే స్కేల్ ఎప్పటి నుంచి వర్తింప చేస్తారో చెప్పాలన్నారు. ఏ ప్రాతిపదికన వారికి పే ఫిక్సేషన్ చేస్తారని, సీపీఎస్ పెన్షన్ స్కీమ్ వల్ల ఉద్యోగులు నష్టపోతారన్నారు. వారికి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలన్నారు. అవసరమైతే అసెంబ్లీ సమావేశాలు పొడిగించాలని, వచ్చే సెప్టెంబర్ ఒకటిన ఆగస్టు నెల జీతం ఆర్టీసీ కార్మికులకు పేఫిక్స్ చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అసెంబ్లీలో ఏమి జరుగుతుందో అర్థం కావడంలేదు..
సభ తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అసంతృప్తి



నాలుగు రోజులుగా శాసనసభలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని, ముఖ్యంగా క్వశ్చన్ అవర్, జీరో అవర్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఉండదో చెప్పడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఆదివారం అసెంబ్లీ నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. తమకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సభ నుంచి వెళ్లిపోయారు. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడుతూ.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, జీరో అవర్‌లోనూ మాట్లాడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా చాలా మంది తమ సమస్యలు అసెంబ్లీలో మాట్లాడాలని మాకు చెప్తున్నారు.. కానీ మాకు అవకాశం ఇవ్వకపోతే మేము ఎలా మాట్లాడేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు అసత్యాలు మాట్లాడుతున్నారని, మిషన్ భగీరథ నీళ్లు ఇస్తే.. ప్రతి ఊళ్లో వాటర్ ప్లాంట్లు ఎందుకు పెట్టుకుంటున్నారని ప్రశ్నించారు. మరోవైపు బిల్లులు రాక సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడని మేమంటే.. అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని.. సర్పంచ్ కుటుంబ సభ్యులను అడిగితే వారే చెబుతారని తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంత సేపు మాట్లాడినా మైక్ కట్ చేయరని, తమూ ఒక నిమిషం మాట్లాడితే మైక్ కట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో లేని రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతున్నారని, ఎన్నికల ప్రచారం కోసం అధికార పార్టీ సభను వాడుకుంటుందని ఆరోపించారు. నాలుగున్నరేండ్ల క్రితం ఎన్నికయిన సభ్యులు సభలో ఉంటే తొమ్మిదేండ్ల ప్రగతి గురించి చర్చ ఎలా చేపడుతున్నారని, సమస్యలు లేనప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు జీరో అవర్‌లో ఎందుకు అవకాశం ఇస్తున్నారని, సభ నిర్వహణ తీరు తమలాంటి వారికి బాధ కలిగిస్తుందని వ్యాఖ్యానించారు.

ఏకపక్షంగా అసెంబ్లీ సమావేశాలు :
కాంగ్రెస్ శాసనసభ పక్షనేత మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్రంలో నెలకొన్న ఎన్నో సమస్యలను సభ దృష్టికి తెచ్చినా వాటికి సమాధానాలు చెప్పకుండా ప్రభుత్వం ఏకపక్షంగా అసెంబ్లీ సమావేశాలను నడిపిందని కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు అతి తక్కువగా మూడు రోజులు మాత్రమే జరిగాయని, ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా జరిగాయని విమర్శించారు. ఈ ఏడాది కేవలం 11 రోజులు మాత్రమే శాసనసభ సమావేశాలు జరగ్గా.. దేశంలో అతి తక్కువ రోజులు అసెంబ్లీ జరిగిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని తెలిపారు. ఏ ఉద్దేశ్యంతో తెలంగాణ తెచ్చుకున్నామో ఆ అంశాల ప్రస్తావన లేదని, రెండు గంటల ముఖ్యమంత్రి ప్రసంగంలో కొత్తేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులను విమర్శించడానికే సమావేశాలు పెట్టారని, సభా సమయం వృధా అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక శాసన సభను బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌గా మార్చారన్నారు. గద్దర్ అన్న అకాల మరణం బాధ కలిగించిందని, సామాజిక మార్పుకోసం జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన పాడిన పాట.. తెలంగాణ ప్రజా జీవితాన్ని కదిలించి ముందుకు నడిపించిందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గద్దర్ అంత్యక్రియలు ప్రభుత్వం అధికార లాంచనాలతో నిర్వహించాలని కోరారు.

సభను, సమస్యలను పక్కదారి పట్టించారు
కాంగ్రెస్ ఎమ్మెల్యే డి.శ్రీధర్ బాబు



శాసనసభను, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే డి.శ్రీధర్ బాబు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆదివారం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం నిర్వహించాలని అసెంబ్లీ సమావేశాలు జరుపారు తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన అంశాలపై సమాధానం చెప్పకుండా సభని నడిపారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ ఇవ్వకపోతే ఈ రోజు కేసీఆర్ అక్కడ కూర్చునే వారా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి జవాబుదారీతనం లేదన్నారు. 2014 నుంచి 198 రోజులు మాత్రమే ప్రభుత్వం శాసన సభ సమావేశాలు నిర్వహించిందని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ హయాంలో 500 రోజులు సమావేశాలు నిర్వహించిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. మాకు ఒక్కసారి అవకాశం ఇస్తే కేవలం రెండేండ్లలో తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ చేసిన ప్రగతికి రెట్టింపు చేస్తామని తెలంగాణ ప్రజలకు మనవి చేశారు.

మండలిలో బిల్లుల ఆమోదం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థ బిల్లుతో పాటు మరో నాలుగు బిల్లులు ఆదివారం శాసనమండలిలో ఆమోదం పొందాయి. 2023, ఫ్యాక్టరీల (తెలంగాణ సవరణ) బిల్లు, తెలంగాణ అల్పసంఖ్యాక వర్గాల కమీషన్ (సవరణ) బిల్లు, తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (సవరణ) బిల్లు, తెలంగాణ పంచాయతీ రాజ్(రెండో సవరణ) బిల్లు ఆమోదం పొందిన వాటిలో ఉన్నాయి.

టీఎన్వీ రమణ స్ఫూర్తితో భూఉద్యమాలు
సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య

- చెన్నూర్‌లో టీఎన్వీ రమణ స్మారక విజ్ఞాన కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-చెన్నూర్

పార్టీ సీనియర్ నాయకులు టీఎన్వీ రమణ పోరాట స్ఫూర్తితో భూ ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో జరుగుతున్న పార్టీ రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా ఎన్వీ రమణ స్మారక విజ్ఞాన కేంద్రాన్ని సోమయ్య ప్రారంభించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోడేంకి చందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సోమయ్య మాట్లాడారు. బావురావుపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 8లో ప్రభుత్వ భూములను అక్రమార్కులు, భూకబ్జాదారుల నుంచి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం రూ.5లక్షలతో పేదలు వేసుకున్న గుడిసెల స్థానంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు గడిచినా ప్రజలకు కనీస సౌకర్యాలైన కూడు, గూడు, గుడ్డతో పాటు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు భద్రత లేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మరణహోమాన్ని ఆపాలని, ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఇండ్ల స్థలాల పోరాట కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, కనికరపు అశోక్, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, చెన్నూరు పట్టణ కార్యదర్శి ఎండీ అవిజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఉద్యమాల వేగుచుక్క బోయిన అంజయ్య

- సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ప్రజాసమస్యల పరిష్కారం కోసం తన జీవితాంతం పోరాడిన వేగుచుక్క బోయిన అంజయ్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ అన్నారు. ఆదివారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట గ్రామంలో నిర్వహించిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ బోయిన అంజయ్య 16వ వర్ధంతి సభకు ఆమె హాజరై మాట్లాడారు. గ్రామంలోని నిరుపేద కుటుంబంలో జన్మించిన బోయిన అంజయ్య.. దొరల పాలన అంతం కావాలంటే కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి పార్టీలో చేరారని తెలిపారు. అనివార్య కారణాలతో పార్టీని వీడినా చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగానే జీవించారని తెలిపారు. ఇమాంపేట గ్రామసర్పంచ్‌గా ఎన్నికై గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో అంజయ్య చేసిన కృషి మరువలేదన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాముల ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిన ఝాన్సీ, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, కొప్పుల రజిత, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోయిన పృథ్వీరాజ్ యాదవ్, గ్రామ నాయకులు నగిరే అన్వేష్, ఉపేందర్, గుండాల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి-అలుగుబెల్లి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు చిన్న, చిన్న సమస్యలు ఎదుర్కొంటున్నారని అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం శాసనమండలిలో ఆయన పిటీషన్ ఇచ్చారు. బదిలీలు, క్రమబద్ధీకరణ, వేసవిలో వేతనాలు ఇవ్వాలని కోరారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- వేతనాలను ప్రభుత్వ ట్రెజరీల ద్వారా చెల్లించాలు : మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

గ్రామపంచాయతీ సిబ్బందిని వారి వేతనాల కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 32 రోజులుగా జరుగుతున్న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు మద్దతుగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక సంస్థల ఆధ్వర్యంలో జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19 వేలు వేతనంగా చెల్లించి జీవో నెంబర్.60 ప్రకారం స్వీపర్లకు రూ.15,000, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్ బిల్ కలెక్టర్‌కి రూ.19,500 వేతనాలు ఇవ్వాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించి జీవో నెంబర్.51 సవరించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలన్నింటిని యథావిధిగా కొనసాగించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలని, దీని అమలును పోస్ట్‌ఆఫీస్ బీమాపథకం ద్వారా చెల్లించాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు ఆదాయం ఉన్న చోట వేతనాలు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు జెవి చలపతిరావు, గోవర్ధన్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎస్.యజ్ఞనారాయణ, కన్వీనర్లు వెంకటరాజం, అరుణ్ కుమార్, శివ బాబు, ఎన్ దాస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారులపై సర్పంచ్‌ల దాడి

- బోర్ల నిర్మాణాలను అడ్డుకుంటున్నారని నిర్బంధం
- పోలీసులకు ఇరు గ్రూపులు ఫిర్యాదు
- ఇద్దరు సర్పంచ్‌లపై కేసు నమోదు
- ప్రభుత్వ తీరుతోనే పోడులో ఉద్రిక్తతలు – సీపీఐ(ఎం)


ఫిర్యాదు చేయటానికి పోలీస్ స్టేషన్ వచ్చిన ఫారెస్టు అధికారులు

నవతెలంగాణ-కారేపల్లి

అక్రమంగా పోడు భూమిలో బోర్లు వేస్తున్నారన్న సమాచారంతో పోడు ప్రాంతానికి వస్తున్న అటవీ శాఖ అధికారులపై ఇద్దరు అధికార పార్టీ సర్పంచ్‌లు దాడులు చేసి గాయపర్చిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాణిక్యారం సమీపంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాణిక్యారం, గుడితండా సమీపంలోని పోడులో సాగుదారులు బోర్లు వేయటానికి బోరు యంత్రాన్ని తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న తాళ్లగూడెం ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్, ఎఫ్‌బీవో నక్కనబోయిన రమేష్, సిబ్బంది వాంకుడోత్ వీరేంద్ర, కడియాల రాధాకృష్ణ, భూక్య భార్గవ్ జీపులో శనివారం రాత్రి పోడు ప్రాంతానికి బయలుదేరారు. బోరు నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ఫారెస్టు అధికారులు వస్తున్నారని తెలుసుకున్న చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, మాణిక్యారం సర్పంచ్ భూక్య రంగారావు వారి అనుచరులైన ఉప్పల శ్రీను, అజ్మీర బిక్కులాల్, అజ్మీర రమేష్.. కారులో గుడితండా సమీపంలోని మూలమలుపు వద్ద ఫారెస్టు అధికారుల జీపును అడ్డుకున్నారు. అధికారుల వద్ద ఉన్న సెల్‌ఫోన్లు లాక్కొని, జీపులో ఉన్న ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్‌ను జీపులో నుంచి బయటకు గుంజి దాడి చేశారు. ఈ క్రమంలో ఎఫ్ఎస్‌వో చేతికి గాయమై రక్తం వచ్చింది. అడ్డుకోబోయిన ఎఫ్‌బీవో ఎన్.రమేష్‌పై కర్రలతో దాడి చేశారు. ప్రభుత్వం బోర్లు వేసుకోండి అంటే మీరు అడ్డుకుంటారా, మీ అంతు చూస్తామంటూ వారిని బెదిరించారు. బోర్ల నిర్మాణం అయి వాహనం పోడు ప్రాంతం నుంచి వెళ్లేంత వరకూ ఫారెస్టు అధికారులను నిర్బంధించి అనంతరం వదిలివేశారు. ఈ విషయాన్ని ఫారెస్టు అధికారులు ఎఫ్ఆర్‌వో సిద్దార్ధరెడ్డికి తెలపడంతో ఎఫ్ఆర్వో ఆధ్వర్యంలో బాధిత సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇద్దరు సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, భూక్య రంగారావుతో పాటు ఉప్పల శ్రీను, అజ్మీర బిక్కులాల్, అజ్మీర రమేష్‌లపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పుష్పాల రామారావు తెలిపారు. కాగా, ఫారెస్టు అధికారులపైనా సర్పంచ్‌ల ఫిర్యాదు చేశారు. చీమలపాడు నుంచి మాణిక్యారం వస్తున్న తమ వాహనానికి ఎదురుగా వచ్చి ఢీ కొట్టడమే కాకుండా కులం పేరుతో దూషించారని చీమలపాడు మాణిక్యారం సర్పంచ్‌లు కిషోర్, భూక్య రంగారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బోర్లు వేపిస్తామని దందా నడిపిస్తున్నారు- ఎఫ్ఆర్వో సిద్దార్ధరెడ్డి

పోడు భూమిలో ఏ ఇబ్బంది లేకుండా బోర్ల వేయిస్తామంటూ కొందరు పోడు సాగుదారులను మభ్యపెట్టి రూ.లక్ష వరకు వసూళ్ల దందా సాగిస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. మాణిక్యారం సమీపంలోని పోడులో శనివారం రాత్రి బోరు వేస్తున్నారని తెలిసి వెళ్ళిన ఎఫ్ఎస్‌వో, ఎఫ్ఆర్వో, ఇతర సిబ్బందిపై సర్పంచ్‌లు దాడిచేశారు. బోరు వేసిన వ్యక్తి గిరిజనేతరుడు, అతనికి హక్కు పత్రమూ లేదు. క్షేత్ర స్థాయిలోకి వెళ్ళితే బోరు అనవాళ్లు కనబడకుండా బోరు పాయింట్‌పై మూతవేసి మట్టి కప్పారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఫారెస్టు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం.

ప్రభుత్వ తీరుతోనే ఉద్రిక్తతలు – సీపీఐ(ఎం)

రాష్ట్ర ప్రభుత్వ తీరుతోనే పోడు ప్రాంతంలో ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. పోడులో బోర్లు నిర్మాణం చేసుకోవచ్చని విద్యుత్ కనెక్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో పోడుదారులపై నిర్బంధాలు కొనసాగుతునే ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఫారెస్టు అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనందునే నిర్బంధాలు, ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయన్నారు. ఫారెస్టు అధికారులపై దాడులు సరైన చర్యలు కాదని, దానిని ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పోడులో బోర్లు, విద్యుత్ కనెక్షన్‌లపై అటవీ శాఖకు సరైన ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్య నిర్ణయం వెనక్కి తీసుకోవాలి : పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ మండల, జిల్లా పరిషత్ గిరిజన సంక్షేమ పాఠశాలల మనుగడ తక్షణం తీసుకోవాల్సిన చర్యలు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. అవసరమైన చోట పాఠశాలలు లేక తప్పనిసరి పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ప్రయివేటు పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పాఠశాలలను రియార్గనైజ్ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 610 మండలాలకు కేవలం 16 మంది ఎంఈఓలు మాత్రమే ఉన్నారంటే ప్రభుత్వానికి విద్యారంగంపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. పాఠశాల విద్యా పరిస్థితి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆశించిన స్థాయిలో మెరుగుపడలేదన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్య పెట్టే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య, రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎ.సింహాచలం, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.అరుణజ్యోతి, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు మహేష్, టీపీటీఎఫ్ నాయకులు నాగిరెడ్డి, బీఇఎఫ్ఎస్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉక్కపోతను చిత్రించిన కథలు

కథా వస్తువుగా సామాజిక సమస్యల్ని ఎంచుకోవడం ఎంత సులువో వాటిని పాఠకులు మెచ్చే విధంగా రాయడం అంత కష్టం. వర్తమాన సమస్యల ప్రభావాలు-ఫలితాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నవి. ఆ ఉక్కపోత కూడా కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నది. కనపడని వారికి కథ ద్వారా చూపెట్టవచ్చు. ఉక్కపోత కనిపించిన వారికి దాని ప్రభావశీలతను కథ ద్వారా తెలుపవచ్చు. ఇందుకు పనికి వచ్చే పరికరం శిల్పం. అది తెలిసినవాడు ఆడెపు లక్ష్మీపతి. ఇతని కథల్లో వస్తుశిల్ప సమన్వయం చక్కగా కుదిరింది. అందుకు సాక్ష్యంగా "త్రిభు జపు నాలుగో కోణం" కథా సంపుటి నిలుస్తుంది.

సన్నివేశాన్ని కల్పించి, దాని చుట్టూ ఉన్న వాతావరణాన్ని వర్ణిస్తూ ఉంటే అక్కడ జరిగేదేదో పాఠకునికి అర్థమవుతుంది. దీనంతటికి కేంద్రకమైన విషయం దృశ్యమానమవుతుంది. పాత్రల ఆర్థిక స్థితిగతులు, ఆచరణకు దిశానిర్దేశం చేస్తాయి. ఒక వేళ ఆచరణ సామాజిక కట్టుబాట్లకు వ్యతిరేకంగా ఉంటే ఖండించడానికి సంఘం మొత్తం కదులుతుంది. ఈ సంఘర్షణ కథను ముందుకు తీసుకెళుతుంది. ఈ స్థితిని కేవలం ఒకే పాత్ర ప్రాతిపదికన వివరిస్తే కేంద్రీకృత పద్ధతి. ఈ స్థితి పట్ల సమాజం స్పందించే అనేక తీరులను ప్రధానం చేసుకొని కథ నడపడం వికేంద్రీకృత పద్ధతి. "ఇలా ఎందుకు జరగకూడదు" అనే కథలో హిందూ అమ్మాయి, ముస్లిం అబ్బాయి పెళ్ళి చేసుకోవడం కథా వస్తువు. ఇతరుల భావోద్వేగాలు, సంస్కృతీకరణ, ఆర్థికస్థితి, రచయిత దృష్టి, దాని చుట్టూ ప్రసరించిన ఆ వస్తువును దృశ్యమానం చేసాయి. సమకాలీన సమాజంలో నెలకొన్న ముస్లిం ద్వేషాన్ని, గణేష్ ఉత్సవ నేపథ్యంలో నడిపి ఉత్కంఠను పండించాడు.

లక్ష్మీపతి కథల్లో దిగువ మధ్యతరగతి గుంజాటన కనిపిస్తుంది. సంసార భారం, నిరుద్యోగత, ఆర్థిక లేమి, డొల్లతనం, హిపోక్రసీ, పోల్చుకోవడం, దయనీయత, హద్దు లెరగని సర్దుబాటు, ఇరుకుతనం, ఇవన్నిటిని నింపుకొని మర్యాదస్తుల్లా సంతరించే మనుషులు కనపడతారు. సంక్షోభాల మధ్య కొట్టుమిట్టాడే జీవశ్చవాలుగా తారసపడతారు. ఇలాంటి వారి గురించి ఇతరులు కూడా రాసారు. లక్ష్మీపతి వీరిని ప్రొజెక్ట్ చేసిన విధానం ప్రత్యేకతను కలిగి ఉంది. "విధ్వంస దృశ్యం" కథలోని ఓ అమ్మాయి స్థితిని ఈ విధంగా రూపు కట్టారు.

ఆ ఇంటి లేమిని ఇంతకన్నా బలంగా చెప్పడం కష్టం. అదీ ఈ రచయిత ప్రత్యేకత. "ఎద్దు పుండు" కథలో పట్నం వాసుల హిపోక్రసీని మార్కెట్ నేపథ్యంలో చిత్రించారు. అవడానికి అది పల్లెటూరి మామిడిపళ్ల వ్యాపారి కథ. అతని ఇబ్బందులకు కారణం పట్నం కావడం చిత్రం. చదువురాని పండ్ల వ్యాపారిని అధికారులు వేధించడం, ఉచితంగా పండ్లు పట్టుకపోవడం ఇవన్ని అతనికి పట్నవాసులపై నమ్మకం పొగొట్టేవిగా ఉన్నవి. పండ్ల వ్యాపారికి అమ్మడం అనివార్యత, స్థానికుడు కాకపోవడం బలహీనత. ఈ రెంటి ఆధారంగా అతడిని ఇరుకున పెట్టి తక్కువకున్న ధరకు పండ్లు కొను పట్నవాసులపై ఫోకస్ పెట్టడం కథలోని ప్రత్యేకత. అందుకు తగ్గట్టుగా మాండలిక భాష తనవంతు పాత్ర పోషించింది.

"నా శరీర భాగాల్లోని రక్తమంతా గుండెలోకి చేరుకొని బరువుగా కిందికి లాగుతున్నట్టనిపిస్తుంది. శారీరక బాధకు పెయిన్ కిల్లర్స్‌తో ఉపశమనం. కానీ మనసు పొరల్లో ప్రవిస్తూ సలుపుతున్న ప్రాణానికి ఏ లేపనం పూయాలి? ఏ మందు వెతకాలి? ఈ వాక్యాల సారాంశంగా అసందిగ్ధ కర్తవ్యం కథ కనపడుతుంది. కథంతా కథకుని పని ప్రదేశంలో జరుగుతుంది. కథలో ఎక్కడా బిగువు సడలలేదు. చెప్పదలచుకున్న వివక్షకు, చూపిన పద్ధతికి సమన్వయం కుదిరింది. కనుకనే అనేక అంకాలుగా కథ విస్తరించినా కథనం చదివించింది.



చిన్న ఇల్లు - పెద్ద సంసారం, పద్మశాలీల పనితనం. తిండి-తిప్పలు, సంసారంలో అరాచకం, భీవండి, సోలాపూర్, గోదావరిఖని వలసలు, వ్యాపారం దివాలా తీయడం, రక్త సంబంధీకుల స్వార్థం, మనిషిని మింగే డబ్బు, బతుకు దెరువు యుద్ధం, చితికిన ప్రేమలు గతంలో ఇవన్నీ కథలుగా వచ్చాయి. ఇవన్ని కలిసి లక్ష్మీపతి చేతిలో పడి సినిమా స్క్రిప్ట్‌గా మారాయి. ఒకటి, రెండు, మూడు, నాలుగవ చిత్రాలుగా విషయాన్ని వింగడించడం వల్ల కథకు కొత్తరూపు వచ్చింది. ఇదే ఈ రచయిత ప్రత్యేకత. "త్రిభుజపు నాలుగో కోణం" అనే పేరులో ఏదో మర్మం దాగి ఉందనిపించి చదువరని ఆకర్షిస్తుంది. రకరకాల వర్ణనల వల్ల, విషయాన్ని విస్తరించడం వల్ల వీరి కథలు నిడివిలో పెద్దగా ఉంటాయి. ఒకే వ్యక్తి ఏడు సన్నివేశాలలో స్పందించిన తీరును "అభావం అంచున" కథ చూపుతుంది.

"ఆ సీటులో కూకోండి సార్...." అన్నాడు చనువుగా కండక్టర్.

సీనియర్ సిటిజెన్స్ సీటులో కూర్చోవాలా వద్దా అనే మీమాంసలో కొద్ది క్షణాలు పడ్డాడు లోకనాథం. నిలబడి ప్రయాణించడం అతనికి సమస్యగా అనిపించలేదు. అయినా, అతడు అటువైపు కదిలే లోపు ఆ సీటు కోసం వేరే ఇద్దరు ముగ్గురు పోటీపడ్డారు. జీన్స్, టీ షర్టులు వేసుకున్న ఆ కుర్రవాళ్ళు నిజమైన వయోవృద్ధుల్లాగా కనబడ్డారు లోకనాథానికి." లోకనాథం సహజగుణాన్ని ఈ కథ ముగింపులో రచయిత చెప్పాడు.

"అంతానికి, ఆదికి నడుమ" సైన్స్ ఫిక్షన్ కథ. ఇలాంటి కథలో కూడా రాజకీయాంశాలను చేర్చాడు. మతాలు అందించిన ఆత్మ అనే భావనకు "క్వాంటం" సిద్ధాంతానికి ముడిపెట్టి కథను కొనసాగించాడు. "భూమిపైన మానవ చరిత్రలో ఇప్పటి వరకు - వివిధ కాలాల్లో, వివిధ ప్రాంతాల్లో సంభవించిన ప్రాకృతిక, మానవ కల్పిత విపత్తులు, వాటి పరిణామాలు, ఆస్తినష్టం, ప్రాణ నష్టం, వాతావరణ మార్పుతో సహా వివరించింది. భూకంపాలు, వరదలు, సునామీలు, తుఫానులు, కార్చిచ్చులు, అగ్ని పర్వత విస్ఫోటనాలు, కర్మాగారాల్లో ప్రేలుళ్ళు, విషవాయువులు, చెర్నోబిల్... తదితర అణువిద్యుత్ కేంద్రాల ట్రాజెడీలు, ప్లేగు, మశూచి, కలరా, సార్స్, మెర్స్, ఎయిడ్స్, కోవిడ్...." అంటూ పర్యావరణ, చరిత్ర మొదలైన సమాచారాన్ని పాత్ర ద్వారా అందించాడు. కథలో భాగంగా భూమిపైన అంతరించిన సమస్త జీవరాశిని తిరిగి అభివృద్ధి చేయాలనే తపన ఒకరిద్దరు సైంటిస్టులకు కలిగి "స్పేస్ ల్యాబ్"ను తయారు చేశారు. అది కథకు కేంద్రం. అనేక దశలుగా సాగిన జీవపరిణామ క్రమంలో కాయినో జోయిక్ యుగం నరునికి జన్మనిచ్చింది. అనతి కాలంలోనే ఇతర ప్రాణికోటి కన్నా ఎంతో ఎత్తుకు ఎదిగిన నరుడు, ప్రకృతిలో భాగమై వికసించిన నరుడు, అత్యున్నత దశకు చేరుకొని నవనాగరికత, సాంకేతికత మత్తులో పడి తన మూలాలు తానే నరికేసుకున్నాడనే వాస్తవికతను ఆసరా చేసుకొని నిరంతరం మార్పు చెందే ప్రకృతిలో, పర్యావరణంలో, జీవావరణంలో మనుగడ సాగించగల, జన్యుపరంగా విభిన్నమైన, సంతానాన్ని వృద్ధి చెందించి ఆ జన్యువుల ద్వారా భూమిపైన శాశ్వతత్వం సాధించాలనే తపనను కథలో పొందుపరిచాడు. అందుకు అనువైన సైన్స్ ఫిక్షన్ కథనాన్ని ఎన్నుకున్నాడు. సామాజిక, ఆర్థిక విషయలే కాదు సాంకేతిక, సైన్స్ విషయాలను కూడా చక్కటి కథనంలో అందించగలనని రచయిత నిరూపించాడు.

అనేక దశలుగా సాగిన జీవపరిణామ క్రమంలో కాయినో జోయిక్ యుగం నరునికి జన్మనిచ్చింది. అనతి కాలంలోనే ఇతర ప్రాణికోటి కన్నా ఎంతో ఎత్తుకు ఎదిగిన నరుడు, ప్రకృతిలో భాగమై వికసించిన నరుడు, అత్యున్నత దశకు చేరుకొని నవనాగరికత, సాంకేతికత మత్తులో పడి తన మూలాలు తానే నరికేసుకున్నాడనే వాస్తవికతను ఆసరా చేసుకొని నిరంతరం మార్పు చెందే ప్రకృతిలో, పర్యావరణంలో, జీవావరణంలో మనుగడ సాగించగల, జన్యు పరంగా విభిన్నమైన, సంతానాన్ని వృద్ధి చెందించి ఆ జన్యువుల ద్వారా భూమిపైన శాశ్వతత్వం సాధించాలనే తపనను కథలో పొందుపరిచాడు.

మార్పును ఆహ్వానించే మరిన్ని కథలను శిల్ప సౌందర్యంతో పాఠకులకు ముందు ముందు మరిన్ని అందించే బాధ్యత రచయితపై ఉంది. వీరి వాక్యం, కథనం, వస్తు విస్తృతి తెలుగు కథకు చేర్పులు.

- డా॥ బి.వి.ఎన్. స్వామి, 9247817732

..అంతవరకే!


గడిచిన జీవితం వల్ల ఉపయోగమేమీ లేదు
ఆ అనుభవం ఎందుకూ పనికిరాదు,
ఒకడిదింకొకడికే కాదు, వాడిది వాడిక్కూడా.
అదే జీవితాన్ని మళ్లీ జీవించే
అవకాశం ఎవడికి మాత్రం ఉంటుంది?

ఉద్వేగంతో ఊపేసే వయసుంటుంది
వెర్రెత్తిపోయే మనసుంటుంది
రిమోట్ మాత్రం సభ్య సమాజం చేతిలో ఉంటుంది

సభ్యులు రియలెస్టేట్ వ్యాపారులు,
నెట్‌వర్క్ మార్కెటింగ్ ఆశావహులే కాదు,
కవిగాయక వైతాళికులు కూడా.

కప్పుకున్న శాలువాలు విప్పుకుంటే
తెరుచుకునేవి, అక్షరాలో.. ఆశావహ దృక్పథాలో కాదు;
భద్ర జీవితపు సొరుగుల్లోని
చల్లారని చెద పురుగుల సొదలే.

కొందరు చరిత్రలో నిలిచిపోతారని
మరి కొందరు సంధి ప్రేలాపనలు పేలుతూంటారు
ఏమనకు వారిని, వదిలెయ్.



సెంటర్లో చిల్లరేరుకునే తాపత్రయం వారిది.

ఐసుఫ్రూటే తింటాడో, ఐన్‌స్టీన్ననే అనుకుంటాడో
ఇటొచ్చి, చిటికెన వేలితో ఈ అమృతభాండాన్ని తెరిచి
వాడి గొప్పేంటో చాటింపేసుకోమను, తూలుతూ.

ఎవడి జీవితం వాడికో మహాకావ్యం
పాడుకోని, వాడి చరణం వాడ్నైనా-
చరమాంకం చేరుకునే వరకూ.

ప్రశ్నల పాడెపై పడుకోవడం
ఒక యవ్వనకాలపు జీవితేచ్ఛ-
అది వయసులో వున్నవారందరికీ కాదు,
ఇంకా వయసులోనే వున్నామనుకునే వారికే సాధ్యం.

తెర దిగిపోయిన తర్వాత వాడెవెడో
నీకూ నాకే కాదు, వాడికీ తెలీదు.
ఇక, ప్రపంచం ఊసు అవసరమా?

చితి కూడా చిటపటామంటూ
ఫెళఫెళ ఆర్భాటాలతోనే మండొచ్చు
కానీ, శవానికేం వినిపిస్తుంది- శబ్దం.
పోనీ, మనకైనా లభిస్తుందా సమాధానం?

నువ్వు ఆడుతున్నంత వరకు..
నీ శవ యాత్ర కూడా, శోభా యాత్రే!

- దేశరాజు

సాహితీ వార్తలు

7న వేద సాయిచంద్ స్మారక సంచిక ఆవిష్కరణ

వేద సాయిచంద్ యాదిలో 'జయంతి పత్రిక' ప్రచురించిన స్మారక సంచిక ఆవిష్కరణ సభ ఆగష్టు 7 సోమవారం సాయంత్రం 5:30 గం॥లకు రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించనున్నారు. ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని స్మారక సంచికను ఆవిష్కరిస్తారు. డా.వెలిచాల కొండలరావు అధ్యక్షత వహించే ఈ సభలో దేశపతి శ్రీనివాస్, రజినీ సాయిచంద్, మామిడి హరికృష్ణ, ఆచార్య కె యాదగిరి, డా.కోయి కోటేశ్వరరావు, యశ్ పాల్, ఎర్రోజు శ్రీనివాస్ పాల్గొంటారు.

- విశ్వనాథ సాహిత్య పీఠం, తెలంగాణ వికాస సమితి

12న మువ్వా పద్మావతి- రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవం

ఈ నెల 12న మువ్వా పద్మావతి - రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాయంత్రం 5 గం॥లకు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మువ్వా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2021 ఏడాదికి గాను ఖాదర్ మొహియుద్దీన్‌కు, 2022 ఏడాదికి గాను కె.శ్రీనివాస్‌కు పురస్కారాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఆవంత్స సోమసుందర్ పురస్కారాన్ని కె.ఆనందాచారికి అందించనున్నట్లు పేర్కొన్నారు. 2022 నవస్వరాంజలి పురస్కారాలను సుంకర గోపాల్, ఎల్.లహరి, గూండ్ల వెంకటనారాయణ, లావణ్య సైదీశ్వర్, స్ఫూర్తి కందివనం, ఎస్.విద్యాసాగర్, రూపా రుక్మిణి, మహ్మద్ గౌస్, షేక్ రిజ్వానాకు అందించనున్నారు. ఇదే సభలో మువ్వా శ్రీనివాసరావు రాసిన అనితరుడు, దృశ్యం, సమాంతర ఛాయలు కన్నడ అనువాదం లక్కూరు ఆనంద, హిందీ అనువాదం శాంతసుందరి పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఆచార్య కొనకలూరి ఇనాక్ అధ్యక్షతన నిర్వహించే ఈ సభకు కె.శివారెడ్డి, నగ్నముని, అల్లంనారాయణ, జూలూరి గౌరీ శంకర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, సాక్షి సంపాదకులు వర్దెల్లి మురళీ, ఆంధ్రప్రభ సంపాదకులు వైఎస్ఆర్‌శర్మ తదితరులు హాజరు కానున్నారు.

12న 'సమూహ' ఆవిర్భావ సభ

సెక్యులర్ రైటర్స్ ఫోరంగా ఏర్పడిన 'సమూహ' ఆవిర్భావ సభ ఈ నెల 12న శనివారం ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. సినీ నటులు ప్రకాష్‌రాజ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. వక్తలుగా ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్, రచయిత, జర్నలిస్టు మీర్ అయూబ్ అలీఖాన్, సామాజిక కార్యకర్త పద్మజాషా, హెచ్‌సియు ప్రొఫెసర్ భంగ్యా భూక్యా పాల్గొంటారు.

కథా సంపుటాలకు ఆహ్వానం

అరసం ఆధ్వర్యంలో కథా సంపుటాలకు ఆచార్య వాసిరెడ్డి భాస్కర రావు స్మారక సాహిత్య పురస్కారం అందివ్వనున్నారు. ఎంపికైన సంపుటానికి రూ. 5000/- బహుమతివ్వనున్నారు. 2019 జూలై నుండి 2023 జూన్ వరకు ప్రచురించినవై ఉండాలి. మొదటి ముద్రణలు నాలుగు ప్రతులు పంపాలి. ఆసక్తి కలిగిన వారు ఆగస్టు 31 లోగా నిధి, ఇంటి నెంబర్, 2-4-1449, అశోక కాలని, హనమకొండ - 506001, తెలంగాణ చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 9701000306 నంబరు నందు సంప్రదించవచ్చు.

అత్యాచార ఆయుధం!

శరణు వేడిన వాని చెరను విడిపించి
అభయమిచ్చి ఆపన్నహస్తమందించి!
ఆశ్రితులను ఆప్తులుగా
తలచే తపోవనంలో
పూర్వపుణ్య ఫలంగా
తులసి మొక్కవై
ప్రభవించిన ప్రా వసుధైక
కుటుంబ వరిష్ఠుడా!



అర్ధసత్యాల ఆధునికతను
ఆపాదమస్తకం ఆపాదించుకొని
నగ్న అసత్యాల ఆటవికతను
అనునిత్యం వల్లెవేస్తూ
అత్యాచారమనే
అనాగరిక ఆయుధాన్ని
అనవరతం ప్రయోగిస్తూ
ఆక్రోశిత కంఠాలను అడ్డంగా నరికే
అసురకేళిని ఆనందంగా గ్రోలుతూ...

మధ్యయుగ మందబల మదత్వాన్ని
మళ్ళీ మళ్ళీ నియోగిస్తూ
దుర్బల దుఃఖిత జాతులను
దౌర్జన్యంగా దునుమాడుతూ బరితెగించి!
అబలలను బరిబత్తల ఊరేగిస్తూ
నాగరికతల నడివీధిలో అదృశ్యాత్మల
అంగాంగ స్పృశ్య ప్రదర్శనగావిస్తూ!

ఆపత్కాలంలో అమాయక గోవులు!
గోమాయువులను ఆశ్రయిస్తే
మాయచేసి! మహితాసురులకు
అప్పనంగా అప్పజెప్పినప్పుడు
సాటి ఆవులు సైతం సర్ది చెప్పాల్సింది పోయి
జాలిలేని జాణతనంతో!
ఉన్మాదంతో ఉరికే అంబోతులను
ఉస్కో ఉస్కోమని ఉసిగొల్పినప్పుడు...

కుల మత తెగలమధ్య కుంపటి రగిలించి
ఆధిపత్య ఛత్రానికి అహరహం అగ్రులు చాస్తూ
జంతువులుకూడా జడుసుకునే
దారుణ దృశ్యాలకు తెరతీస్తూ!
మానవజాతి మనికినే
మటుమాయం చేయడానికి
కంకణం కట్టుకున్న ఓ భస్మాసురా!
మరమనిషికైనా మనసుంటుంది!
మరి నీకో....??

- కరిపె రాజ్‌కుమార్, 8125144729


తాను నమ్మిందే గొప్ప అని అదే తాత్విక చింతనతో సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే కవులు, రచయితలూ వుంటారు. సమాజాన్ని నిత్యచైతన్యవంతంగా మార్చడానికి ముందుకెళ్లే కవులూ వుంటారు. ఆనందాచారి ప్రపంచాన్ని, సమాజాన్ని ఆలోచిస్తున్న దశ నుంచి సాంస్కృతిక, సామాజిక ఉద్యమాలలో క్రియాశీలకంగా పని చేశాడు. ఎగుడూ దిగుడూ సమాజంలో అడుగున వున్న భావాలను అగ్రస్థానంలో వున్న జనాలను శాస్త్రీయ ఆలోచనా విధానంతో అర్థం చేసుకున్నాడు. అందుకే ఇతని కవిత్వం బలమైన సామాజిక తాత్వికతలోంచి పుట్టింది 'ఇక ఇప్పుడు'. ఆయన కవితా సంపుటే దీనికి తార్కాణం. ఇందులోని కవితలన్నీ ఆయన నిబద్ధతను తెలియజేస్తాయి.

మహోన్నత సమాజాన్ని కలగంటున్న కవి

"సహనం కోల్పోతున్నాం / స్నేహం కోల్పోతున్నాం /విలువలు కోల్పోతున్నాం" ఆధునిక మానవుని జీవితం సంక్లిష్టమైనకొద్దీ మనిషి సహజత్వాన్నే కోల్పోతున్నాడని అంటాడు. ఈ రోజు మనిషిని మార్కెట్ మాయాజాలం శాసిస్తున్నది. అతని జీవితాన్ని మార్కెటే నిర్ణయిస్తున్నది.

అందుకే **"సుఖమంటే సౌకర్యాల సాలె గూట్లో /విలాసాల విన్యాసాలు చేస్తూ / సరకుల్ని ఆలింగనం చేసుకోవడమే/ ఎదురుగా పుట్టెడు దుఃఖం పొంగి పొర్లుతుంటే /చూసి ఆనందించడమే"** అని ప్రస్తుత పరిస్థితుల వాస్తవ రూపాన్ని మన కండ్ల ముందుంచాడు.

అదే కవితలో చివరికి **"ఎదుటివారి సుఖాల్ని ఒక్కడే కొనుక్కోవడం /దొరక్కపోతే దోచుకోవడం"** అని మార్కెట్ అసలు రూపం గుట్టు విప్పుతాడు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో వస్తు మార్కెట్ అన్ని రంగాలను లొంగదీసుకుంది. చివరికి మనిషినే వస్తువుగా మార్చేసింది. ఆధునిక సాహిత్య దృక్పథం వున్న కవి, రచయిత నిరంతరం వర్తమానాన్ని శోధిస్తూ సమకాలీన అంశాలపై స్పందిస్తుంటాడు. ఆనందాచారి ఏ ఒక్కరి కోసమో కలం పట్టిన కవి కాడు. సమాజంలో ఎవరూ దుఃఖ పడ కూడదు. ముఖ్యంగా శ్రమ లోనూ, ప్రతిభలోనూ, ప్రేమలోనూ ఉదాత్త స్థానంలో వున్న మహిళ నేటికీ భారతీయ సమాజంలో ఆర్థిక, సామాజిక వివక్షకు గురైతున్నది. ఈ విషయాన్నే కవి ఈ సంపుటిలో అర్థమైన కవితలుగా పొందుపరిచాడు. వీటిలో ప్రధానంగా మానవ మృగాలకు బలైన ఆసిఫా, బుబమ్మ, దళిత స్త్రీల గురించి కవితలు రాశాడు. అంతేగాకుండా ప్రపంచ మహిళా లోకానికే ధీర వీర వనితయిన మాలాలా వ్యక్తిత్వంను ఉదాత్తంగా ఆవిష్కరించాడు. ప్రతిరోజూ తాను చూసిన సాధారణ దృశ్యాలను అందమైన కవితా చిత్రాలుగా మలిచాడు. అంతే గాకుండా మహిళల్ని **"ఎగరడం కోసమే ఎగరొద్దు/ ఎదగడం కోసం ఎగరాలి"** అని ప్రేమతో కూడిన బాధ్యతను గుర్తు చేస్తాడు. ఇంకా అదే కవితలో **"ఎగరడానికి బలమొక్కటే కాదు / ఎదలో ఆశయం ప్రజ్వలిస్తూ"** ఉండాలంటాడు. స్త్రీలు పురుషులనే కాకుండా అనాది నుంచి భారతీయ సమాజంలో మనువాదం సమాజ ప్రగతికి ప్రతిబంధకంగా మారింది. అగ్రవర్ణ ఆధిపత్యం, వర్ణ వివక్ష కనబడని సంకెళ్లుగా మారి వ్యక్తి స్వేచ్ఛకు, చైతన్యానికి అడ్డుగా నిలిచింది. మరీ ఈ మధ్య మరింత విజృంభిస్తూ మనుషులనే బలి తీసుకుంటున్నది. ఇతను కులానికీ, మతానికిప్రాంతనికి అతీతంగా మనిషిని మహోన్నతంగా నిలబెట్టే కవిత్వం రాశాడు.



నాలుగు పదుల జీవితానుభవంతో సుదీర్ఘ సాహిత్యానుబంధంతో కాలాన్ని చదువుతూ, సమాజాన్ని పరిశీలిస్తూ వస్తున్న కవి ఆనందచారి. ప్రధానంగా ఈ దాశబ్ది కాలంలో అంతర్జాతీయ, జాతీయంగా వచ్చిన పెను మార్పుల్ని ముఖ్యంగా ధ్వంసమవుతున్న మానవ విలువల్ని ఈ సంపుటిలో కవితలుగా మలిచాడు. సాంస్కృతికంగా మనిషినుంచి మనిషిని వేరు చేసే మతోన్మాద చర్యలను నిరసిస్తూ కవిత్వీకరించాడు.



మరో కవితలో **"వాడంతే / కుళ్ళిన కుళ్ళంతా కనబడకుండా/ కాషాయాన్ని ముసుగేసుకున్నాడు/ అనాగరికి బానిస యుగానికి నిత్య ప్రేమికుడు / నియంతృత్వ వున్మాదానికి తోబుట్టినోడు / ప్రజాస్వామ్యమంటే రక్తం కక్కుకుంటాడని"** అసలు స్వభావాన్ని బయట పెట్టాడు. అలాగే రోహిత్ వేముల గురించి **"నేడు రోహిత్ ఒక నామవాచకం కాదు /వేళ ఏండ్లుగా /మనువుల దాష్టీకాలపై/ఎగిరిపడ్డ క్రియాపదం"** అని ఆధునిక యుగంలోనూ కులతత్వం దళితుల ప్రతిభను ఓర్వలేక మధ్య లోనే చిదిమేస్తున్నారని, ఒక్క రోహిత్‌నే కాదు అనేక బహువచనాలు నేలరాలు తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూనే **"గతం కాదు అతని మరణం / వర్తమానం"** అని ఎదిరించాలంటాడు.

సమానత్వం, సహజీవన భావం గల కవి ఎప్పుడూ మనిషిని మనిషిని కలిపే ప్రయత్నం చేస్తాడు. కలిసి జీవించడంలోని మధుర్యాన్ని తెలియ జెప్తాడు. చీలిపోయిన మనుషుల్ని కలిసి జీవించాలని విశాల హృదయంతో ఈ కవితలో ఆహ్వానిస్తాడు. **"కలుద్దాం మిత్రమా" కవితలో "రేపు కలవకపోతే /ఇక కలవలేం /కలుద్దాం మిత్రమా /రాత్రినీ చుక్కలను కలపటానికి, వెలుగును దారిలో పరవటానికి"** కలుసుకోవాలంటాడు కలుసుకోవడంలో అనుకున్నా ఆశయాలు ఫలిస్తాయని అభ్యుదయం నెలకొంటుందాంటాడు. మానవీయ విలువల్ని ప్రేమించలేని కవి ఆధునికుడు ఎట్లా అవుతాడు.

ఆధునిక కవి... ముఖ్యంగా ప్రజల కవి అంటే ఎల్లప్పుడూ ప్రజా నాడిని పరీక్షించడం, ప్రజలకు జవాబుదారీగా ఉండడం సమాజానికి విధేయుడుగా ఉండడం. ఆనందాచారి కవిత్వంలో శిల్ప సౌందర్యం ఉంటుంది. ఇక్కడ **"మనకు బతుకునిచ్చేది /మనల బ్రతక నిచ్చేది /మాటనిచ్చేది /మనసు చెలిమలో /భావాల పూటనిచ్చేది /ఈ మట్టే"** నంటూ మట్టి గొప్పతనాన్ని చెట్టు త్యాగాన్ని అద్భుత కవితగా చిత్రించాడు.

సమాజాన్ని అర్థం చేసుకునే విధానాన్ని బట్టి కవిని ఎటువంటి కవో తెలుసుకోవచ్చు. ప్రపంచాన్ని వణికించిన కరోనా సమయంలో ఈ కవి కంపెనీలు, ఫ్యాక్టరీలు మూత బడి వలస కార్మికులు తమ ఇళ్లకు పయనమవ్వడం చూసి పెట్టుబడిదారీ రంగం నిర్దయ గురించి **"ఇక్కడ తనవారెవరూ లేరు /గొంతులో ఇన్ని ఇంకిన నీళ్లయినా తోడులేవు /నీడ కూడా లేని ఎడారి తనాన/ తమ వాడలు గల ఊళ్ళకు వాళ్లు చేరాలి / చావు చేరుతుందని గావుకేక వేస్తున్నారు /వేలాది చావులకు నీడలు పడుతున్నారు / ఆకలి అంటుకుందంటే / వెంటబడి వేటడుతున్నార"**ంటూ కష్ట కాలంలోనూ కనికరం లేని శవం మీది డబ్బులేరుకునే నీచత్వాన్ని కవి హృదయ విధారకంగా చిత్రించాడు. కవిత్వంలో ప్రయోగాలు కవిత్వానికి సజీవత్వాన్ని కలిగిస్తాయి.

కవిత్వంను బతికించడమంటే టన్నుల కొద్దీ సంపుటాలు రావాలని కాదు. కవికీ కవికీ కాలానికి కాలానికీ వస్తువులో రూపంలో కొత్తదనముండి తీరాలి. ఈ సంపుటిలోనూ నూతన అభివ్యక్తి శిల్ప నైపుణ్యంతో చాలా కవితలు కావ్యానికి నూతనత్వాన్నిచ్చాయి.

గత నాలుగు పదుల జీవితానుభవంతో సుదీర్ఘ సాహిత్యానుబంధంతో కాలాన్ని చదువుతూ, సమాజాన్ని పరిశీలిస్తూ వస్తున్న కవి ఆనందచారి. ప్రధానంగా ఈ దాశబ్ది కాలంలో అంతర్జాతీయ, జాతీయంగా వచ్చిన పెను మార్పుల్ని ముఖ్యంగా ధ్వంసమవుతున్న మానవ విలువల్ని ఈ సంపుటిలో కవితలుగా మలిచాడు. సాంస్కృతికంగా మనిషి నుంచి మనిషిని వేరు చేసే మతోన్మాద చర్యలను నిరసిస్తూ కవిత్వీకరించాడు. దళితులు, స్త్రీలు, గిరిజనులు పేదలు అందరూ సామజికంగా, ఆర్థికంగా సంపూర్ణ వికాసం పొందాలనే ఈ కవి ప్రగాఢ కోరిక ఈ పుస్తకంలో కనబడుతుంది. కవిత్వాన్ని కవిత్వంగానే చూడాలనుకునే వారికి దీనిలో ఏమీ దొరకదు. వస్తువును వస్తువుగానే గ్రహించాలనుకునే వారికీ, అదీ అసాధ్యమే. ఇటు రూపంలోనూ అటు వస్తువులోనూ సారూప్యతను సాధించి తెలుగు కవిత్వానికి గొప్ప భరోసానిచ్చాడు ఈ కవి.

- డా. ఉదారి నారాయణ

మీకు పాటనిచ్చి పోతున్నానమ్మో...

అక్షరాలనే ఆయుధంగా మలిచిన విప్లవ రచయిత, ప్రజాగాయకుడు గద్దర్ ఇకలేరు. 'మీకు పాటనిచ్చి వెళుతున్నానమ్మో' అంటూ నింగికెసినారు. పొడుస్తున్న పొద్దుమీద పాటై వికసించిన ఆయన అస్తమించారు. తుపాకీ బుల్లెట్లకూ జడవని ఆయనను అనారోగ్యం ప్రజలకు దూరం చేసింది. ఆయన అకాల మరణంతో ఒక విప్లవ గొంతుక మూగబోయినట్టయింది. మేస్త్రీ అయిన తండ్రి ఇండ్లను నిర్మిస్తే..తాను మాత్రం ఉన్నతమైన సమాజాన్ని నిర్మించేందుకు తపించాడు. ఆ కోరిక తీరకుండానే మరణించినప్పటికీ..ఓ మార్గాన్నయితే చూపాడు. పాలకుల నిరంకుశత్వాన్ని, పెత్తందారీతనాన్ని పాటనే ఆయుధంగా మలిచి ఎలా ఎదుర్కోవాలో మార్గదర్శనం చేసి పోయాడు. గద్దర్ మృతికి తెలంగాణ అసెంబ్లీ సంతాపం ప్రకటించింది.



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గుమ్మడి విఠల్‌రావు అలియాస్ గద్దర్(74) ఆదివారం కన్నుమూశారు. అమీర్‌పేట అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించారు. ఆయన ఇటీవల గుండె పోటు వచ్చి ఆస్పత్రిలో చేరారు. జులై 20 నుంచి అన్నిరకాల పరీక్షలు, చికిత్సలు తీసుకుంటున్నారు. ఈ నెల మూడో తేదీన గద్దర్ గుండెకు వైద్యులు బైపాస్ సర్జరీ చేశారు. ఆయన కోలుకుంటున్నట్టే కనిపించింది. కానీ, దీర్ఘకాలికంగా వేధిస్తున్న ఊపిరితిత్తులు, యూరినల్ వ్యాధుల తీవ్రత ఎక్కువైంది. ఈ క్రమంలోనే ఆయనకు బీపీ ఎక్కువై ఆర్గాన్ లెవల్స్ పడిపోయి అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం అందించినప్పటికీ శరీరం సహకరించలేదు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ అపోలో వైద్యులు ప్రకటన విడుదల చేశారు. దీంతో ఆస్పత్రికి కళాకారులు క్యూ కట్టారు. సంధ్య, విమలక్క, తదితర కళాకారులు అక్కడకు చేరుకుని తుది నివాళి అర్పించారు. గద్దర్ మృతితో అల్వాల్‌లోని భూదేవినగర్‌లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. గద్దర్ ఇంటికి బంధువులు, అభిమానులు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. గద్దర్ మృతికి శాసనసభలో, శాసనమండలిలో సంతాపం ప్రకటించారు. ప్రజల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని ఎల్బీ స్టేడియంలో ఉంచుతున్నట్టు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ప్రకటించారు. గద్దర్ అభిమానులు అక్కడకు రావొచ్చని సూచించారు. ప్రజాగాయకుడు గద్దర్ భౌతిక కాయాన్ని ఆస్పత్రిలో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్, టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారితో పాటు ఎమ్మెల్యే సీతక్క, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ ఎంపీ వీహెచ్ ఉన్నారు. బీజేపీ నేత వివేక్ వెంకటస్వామి ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజల రుణం తీర్చుకుంటా

"గుమ్మడి విఠల్ నాపేరు. గద్దర్ నాపాట పేరు. నా బతుకు సుదీర్ఘ పోరాటం. నా వయస్సు 76 ఏండ్లు. నా వెన్నుపూసలో ఇరుక్కున్న తూటా వయస్సు 25 ఏండ్లు. ఇటీవల నేను పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మద్దతుగా "మా భూములు మాకే" నినాదంతో పాదయాత్రలో పాల్గొన్నాను. నా పేరు జనం గుండెల చప్పుడు. నా గుండె చప్పుడు ఆగిపోలేదు. కానీ ఎందుకో గుండెకు గాయం అయ్యింది. ఈ గాయానికి చికిత్స కోసం అమీర్‌పేట శ్యామకరణ్ రోడ్డులో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లో ఇటీవల చేరాను. జులై 20 నుంచి అన్నిరకాల పరీక్షలు, చికిత్సలు తీసుకుంటూ కుదుటపడుతున్నాను. పూర్తి ఆరోగ్యంతో కోలుకొని తిరిగి మీ మధ్యకు వస్తాను. సాంస్కృతిక ఉద్యమాన్ని తిరిగి ప్రారంభిస్తాను. ప్రజల రుణం తీర్చుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాను' అని ఇటీవల బహిరంగ లేఖ విడుదల చేశారు.

నేడు 11 గంటలకు మొదలుకానున్న అంతిమ యాత్ర

గద్దర్ అంతిమయాత్ర సోమవారం ఉదయం 11 గంటలకు ఎల్బీ స్టేడియం నుంచి ప్రారంభం కానున్నది. అంతిమయాత్రలో కళాకారులు, రాజకీయనాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొననున్నారు. ఎల్బీస్టేడియం-బషీర్‌బాగ్ చౌరస్తా-జగ్జీవన్ రాం విగ్రహం మీదుగా గన్‌పార్కు వరకు అంతిమయాత్ర సాగుతుంది. అమరవీరుల స్థూపం వద్ద ఆయన భౌతికకాయాన్ని ఉంచనున్నారు. అనంతరం అక్కడ నుంచి భూదేవినగర్‌లోని గద్దర్ నివాసానికి తీసుకెళ్తారు. భూదేవినగర్‌లోని మహాబోధి విద్యాలయ ఆవరణంలో గద్దర్ పార్థీవ దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం జారీ చేశారు. గద్దర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సూచించారు.

సినిమా రంగంలోనూ..


గద్దర్ పలు సినిమాల్లోనూ నటించారు. పాటలు పాడారు. మాభూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించారు. యాదగిరి పాడిన 'బండెనక బండి కట్టి' అనే పాటను సినిమాలో పాడి, ఆడారు. 'జైబోలో తెలంగాణ' సినిమాలో 'పొడుస్తున్న పొద్దుమీద..' పాటను స్వయంగా రాసి, సినిమాలోనూ పాడి ఆడారు. తన పాట ద్వారా తెలంగాణ యువతను ఉర్రూతలూగించారు. బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ కేటగిరీలో ఆయన నంది అవార్డును పొందారు. ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో నిర్మించి నటించిన ఒరేయ్ రిక్షా సినిమాలో గద్దర్ రాసిన 'మల్లెతీగకు పందిరివోలే..మస్కచీకటి వెన్నెలవోలే..నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మో' పాటకూ బెస్ట్ లిరిక్స్ కేటగిరీలో నంది అవార్డు వచ్చింది. కానీ, గద్దర్ తిరస్కరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ తెరకెక్కించిన ఉక్కు సత్యాగ్రహం సినిమాలోనూ కీలకపాత్ర పోషించారు. ఆ చిత్రం త్వరలో విడుదల కానున్నది.

గద్దర్‌పై 32 కేసులు

పీపుల్స్‌వార్, తెలంగాణ ఉద్యమాల్లో ఆయనపై 32 కేసులు నమోదయ్యాయి. చాలా కాలం పాటు అజ్ఞాత జీవితం గడిపారు. నకిలీ ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా తనదైన శైలిలో గొంతు విప్పేవారు. ఎన్‌కౌంటర్ల బాధిత కుటుంబాల దగ్గరకు వెళ్లి పరామర్శించేవారు. పోలీసుల తీరును ఎండగట్టేవారు. ఈ క్రమంలోనే ఆయనపై కాల్పులు కూడా జరిగిన విషయం తెలిసిందే.

పాటల తూటా...

సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో..లచ్చుమమ్మో' అంటూ అమ్మగురించి పాట పాడినా...'మల్లె తీగకు పందిరివోలే....నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మో....' అంటూ అన్నా చెల్లెల్ల అనుబంధాన్ని ఎత్తిచూపినా..నన్ను గన్న తల్లులారా..తెలుగు తల్లి పల్లెలారా...పాటనై వస్తున్నానమ్మో...మీ పాదాలకు వందాల నమ్మో..' పాటతో ఉర్రూతలూగించినా.. 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా..' అన్న తెలంగాణ ఉద్యమ గొంతుకైనా..గద్దర్ పాడిన పాటలు దేనికవే ప్రత్యేకం. ఒక్కో పాట తూటా అయ్యి ప్రజల మనస్సులో నాటుకుపోయింది. ఎంతో మందిని ప్రజా ఉద్యమాలవైపు నడిపింది. ప్రజాసమస్యలపై చివరి వరకూ తన పాటల ద్వారా ఉద్యమాన్ని కొనసాగించారు. తన విభిన్నమైన ఆహార్యం, వస్త్రధారణతో ప్రజల హృదయాలకు చేరువయ్యారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. కుటుంబ నియంత్రణ, పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి బుర్రకథలను తయారుచేసి ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవారు. దళితులు, పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన, ఆయన బృందం కండ్లకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలిపారు.



విప్లవబాటలో...చర్చల్లో...అన్ని పార్టీలతో...

గద్దర్ పీపుల్స్‌వార్ మద్దతుదారుగా చాలా కాలం పనిచేశారు. కొంతకాలం అండర్‌గ్రౌండ్‌లో కూడా ఉన్నారు. జననాట్యమండలి వ్యవస్థాపకుల్లో ఆయనొకరు. అందులో ఆయన కీలకంగా పనిచేశారు. పీపుల్స్ వార్ నుంచి బయటకొచ్చి జనజీవస్రవంతిలో కలిశారు. అయినా, వామపక్ష ఉద్యమం వైపు నుంచే తన గొంతుకను వినిపించారు. ప్రభుత్వం-మావోయిస్టుల మధ్య జరిగిన చర్చల్లో మావోయిస్టుల ప్రతినిధులుగా గద్దర్, వరవరరావు పాల్గొన్న విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని పార్టీలతోనూ కలిసి చురుకుగా పాల్గొన్నారు. వేదికలనూ పాలుపంచుకున్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహాజన పాదయాత్ర, టీమాస్ సభల్లో తన పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. అన్ని పార్టీల నేతలతోనూ సఖ్యతతో మెదిలారు. ఇటీవల ప్రజాపార్టీని పెడుతున్నట్టు కూడా ప్రకటించారు. తిరుగుబాటు, ఓటు ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లవచ్చునని తెలిపారు.

గద్దర్ మృతికి సీపీఐ(ఎం), సీపీఐ, వామపక్ష పార్టీల సంతాపం

విప్లవ కవి, రచయిత, ప్రజా గాయకుడు గద్దర్ (అలియాస్ విఠల్‌రావు) మృతికి సీపీఐ(ఎం) సంతాపం ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన పాదయాత్రలో, టీమాస్ సభల్లో ఆయన పాల్గొని ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయనపై హత్యాయత్నం జరిగినా, వెన్నెముకలో తూటా ఉన్నా ఖాతరు చేయకుండా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన గళాన్ని వినిపించారని కొనియాడారు. ఆయన వేషధారణ ప్రజలను ఆకర్షించేదనీ, ప్రభుత్వం, మావోయిస్టుల మధ్య జరిగిన శాంతి చర్చలలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంతాపం తెలిపారు. ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్రన్న, తదితరులు సంతాపం ప్రకటించారు.

గద్దర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, తెలకపల్లి నివాళి

ప్రజాగాయకుడు గద్దర్ మరణం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి సంతాపం తెలిపారు. గద్దర్ భౌతికకాయం ఉంచిన లాల్‌బహద్దూర్ స్టేడియంకు వెళ్లి, పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సాంస్కృతిక రంగానికి తీరని లోటు : సాహితీ సంస్థలు, ప్రజాసంఘాలు

గద్దర్ మృతికి నవతెలంగాణ దినపత్రిక సీజీఎం పి.ప్రభాకర్, ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేశ్ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా గాయకుడు గద్దర్ మృతి సాంస్కృతిక రంగానికి తీరని లోటని సాహితీ స్రవంతి ప్రకటించింది. ఈ మేరకు సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంగార మోహన్, కె.సత్యరంజన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గద్దర్ తన పాటలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలను చైతన్యపరిచాడని తెలిపారు. ప్రజాపాటల రచయితగా తెలుగునాట పేరొందిన ప్రజాగొంతుక గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లాభాపురం జనార్దన, కె.ఆనందాచారి సంతాపం తెలిపారు. అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన గద్దర్ లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగయ్య, వెంకట్రాములు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి.స్కైలాబ్‌బాబు, టీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్, వృత్తిసంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ.రమణ, తదితరులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మార్క్సిజం విశిష్టతను ప్రజల్లోకి గద్దర్ తీసుకెళ్లారు
ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.ఆనంద్, కె.నర్సింహ

మార్క్సిజం విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తీవ్ర కృషి చేసిన వ్యక్తి గద్దర్ అనీ, ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేముల ఆనంద్, కట్ట నర్సింహ పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యల్ని ఎత్తుకుని ప్రభుత్వ విధానాలను ఎండగట్టారనీ, తన ఉద్యమ గీతాలను సామాన్యులకు అర్థమయ్యేరీతిలో పాడారని గుర్తుచేశారు. తెలంగాణ జానపదాన్ని విప్లవ, ఉద్యమ గీతాలుగా మలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ప్రజానాట్యమండలి ద్వారా 33 జిల్లాల్లో సామాజిక న్యాయం, మార్క్సిజం విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేశారని తెలిపారు.

గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు, పలువురు సంతాపం

ప్రజాగాయకుడు గద్దర్ మృతికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ సమాజం గొప్ప రచయితను కోల్పోయిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా యుద్ధ నౌకగా పేరుగాంచిన కవి, రచయిత గద్దర్ మృతికి సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తుచేసుకున్నారు. ఏపీ సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు. దేశం మంచి ప్రజా గాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గద్దర్ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన గళంతో కోట్ల మంది ప్రజలను గద్దర్ ఉత్తేజ, చైతన్యపరిచారనీ, ఆయన మరణం బాధాకరమని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్. విద్యాసాగర్‌రావు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో 'పొడుస్తున్న పొద్దు మీద..' పాట ఓ సంచలనం అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆయనతో పలు వేదికలను పంచుకున్నానని గుర్తుచేశారు. సంతాపం తెలిపినవారిలో శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బి.వినోద్‌కుమార్, మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షు లు షర్మిల, తదితరులున్నారు. ఎంపీలు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్, మల్లు రవి తదితరులు సంతాపం తెలిపారు. గాంధీభవన్‌లో గద్దర్ చిత్రపటానికి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, కుమార్‌రావు, ప్రీతమ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.



వెలుగులోకి రాని గద్దర్‌పై కాల్పుల నిజం

'నాపై జరిపిన కాల్పులు ఎవరి జరిపారు నిజం తేల్చండి' అంటూ గద్దర్ తన చివరి శ్వాస వరకు పోలీసు అధికారులకు అర్జీలు సమర్పిస్తూనే 'పోయారు'. సీఎంలు, హోంమంత్రులు, పోలీసు ఉన్నతాధికారులకు ఎన్ని వినతిపత్రాలిచ్చినా నిజం మాత్రం నిగ్గుతేలలేదు. 1997 ఏప్రిల్ ఆరో తేదీన భూదేవి నగర్‌లోని తన నివాసంలో గద్దర్ ఉండగా ఆయనపై ఐదుగురు అగంతకులు కాల్పులు జరిపి పారిపోయారు. గద్దర్ దేహంలోకి ఐదు బుల్లెట్లు దూసుకుపోయాయి. కుటుంబ సభ్యులు ఆయన్ను వెంటనే గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. శస్త్రచికిత్స జరిపిన డాక్టర్లు గద్దర్ శరీరం నుంచి నాలుగు బుల్లెట్లు మాత్రమే తీయగలిగారు. ఆ బుల్లెట్ ఆయన వెన్నుపూస మధ్యలో ఉండిపోయింది. అది తీస్తే ఆయన ప్రాణాలకే ముప్పు అని తేలడంతో డాక్టర్లు దాన్ని అలాగే వదిలేశారు. ఆ సమయంలో కాల్పులు జరిపింది తామే అంటూ గ్రీన్ టైగర్స్ పేరిట ఒక ఉత్తరం వెలువడింది. ఆ గ్రీన్ టైగర్స్ ఎవరో కాదు గ్రేహౌండ్స్ పోలీసులేనని ఆ సమయంలో గద్దర్‌తో పాటు ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. దానిని పోలీసు అధికారులు ఖండించారు. అగంతుకులను పట్టుకుంటామని ప్రకటించారు. చివరికి దర్యాప్తులో పురోగతి లేదంటూ పోలీసులు కేసు మూసివేయగా..ఆ కేసును తిరిగి తెరిచి తనపై కాల్పులు జరిపింది ఎవరనేది తేల్చాలని గద్దర్ నిరంతరం పోరాటం చేస్తూనే చనిపోయారు. ఆయనపై హత్యకు ప్రయత్నించింది ఎవరనేది మాత్రం మిస్టరీగానే మిగిలిపోయింది.

జననం..విద్యాభ్యాసం ఉద్యోగం..ఉద్యమం..

ఉమ్మడి మెదక్ జిల్లాలో తూప్రాన్‌లో గుమ్మడి లచ్చుమ్మ శేషయ్య దంపతులకు 1948లో గద్దర్ జన్మించారు. ఆయన అసలు పేరు. విఠల్‌రావు. తూప్రాన్, నిజామాబాద్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. ఆయన మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 1975లో కెనరా బ్యాంకులో క్లర్క్‌గా చేరారు. తర్వాత విమలను పెండ్లి చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు పిల్లలున్నారు. వారి పేర్లు సూర్యుడు, చంద్రుడు (2003లో అనారోగ్యంతో చనిపో యారు), వెన్నెల. 1984లో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. 1985లో కారంచేడు దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడారు. ఆ తర్వాత పీపుల్స్‌వార్, మావోయిస్టు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆ ఉద్యమాలకు తన పాటల ద్వారా బూస్టింగ్ ఇచ్చారు. 1969లో 42 మందితో కల్చరల్ బృందాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లోకి వెళ్లారు. ప్రజల్లో భావ విప్లవాన్ని తీసుకురావడానికి ఆయన సాంస్కృతిక ఉద్యమం వైపు అడుగులు వేశారు. తన పాటల తో సమాజాన్ని మేల్కొల్పే యత్నం చేశారు.



ముంచింది కాంగ్రెస్సే

(మొదటిపేజీ తరువాయి)

పోరాటంతోనే తెలంగాణ వచ్చిందన్నారు. తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధిని సాధించామని చెప్పారు. పెరుగుదలకు ప్రామాణికం తలసరి ఆదాయమేనని చెప్పారు. తలసరి ఆదాయం ఎంత పెరిగితే ఆ రాష్ట్రం అంత అభివద్ధి దిశలో ఉన్నట్టని వివరించారు. రాష్ట్రం ఏర్పడిన రోజు మన స్థానం ఎక్కడో ఉన్నదనీ, ఏర్పాటు తర్వాత పెద్ద రాష్ట్రాలను వెనక్కు నెట్టి నంబర్ వన్ స్థానానికి ఎగబాకామని తెలిపారు. మన తలసరి ఆదాయం రూ.3.12లక్షల ఉంటే.. మనల్ని ఎకసెక్కాలు చేసిన వారి(ఏపీ) రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2.19లక్షలని వివరించారు. రెండురాష్ట్రాల మధ్య రూ.లక్ష వరకు తేడా ఉందన్నారు. గుజరాత్ మోడల్ అనేది ఒట్టి హంబక్కేనని సీఎం కొట్టి పారేశారు. గుజరాత్ రాష్ట్రంకంటే తలసరి ఆదాయం తెలంగాణలోనే ఎక్కువుందన్నారు. అన్ని రకాల సమ్మిళితమైన అభివృద్ధి జరిగితేనే ఇది సాధ్యమైందన్నారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ నాయకులు కేసీఆర్‌కు పిండం పెడతామని విమర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తెచ్చినందుకు పిండం పెడతారా? అని ప్రశ్నించారు. దళిత బంధు గురించి మీ జన్మలో ఎప్పుడైనా ఆలోచించారా? అని కాంగ్రెస్‌ను నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎవరికి పిండం పెడతారో తెలుస్తదని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో 7,8 సీట్లు ఎక్కువే గెలుస్తామని చెప్పారు. 24గంటలు విద్యుత్ ఇస్తుంటే..అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ విషయంలోనూ యాగీ చేశారనీ, ఇప్పుడు నోర్లు మూతపడ్డాయ న్నారు. రైతులు పండించిన పంటను మొత్తం కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణాయేనని వివరించారు. మిషన్ భగీరథమీద వీరి విమర్శలు అర్థం పర్థం లేకుండా ఉన్నాయన్నారు. 100శాతం నల్లాల ద్వారా ఇంటింటికి తాగు నీరు అందించే రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందీ అంటే అది తెలంగాణాయే అని చెప్పారు. విద్య వైద్యం విషయంలో కూడా ఒక విజన్‌తో ముందుకు పోతున్నామన్నారు. ప్రాజెక్టుల కింద కాలువలు పూర్తి కాలేదంటూ కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు బాగు చేశామని చెప్పారు. నీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ధరణి, హరిత హారంపై ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సింగరేణిని నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీయేనని, అప్పులు కట్టలేక 49 శాతం వాటాను కాంగ్రెస్ అమ్మేసిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఐటి ఉద్యోగుల సంఖ్య 3లక్షలు, మా పాలనలో 6లక్షల 15వేలు' అని సీఎం కేసీఆర్ ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.4వేలు పింఛన్ ఇస్తామంటున్నారు. మేం ఐదు వేలు ఇస్తే..అప్పుడేం చేస్తారు..? అని ప్రశ్నించారు. అందుకే చేయగలిగేవే చెప్పాలన్నారు. 'మా అమ్ములపొదిలో చాలా అస్త్రాలు ఉన్నయ్. రాష్ట్ర ఆదాయాన్ని పెంచింది మేం. సంక్షేమాన్ని అమలు చేస్తున్నది మేం. రెండేళ్ల నుంచి పింఛన్‌ను రూ.2వేలు ఇస్తున్నాం. మొదట వెయ్యి ఆ తర్వాత రూ.2వేలు ఇస్తున్నాం అని చెప్పారు. కల్యాణలక్ష్మిలో మొదట రూ.50వేలు.. ఆ తర్వాత రూ.లక్ష ఇచ్చాం. గొర్ల యూనిట్లకు సైతం ఇచ్చే డబ్బుల్ని రూ.1.75లక్షలకు పెంచాం. రైతుబంధు రూ.4వేలతో మొదలు పెట్టి.. రూ.5వేలకు పెంచాం. రాబోయే రోజుల్లో ఎంత దూరం పెంచగలుగుతమో అంత వరకు పెంచుతాం' అని కేసీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. గతంలో ఒకాయన బండి పోతే బండి ఫ్రీ,గుండు పోతే గుండు ఫ్రీ అని చెప్పినాయనకు ..ఇప్పుడు బండి లేదు.. గుండు కూడా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశామనీ, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు పెంచామని చెప్పారు. 4లక్షల ఎకరాలకు పైగా పోడు పట్టాలిచ్చామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రమూ ఈ పని చేయలేదన్నారు. తెలంగాణ సంక్షోభంలో లేదనీ, సంక్షేమంలో ఉందని గుర్తుపెట్టుకోవాలంటూ కాంగ్రెస్ నేతలకు సీఎం హితవు పలికారు.

చంద్రబాబు పాలనలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉంది.. అయినా ఆపార్టీ ప్రేక్షకపాత్రను పోషించిందని విమర్శించారు. 'తెలుగు దేశం హయాంలో తెలంగాణలో పరిస్థితులు మరింత దిగజారాయి. ప్రణయ్ భాస్కర్ అనే ఎమ్మెల్యే తెలంగాణ అంటే.. నో నో తెలంగాణ అనే పదం వాడకూడదని ఆనాటి స్పీకర్ రూలింగ్ ఇచ్చిన స్థాయికి పరిస్థితి దిగజారింది' అని గుర్తుచేశారు. అలాంటి సమయంలో కూడా కాంగ్రెస్ మౌనంగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వీళ్ల నోర్లు పెగల్లేదని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సంస్కరణ ముసుగులో విద్యుత్ చార్జీలను పెంచారనీ, ఒక సంవత్సరం కాదు.. మూడు సంవత్సరాలు 15శాతం పెరుగుతుందని చెబితే కమ్యూనిస్టులు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆ పోరాటాన్ని అణిచివేసే క్రమంలో ప్రభుత్వం కాల్పులు జరిపిందనీ, ముగ్గురు కార్యకర్తలు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ హడావుడిగా దీక్షలు చేసిందని చెప్పారు.

బీజేపీ రాష్ట్రాన్ని కించపర్చింది..

'మరో వైపు బీజేపీ సమావేశాల్లో ఒక ఓటు రెండు రాష్ట్రాలని కాకినాడలో తీర్మానం చేశారు.ఆ తీర్మానం కాకెత్తుకు పోయిందో ఏమో కానీ..తెలంగాణను మాత్ర కించపర్చింది. మోడీ రాష్ట్రానికొచ్చి పొడుగు పొడుగు మాట్లాడుతాడు.. ఈ రాష్ట్రమంటే ఆయనకు అంత పగ ఎందుకో తెల్వదు కానీ..అభివృద్ధికి తోడ్పాటును అందించటం లేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా కేంద్రం మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేసిందనీ, ఎట్టి పరిస్థితిలో తాము పెట్టబోమని తెగేసి చెప్పామన్నారు. ఉచిత పథకాలొద్దని చెప్పే బీజేపీ..కర్నాటక ఎన్నికల సమయంలో ఇంటికి అర లీటరు పాలు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయినా అక్కడి ప్రజలు తన్ని తరిమేశారని తెలిపారు.

ఎన్సీపీ అధినేత శరద్ పవార్ బీఆర్ఎస్‌ను బీజేపీకి బీ టీమ్ అన్నారనీ, సీన్ కట్ చేస్తే ఆయనే వెళ్లి బీజేపీలో జొర్రిండు అని కేసీఆర్ ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. మైనార్టీ హక్కుల కోసం కొట్లాడే ఎంఐఎంను తమ పార్టీకి బీ టీమ్ అంటున్నారనీ.. మజ్లీస్- బీఆర్ఎస్ ఇప్పుడే కాదు.. భవిష్యత్‌లో కూడా ఫ్రెండ్లీ పార్టీలుగానే ఉంటామని స్పష్టం చేశారు.

ఎస్ఎఫ్ఐ చలో అసెంబ్లీ ఉద్రిక్తం

(మొదటిపేజీ తరువాయి)

గోషామహల్, చిక్కడపల్లి, నాంపల్లి, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అర్ధరాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని ముందస్తుగా అరెస్టు చేయడాన్ని, అసెంబ్లీ దగ్గర పోలీసుల దాడిని ఖండిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మూడేండ్లుగా రూ.5,177 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిధులు బడ్జెట్‌లో 0.1 శాతం కూడా కావన్నారు. సీఎం, మంత్రి, ఎమ్మెల్యేలకు ఒక్క నెల జీతం కూడా పెండింగ్‌లో లేదు కానీ విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎందుకు పెండింగ్‌లో ఉంచారని ప్రశ్నించారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ యూనిఫామ్స్ ఇవ్వలేదనీ, ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేవనీ, లెక్చరర్స్, టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. విద్యార్థులు పంద్రాగస్టు రోజున కూడా పాత బట్టలతోనే స్కూల్‌కు వెళ్లాలా.. అని ప్రశ్నించారు. గురుకులాలు మరీ అధ్వాన్నంగా మారాయని, 1008 గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. కనీస సౌకర్యాలు లేవని, సన్నబియ్యం పెడుతున్నామని చెబుతున్నా ఆచరణలో అమలు కావడం లేదని తెలిపారు. మెస్ బిల్లులు రాక.. నాణ్యమైన భోజనం అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు హాస్టల్ విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్ ఛార్జీలు (బాలురకు రూ.62, బాలికలకు రూ.150) 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభిస్తున్నట్టు 2018లో ప్రభుత్వం చెప్పినా.. ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనీ, వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలని కోరారు. నూతన విద్యావిధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, తక్షణమే గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నేడు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపు

డిమాండ్స్ నెరవేర్చాలని, సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, అధ్యక్షులు మూర్తి, సహాయ కార్యదర్శి మిశ్రీన్, కె.ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, యార ప్రశాంత్‌పై పోలీసులు భౌతిక దాడి చేశారు. విద్యార్థులని కూడా చూడకుండా చొక్కాలు చించి బలవంతంగా లాక్కెళ్లి పోలీసు వ్యాన్‌లో ఎత్తి పడేశారు. శనివారం అర్ధరాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తల ఇండ్లకు వెళ్ళి మరీ ముందస్తు అరెస్టులు చేశారు. ఈ అక్రమ అరెస్టులను, అసెంబ్లీ దగ్గర పోలీసు దాడులను ఖండిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ప్రశాంత్, మమత, సంతోష్ రాథోడ్, బి.శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు దామెర కిరణ్, మిశ్రీన్ సుల్తాన, అశోక్‌రెడ్డి, దాసరి ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరవింద్, యార ప్రశాంత్, డి.సందీప్, రమ్య, భరత్, లెనిన్, జె.రమేష్, పాల్గొన్నారు.

'సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం'



నవతెలంగాణ - నాగోల్

సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఓ వరమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్‌లోని భాగ్యనగర్ కాలనీకి చెందిన పి.రాజేందర్‌కు సీఎం సహాయ నిధి నుండి రూ.60వేల చెక్కును మంజూరైంది. ఈ మేరకు ఆదివారం ఉప్పల శ్రీనివాస్ గుప్త.. ఆయన నివాసంలో ఆ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు.

కండ్ల కలక సోకిన వారికి ఉచిత వైద్య శిబిరాలు



నవతెలంగాణ - ధూల్ పేట్

సిటీలో కండ్ల కలక తీవ్రత ఎక్కువ అవడంతో అల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి..చికిత్స అందిస్తున్నామని కంటి శస్త్ర చికిత్స నిపుణులు ఎస్ఎం కుతుబుద్దీన్ అలీ తెలిపారు. పాతబస్తీలోని రసూల్ పురాలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అల్ ఖైర్ సొసైటీ సెక్రటరీ మునీరుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎం కుతుబుద్దీన్ అలీ మాట్లాడుతూ..బ్యాక్టీరియా, వైరస్ కారణంగా కండ్ల కలకలు వస్తున్నాయన్నారు. ఈ వైరస్‌తో ఎలాంటి ప్రమాదం లేదని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో ఇవి త్వరగా నయం అవుతాయని తెలిపారు. 150 మందికి పరీక్షలు నిర్వహించి..ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

'అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు'

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మేట్ పోలీసు స్టేషన్‌లో దావుద్ ఖాన్ గూడలో దీక్షలో పాల్గొంటున్న దళితులను..అసెంబ్లీని ముట్టడి చేస్తారని ఆదివారం మీర్‌పేట్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిని పరామర్శించిన మేయర్ మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని సర్వే నెంబర్ 2 దళితుల భూమిని దళితులకే దక్కాలని చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. తర్వాత వనస్థలిపురం ఏసీపీతో మాట్లాడి త్వరగా వారిని విడిచిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రొటోకాల్ మెంబర్ బంగారి బాబు, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో స్నేహం శాస్త్రీయమైనదే

- జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్



నవతెలంగాణ-వనస్థలిపురం

మొక్కలతో స్నేహం శాస్త్రీయమైనదే అని జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్ అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీఎన్‌రెడ్డి డివిజన్ గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీలో పలు రకాల పండ్లు, ఔషధ మొక్కలను నాటి..గార్డులను ఏర్పాటు చేశారు. తర్వాత ఆ మొక్కలకు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టి మొక్కల పట్ల స్నేహ భావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం భావన శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు స్పందిస్తాయని జేసీబోస్ శాస్త్రీయంగా నిరూపించారని తెలిపారు. మొక్కలతో స్నేహం, పలకరింపు సహేతుకమైనదేనని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చెట్లు, కొమ్మలు తీసేయాల్సి వచ్చినా..చెట్లను క్షమాపణ కోరాలని సూచించారు. వాటి స్థానంలో కొత్త మొక్కలు వేరే చోట నాటాలని మనసులో ప్రమాణం చేసుకోవాలన్నారు. లేదంటే ప్రకృతి ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. నాటిన మొక్కలకు దగ్గరగా నివాసం ఉండే రవికుమార్, తేజలు దత్తత స్వీకారం ద్వారా వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన, కాలనీ వాసులు శేఖర్, ఉదయ్, సూర్యకుమారి, రమేష్, వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు రాంబాబు, క్రిష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తా

- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధి నాగిరెడ్డి కాలనీ ఫేస్ 1 కాలనీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్ని పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి పైప్లైన్ వ్యవస్థ, రోడ్లు అభివృద్ధి పను లను దశలవారీగా పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి నగర్ ఫేస్ త్రిలోని పార్కును అభివృద్ధి చేస్తా..

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డి నగర్ ఫేస్ 3 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని కార్పొరేటర్‌ను కోరారు. పార్కు అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ



అధ్యక్షులు సాయినికేతన్, వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి భరత్ లాల్, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, సలహాదారులు సంజీవరెడ్డి, బీఎంరావు, ఆర్‌కేరెడ్డి, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అతిథి గురు మహోత్సవం



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలో సాగర్ రింగ్ రోడ్ సమీపంలోని అక్షర అంతర్జాతీయ పాఠశాలలో ఆదివారం 'అతిథి గురు మహోత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఇస్రోలో పని చేసిన విశ్రాంతి ఉద్యోగులు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలోని స్నాతు లైన వారు తల్లీదండ్రులు గురువులుగా మారారు. ప్రిన్సిపాల్ రమణి వారణాసి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

10శాతం రిజర్వేషన్ ఇచ్చిన వారికే మద్దతు

- తెలంగాణాప్రదేశ్ ఎరుకల సంఘం నాయకుల డిమాండ్





నవతెలంగాణ - హయత్ నగర్

వచ్చే ఎన్నికల్లో ఎరుకల కులానికి 10శాతం రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చిన వారికే పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని తెలంగాణాప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి కుమార్, చైర్మన్ కుతాడి శ్రీనివాస్‌లు అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్ కె గార్డెన్ లో ఆదివాసి, ఎరుకల హక్కుల సాధన కోసం ఎరుకల గర్జన 'ఛలో ఎల్బీనగర్' సభను ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నుండి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, అర్బన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న గౌడ్‌లు హాజరయ్యారు. ముందుగా చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఎరుకల హక్కుల సాధన కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎరుకల సంఘం నేతలు చేసిన తీర్మానాలు..

ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వాటా దక్కించుకోవడానికి అన్ని రాజకీయ ప్రధానమైన పార్టీలు మా ఎరుకల వర్గానికి ప్రాధాన్యతతో పాటు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. 10 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల స్థానాలను పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో కార్పొరేటర్ స్థానాలను ప్రజాప్రతినిధులు పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి వలస కూలీలుగా 30,000 మంది వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆ కుటుంబాలలో ఇల్లు లేనివారికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరారు. గిరిజన శాఖ ద్వారా ఆ కుటుంబాలకు సంక్షేమ పథకాలలో పాటు ప్రతి కుటుంబానికి రూ.లక్ష ఇచ్చే విధంగా గిరిజన బంధును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్ర పద్ధతిలో పందులు పెంచుకునే కుటుంబాలకు పెండింగ్ లో ఉన్న నిధులతో కూడిన గైడ్లైన్స్‌ని వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రధానమైన ఎరుకల సామాజిక వర్గానికి గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి విద్యను అభ్యసించే విద్యార్థులకు ప్రత్యేకంగా ఎస్ఎంఎస్ హాస్టల్స్ నిర్మించాలని కోరారు. అందులో భాగంగా ఏకలవ్య ఆత్మగౌరవ భవనానికి స్థలం కేటాయించాలన్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో ఈ దేశానికి గురు శిష్యుల అనుబంధాన్ని తెలిపిన ఏకలవ్య విగ్రహాన్నీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ నల్గొండ శ్రీను, సభా అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, చిరుమర్తి శేఖర్, బన్నాపురం రఘు, డాక్టర్ అమరేందర్, ఉప్పలయ్య చర్ల రమేష్, వనం గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంతోష్ నగర్



తెలంగాణ సిద్ధాంత కర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుడు బైగల రాము ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, బీఎన్‌రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్‌లు పాల్గొని..చంపాపేటలోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు రామ లక్ష్మణ్, పప్పులాల్, ఈశ్వర్ గుప్త, నాగభూషణ్, నారాయణ, వెంకటేష్, మహమ్మద్, సాయి తదితరులు పాల్గొన్నారు.క్లబ్..

చైతన్యపురి :



తెలంగాణ స్వాప్నికుడు, సిద్ధాంతకర్త జయశంకర్ 89వ జయంతిని ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, మంత్రి రవీందర్రావు, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, సునీత రెడ్డి, ఊర్మిళ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండ్రు శ్రీనివాస్, సిద్ధగోని వెంకటేష్, కంచర్ల శేఖర్, రామాచారి, శ్రీరాములు, జగన్, పబ్బు శ్రీను, హైమ, సాయి కుమార్, శ్యాంసుందర్, అల్లావుద్దీన్ పటేల్, పాషా, రూపేష్, శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

నాగోల్ :



నాగోల్ డివిజన్‌లోని దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ సర్వే నెంబర్ 58లో తెలంగాణ ఉద్యమ నేత జయశంకర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజు రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, నాగోల్ సీఐ వెంకటేశ్వర్లు హాజరై జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు, అనంతుల రాజిరెడ్డిలను కాలనీవాసులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, నకిరకంటి శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్, సురేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్ :



ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతిని హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సిద్ధికై తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె.సురేష్, అధ్యాపకులు డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖి, డాక్టర్ డి. వెంకటేశ్వరరావు, డాక్టర్ చింతల రాకేశ్ భవాని, డాక్టర్ జహీదా బేగం, సత్యనారాయణ, హృదయ రాజు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శశిధర్, డాక్టర్ కిరీటం ఆవేస్ మోయుద్దీన్, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ శంకర్, డాక్టర్ సునీత, రమాదేవి, డాక్టర్ మంజు, డాక్టర్ ధనరాజ్ ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నాగోల్ :



ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ ఫతుల్లాగూడ సర్వే నం.58లో నాగోల్ డివిజన్ జీహెచ్ఎంసీ మాజీ వార్డు కమిటీ సభ్యులు కేతమల్ల పెద్దులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ హాజరై జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, బాలాజీ నాయక్, కవితా చారి, అండాలు, నవీన్, నరేందర్, చంద్రశేఖర్, రాజు, రాజు యాదవ్, రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మీర్ పేట్..



ప్రొఫెసర్ కె.జయశంకర్ 89వ జయంతి సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో జయశంకర్ విగ్రహానికి ఆదివారం పలువురు నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగుల అనీల్ కుమార్ యాదవ్, సిద్దాల బీరప్ప, ఇంద్రావత్ రవి నాయక్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, రాజు, సుదర్శన్, కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి ప్రధానితోనే సాధ్యం



నవతెలంగాణ-సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ తోనే సాధ్యమని యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ.. 508 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేసిన సందర్భంగా శనివారం ఉప్పుగూడ రైల్వే స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ స్వార్థం లేని పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు. ఎప్పుడూ పేదల కోసమే పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, మొగులయ్య, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌లో కార్పొరేటర్ కళ్లెం



నవతెలంగాణ -హయత్ నగర్

హయత్‌నగర్ డివిజన్‌లోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్‌కు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో పిల్లలు మొబైల్ ఫోన్లకు అలవాటు పడి జ్ఞాపకశక్తిని కోల్పోవడం, చిన్న వయసులోనే కంటి సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్స్ ఇవ్వకుండా విద్యతో పాటు ఫిజికల్ గేమ్స్‌లో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తన వంతు సహాయంగా రెండవ నగదు బహుమతిని ప్రకటించారు. బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, శంకర్ నాయక్, సూర్య నాయక్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ప్రేమ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గా నగర్ కాలనీలో వరద నీటి సమస్యను పరిష్కరిస్తా..

శ్రీ దుర్గా నగర్ కాలనీలో వరద నీటి సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. డివిజన్‌లోని శ్రీ దుర్గా నగర్ కాలనీలో ఎగువ ప్రాంతం నుంచి భారీగా వర్షపు నీరు వస్తుందని.. దీంతో ఇళ్లల్లోకి నీరు, ఇండ్లు క్రుంగే పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.. డీఈ దామోదర్ రావుతో కాలనీలో ఆదివారం పర్యటించారు. వెంటనే నిల్వ ఉన్న వరద నీటిని తొలగించేందుకు తాత్కాలికమైన వరద నీటి కాలువను ఏర్పాటు చేశారు. దిగువ ప్రాంతానికి వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, సంక్షేమ సంఘం సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, రవి గౌడ్, సైదులు, బీరప్ప, వెంకటేష్, పుష్పలత, రజిత, సావిత్రమ్మ వనజ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతోనే మానసిక ప్రశాంతత'



నవతెలంగాణ - బడంగ్ పేట్

క్రీడలతో మనో ధైర్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్ యువ నాయకులు పి.కార్తీక్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న వాది ఏ ముస్తఫా క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ వాది ఏ ముస్తఫా, మదీనా కాలనీలో యువత వాది ఏ ముస్తఫా క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను నిర్వహించడం హర్షనీయమాన్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ రిప్రజెంటేటీవ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసఫ్ పటేల్, స్థానిక కౌన్సిలర్ ఫమీద అఫ్జల్, మజర్ అలీ, పార్టీ అధ్యక్షుడు ఇక్బాల్ బిన్ ఖలీఫా, వర్కింగ్ ప్రెసిడెంట్ హమీద్ భాయ్, జనరల్ సెక్రెటరీ సాకీర్ మీర్జా బేగ్, స్పోక్స్ పర్సన్ అబ్దుల్ రావుఫ్, బీసీ సెల్ అధ్యక్షుడు నిరంజన్ నేత, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, యూత్ అధ్యక్షులు హుస్సేన్, మైనార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, యూత్ వింగ్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఫిరోజ్, 21వార్డ్ అధ్యక్షుడు షేక్ సలీ హు బవాజీర్, సీనియర్ నాయకులు ఖాజా పాషా, యువ నాయకులు మన్సూర్ భాయ్, ఇంద్రిస్, మిథున్, సోషల్ మీడియా విభాగం అబ్బాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు పెద్ద పీట వేస్తున్న కేంద్రం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ -వనస్థలిపురం

కేంద్ర ప్రభుత్వం చేనేత వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి అన్నారు. ఆటోనగర్‌లోని ఓ గార్డెన్‌లో ఆదివారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పద్మశాలి కుటుంబీకులు, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వారానికి ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించి..వారి వృత్తిని ప్రోత్సహించాలని సూచించారు. పోచంపల్లి చీరలు మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో అమెరికా, ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్ వంటి దేశాల షోరూమ్‌లో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కేంద్రం చేనేత రంగానికి 400 కోట్లు ఎంఎస్‌సీ కింద సహకారం అందిస్తుందని చెప్పారు. నగరం నుండి వచ్చే వారంలో 1000 మందితో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా పోచంపల్లి వెళ్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయ్యాక చేనేత రంగంలో మార్పు రాలేదని, ఈ ఎన్నికల అనంతరం బీజేపీ అధికారంలోకి రాగానే చేనేత రంగంలో ఎన్నికలు నిర్వహించి.. చేనేత కార్మికులకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టాలని, ఈ పథకాల్లో కేంద్ర సహకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, పవన్, బీజేపీ నాయకులు, చేనేత సంఘ నాయకులు వనపల్లి శ్రీనివాసరావు, బొమ్మ రఘు రాము నేత, కళ్లెం రవీందర్ రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, వంగ మధుసూదన్ రెడ్డి, శేఖర్ జి, ధనుంజయ్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్, శ్రీనివాస్, యాదగిరి, వనం పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



నవతెలంగాణ-సంతోష్ నగర్

తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక అని మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధి సింగరేణి ఆఫీసర్ కాలనీ పరిధిలోని అమ్మవారి ఆలయంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఇంచార్జి సామ సుందర్ రెడ్డితో కలిసి మాజీ కార్పొరేటర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పోతరాజు వేషధారణతో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రజక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగోల్ :



హైదరాబాద్‌లోని కొత్తపేట మహంకాళీ టెంపుల్, గ్రీన్ పార్క్ కాలనీలోని ఈదమ్మ టెంపుల్‌లో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల రాహుల్ గౌడ్, ఐవీఎఫ్ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ- బడంగ్ పేట్

దాదాపు 28 ఏండ్ల తర్వాత స్నేహితుల రోజు సందర్భంగా పూర్వ విద్యార్థులు..తాము చదువుకున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలాపూర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి తీపి గుర్తులను, నెమరువేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తిమ్మని గిరీష్, నీరుడు శ్రీరాములు, బుర్ర రవికుమార్, ఎర్ర శ్రీరాములు, సిలివేరు బాలరాజ్, అనిత, ఊర్మిళ, కళ్యాణి, విజయ, ఉమేష్, ప్రేమ్ కుమార్, వెంకట్, రామచందర్, బీరప్ప, శీను, గడ్డం రవి, సుందర్, కరుణ, హేమలత, అనిత అరుంధతి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'



నవతెలంగాణ - బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవ్వారు మల్లారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ గ్రామంలో ఉన్న 24వ డివిజన్ లోని విశాఖ నగర్ ఫేస్ 2, ఆర్ వీఆర్ కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం కాలనీవాసులతో కలిసి ఆయన ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్మాస్ గూడ 24వ డివిజన్ లో మూడున్నరేండ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. ఈ డివిజన్ పరిధిలో ప్రజలకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇక్కడ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీలు, అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

స్నేహితుడికి కెమెరా అందజేసిన కుంచ వెంకటేష్



నవతెలంగాణ-శామీర్‌పేట

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా తమ తమ స్నేహితులకు బహుమతులను, గ్రీటింగ్ కార్డులను ఇచ్చిపుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అందులో భాగంగా కుంచ వెంకటేష్ శామీర్‌పేట మండలం అలియాబాద్‌కు చెందిన తన మిత్రుడు కట్ట అర్విన్ ప్రసాద్‌కు కెమెరాను అందజేశారు. కరోనా సమయంలో తన వృత్తి ఫోటోగ్రఫి వ్యాపారంలో ఆర్థికంగా వెనుకబడ్డాడు. ఇది గమనించి అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాపారంలో తన స్నేహితుడు తిరిగి అభివృద్ధి చెందాలని కోరుకుంటూ వెంకటేష్ కెమెరాను అందజేశారు.

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బేతి సుభాష్‌రెడ్డి, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌కు స్నేహితుల బ్యాండ్ కట్టి ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

-నవతెలంగాణ,కాప్రా



మృతుడి కుటుంబానికి బీఎల్ఆర్ ట్రస్టు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీకి చెందిన తోకల ఆనంద్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించాడు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు సభ్యుడు గుమ్మడి జంపాల్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు పర్వీన్, పూస రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో 62వ వారం జ్ఞానమాల



నవతెలంగాణ-కాప్రా

అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన జ్ఞాన మాల కార్యక్రమం జమ్మిగడ్డలోని బీజేఆర్ కాలనీలో ఏర్పాటు చేశారు. ఆదివారంతో అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమం 62వ వారానికి చేరింది. ఈ సందర్భంగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి హ్యూమన్ రైట్స్ సభ్యులు శ్రీని వాస్, బిజినెస్ మాన్ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీజేఆర్ కాలనీ అధ్యక్షులు రహీం, భగత్‌నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, డివిజన్ 2 ఎస్సీసెల్ అధ్యక్షులుగిరి, జ్ఞానమాల టీం సభ్యులు నరసింహ చారి, కొండల్, దయానంద్, నరేందర్ రావు, నాగేష్, రవి, కాంతారావు పంతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కాప్రా

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. ఆదివారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయం ఆవరణంలో జీనియస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో గుండారపు శ్రీనివాస్ రెడ్డి, జీనియస్ ఆస్పత్రి వైద్య బృందం, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, రంగు ప్రసాద్‌గౌడ్, నవీన్ గౌడ్, సాయి కుమార్, మల్లేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-కీసర

శ్రీరామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం కీసర మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్ హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్, మెరిట్ అవార్డ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి చింది శ్రీనివాస్ పటేల్, కోశాధికారి పోతంశెట్టి వెంకటేశ్వరరావు పటేల్, మామిండ్ల శ్రీనివాస్ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, లక్కాకుల సురేష్ పటేల్, ఏనుగు వెంకటేశ్వరరావు పటేల్, కర్ర వెంకన్న పటేల్, తదితరులు ఉన్నారు.

కులవృత్తులకు ఆర్థిక సాయం చేయాలి : రజక సంఘం



నవతెలంగాణ-ఉప్పల్

కులవృత్తులకు వెంటనే ఆర్థిక సహాయ సహకార అందించాలని రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతీఉపేంద్ర అన్నారు. ఆదివారం చిల్కానగర్‌లో రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి కమిటీ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీ కులవృత్తులకు ఇస్తానన్న లక్ష రూపాయల పథకానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలన్నారు. మూడు విడుతలుగా విడుదల చేస్తామన్న ప్రభుత్వం గడువు దాటి నెల కావస్తున్నా లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు కులవృత్తిదారులను మభ్య పెడుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలన్నారు. దరఖాస్తు పెట్టిన వృత్తిదారులకు నిధులు మంజూరు చేసి వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. లబ్దిదారుల ఎంపికలో ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా చూడాలన్నారు. లేనియెడల అన్ని కులవృత్తలను ఐక్యం చేసి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సట్టు రవి, జిల్లాసహాయ కార్యదర్శి పెద్దాపురం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు మామిడాల ఉమా, సట్ల యాదమ్మ, ఆర్ లక్ష్మి, భాగ్యలక్ష్మి, రమా, లావణ్య, మాధవి, సంధ్య తదితరులున్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే బీజేఆర్ నగర్ అభివృద్ధి



కార్పొరేటర్ పల్లపు రవి

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ హయాంలోనే బీజేఆర్ నగర్ ప్రగతి చెందుతుందని 20ఏండ్ల నాటి సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు. ఆదివారం కార్పొరేషన్‌లోని 6వ డివిజన్ బీజేఆర్ నగర్‌లో రూ.40లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలోనే డివిజన్‌లో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నాయని తెలిపారు. గతంలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు. ఆ సమస్యలన్నింటినీ పరిష్కారం చేస్తుండటంతో డివిజన్ వాసులు ఆనందంతో ఉన్నారని తెలిపారు. డివిజన్‌లోని ప్రతి కాలనీని అభివృద్ధి చేసి కార్పొరేషన్‌లోనే మాడల్ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడు ప్రశాంత్, మాజీ వార్డు సభ్యురాలు ఉపేంద్ర, మహిళా అధ్యక్షురాలు జనలక్ష్మి, కళావతి, రవీందర్ గౌడ్, దమోదరాచారి, వెంకటరెడ్డి, విష్ణు, యాదగిరిగౌడ్, స్వరూప, రామలక్ష్మి, సబేర, సతీష్ గౌడ్, నాయకోటి శ్రీను పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో వైభవంగా బోనాల ఉత్సవాలు





నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ బంగారు మైసమ్మ బోనాల వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకు న్నా రు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో బోడుప్పల్లోని ప్రధాన ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మియాదవ్, కార్పొరేటర్ తోటకూర అజయాదవ్ లు వారి కుంటుంబ సభ్యులతో పత్యేక పూజలు నిర్వహించారు. బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిగౌ డ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, చీరాల నర్సింహ. సింగిరెడ్డి పద్మా రెడ్డి, తోటకూర అజయ్ యాదవ్, బొమ్మకు కల్యాణ్ కుమార్ . కుంభంకిరణ్ కుమార్ రెడ్డి, సీసా వెంకటేశ్ గౌడ్, బుక్య సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చొరవతో మారుతున్న నిమ్స్ రూపురేఖలు

- మరింత బలోపేతం చేసి నాణ్యమైన వైద్యం అందిస్తాం
- నిమ్స్ అసోసియేషన్ ఆఫ్ అనస్థిషియా టెక్నాలజీస్ తొలి జాతీయ సదస్సులో నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప



నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిమ్స్ హాస్పిటల్ రూపురేఖలు మారుతున్నాయని హాస్పిటల్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప అన్నారు. ఆస్పత్రిని మరింత బలోపేతం చేస్తూ వేగంగా, నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆదివారం హాస్పిటల్ ఎమర్జెన్సీ బిల్డింగ్‌లో 'నిమ్స్ అసోసియేషన్ ఆఫ్ అనస్థిషియా టెక్నాలజీస్' (ఏఏటీసీఓఎన్) తొలి జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిమ్స్‌ను మరింత బలోపేతం చేసేందేకు ప్రభుత్వం రూ.కోట్ల నిధులను కేటాయిస్తుందన్నారు. ఇటీవలే 2వేల పడకల హాస్పిటల్, మతాశిశుకేంద్రం భవనాల నిర్మాణానికి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. నెలల వ్యవధిలోనే మాతాశిశు కేంద్రం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రభుత్వం కూడా వైద్య రంగాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తుందన్నారు. శస్త్ర చికిత్సలో అనస్థిషియా టెక్నీషియన్‌లు, వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వైద్యులు శస్త్రచికిత్స చేయడం ఎంత ముఖ్యమే, అతనికి నొప్పి తెలియకుండా ఉండేందుకు మత్తు వైద్యులు అంతే కీలకంగా పని చేస్తారని చెప్పారు. అనస్థీషియా డిపార్టుమెంట్‌కు చెందిన వారు ఆపరేషన్లు చేస్తున్న సమయంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. బీఎస్సీ అనస్థిసియా డిగ్రీతో పుష్కలమైన అవకాశాలు లభిస్తాయని చెప్పారు. అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న నిమ్స్ లాంటి హాస్పిటల్‌లో అనస్థీషియా కోర్సులను నేర్చుకునేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలి జాతీయ సమావేశం నిమ్స్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అనంతరం నిమ్స్‌లో అనస్థీషియా విభాగంలో సేవలందించి పదవీ విరమణ పొందిన టెక్నీషియన్‌లను సత్కరించారు. నిమ్స్ అసోసియేషన్ ఆఫ్ అనస్థీషియా టెక్నాలజీస్ డైరెక్టర్‌ను బీరప్పను సన్మానించారు. ఈ సదస్సులో నిమ్స్ హాస్పిటల్ డీన్ మణిమాల రావు, అనస్థీషియా హెచ్‌వోడీ నిర్మల, డీన్ లిజా రాజశేఖర్, తెలంగాణ పారామెడికల్ అలైడ్ హెల్త్ సైన్సెస్ సెక్రెటరీ ప్రొఫెసర్ ప్రేమ్‌కుమార్, ప్రొఫెసర్లు విజయ్‌కుమార్, పద్మజ, ఉపేందర్‌గౌడ్, గోపినాథ్, చంద్రశేఖర్, వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రతోనే మణిపూర్‌లో అత్యాచారాలు

- ప్రజా సంఘాల ఆగ్రహం
- మణిపూర్ ఘటనకు సీఎం బీరెన్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బాధ్యత వహించాలి



నవతెలంగాణ-జవహర్‌నగర్

బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజకీయ కుట్రలో భాగంగానే మణిపూర్ లో స్త్రీల నగ్న ఊరేగింపు, సామూహిక అత్యాచారాలు జరుగుతు న్నాయని వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీ నగర్‌లోని పానుగంటి బాబు కమిటీ హాలులో జంబూద్వీప రాష్ట్ర సమితి కన్వీనర్ ఎర్ర యాదగిరి, తెలంగాణ వికలాంగుల ఐక్య వేదిక అధ్యక్షుడు మబ్బుబాలు అధ్యక్షతన జరిగిన చుండూరు అమరవీరుల సంస్మరణ సభలో పలువురు వక్తలు మాట్లాడారు. మణిపూర్‌లో కుకీ గిరిజన మహిళలపై జరిగిన ఘటనలు అక్కడి బీజేపీ సీఎం బీరెన్‌సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనుసన్నులోనే జరిగాయన్నారు. చర్చిల ధ్వంసం, ఇండ్ల దహనాలు, లూటీలు, సామూహిక అత్యాచారాలను పాలకులే ప్రోత్సహించారని ఆరోపించారు. మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. 2022లో జరిగిన గుజరాత్ ముస్లిం ప్రజానీకంపై జరిపిన మారణకాండ లాగానే, నేడు మణిపూర్‌లో మోతీలను ఉసిగొల్పి అమానవీయ చర్యలకు తెరలేపారని అన్నారు. అదానీ, అంబానీ లాంటి బడా వ్యాపారులకు మణిపూర్ అటవీ సంపదలను అప్పనంగా అప్పజెప్పేందుకు మతం పేరుతో మంటలు రాజేసిన కుట్రదారులో ప్రధాని నరేంద్రమోదీ పాత్రను ఉందని ఆరోపించారు. విదేశీ పర్యాటనలో ప్రజాస్వామ్యం మా డీఎన్ఏలో ఉన్నదని గొప్పగా చెప్పిన మోడీ పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడకపోవడం సిగ్గుచేట్టన్నారు. సీఎం బీరెన్ సింగ్ భర్తరఫ్ చేయాలన్నారు. కేంద్ర హోంమంత్రితో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీజేపీ మతోన్మాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా వివిధ రాజకీయ పార్టీలకు, ప్రజాసంఘాలకు, ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు. అనంతరం మణిపూర్, చుండూర్ మరవీరు లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ఆర్.ఐ. రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం, కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి కొలిమి ప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చీరాల జంగయ్య, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సీపీఐ(ఎంఎల్)బహుజన ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర కార్యదర్శి రాము, సీపీఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, సీపీఐ(ఎం) జవహర్‌నగర్ కార్యదర్శి శివన్నారాయణ, తదితరులున్నారు.

గద్దర్‌కు నివాళి

తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో ఆదివారం మృతి చెందిన ప్రజా గాయకుడు గద్దర్‌కు సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నెరవేరుస్తున్న కేసీఆర్



- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను సీఎం కేసీఆర్ నెరవేరుస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ జయంతిని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జయశంకర్ కలను సీఎం కేసీఆర్ నెరవేరుస్తున్నారని చెప్పారు. ఆయన తామందరికీ ఆదర్శప్రాయులని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా, వ్యవసాయ విశ్వవిద్యాలయాని కి జయశంకర్ పేరు పెట్టుకొని గౌరవించుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, డాక్టర్ బి.వి చారి, లక్ష్మీనారాయణ, మధు, ముత్యాల నరసింహ, లింగానాయక్, నరేందర్ నాయక్, రాజు నాయక్ , శ్రీధర్, జేసీబీరాజు, చందు, నరసింహ గౌడ్, సాయిరాం, నాని, తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో..

చర్లపల్లిలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమావేసి నివాళులర్పించారు. ఆయన వెంట కార్పొరేటర్ పన్నాల దేవెందర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ దప్పుగిరి, ఏఎస్‌రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కాప్రా సర్కిల్ మైనార్టీసెల్ ప్రెసిడెంట్ ఎండీ. బాజీబాషా, నాయకులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ హౌసింగ్‌బోర్డులో రాగిడి లక్ష్మారెడ్డి పర్యటన



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆదివారం పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఖాజాబీ అనే వృద్ధు రాలు తన ఇంట్లోకి వర్షపు నీరు వస్తుండడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నానని రాగిడి లక్ష్మారెడ్డికి తెలిపింది. వెంటనే స్పందించిన ఆయన ఇంటి పైకప్పుకు తన సొంత నిధులతో రేకులను చేయించారు. ఖాజాబీ లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట హౌసింగ్ బోర్డు డివిజన్ కంటెస్టెడ్ కార్పొరే టర్ పొలిపాక అంజయ్య, పలకల నరసింహారెడ్డి, లాజర్, ఎన్టీఆర్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుచారి, ఎండీ రిజ్వాన్, మల్లికార్జున్, జెర్రిపోతుల శ్రీనివాస్, రాజు, అంజ య్య, భాస్కర్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనార్టీస్ వైస్ చైర్మెన్ జహీరుద్దీన్, దిలీప్ శంకర్, కరాటే రాఘవ, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మెన్ రాజు, పవన్ యాదవ్, అమీర్, సన్నీగౌడ్, పవన్ పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్ చిరస్మణీయులు : సీఎండీ జి.రఘుమారెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆచార్య జయశంకర్ చిరస్మణీయులు అని టీఎస్-ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి అన్నారు. రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతి వేడుకలు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవరం రఘుమారెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడు తూ ప్రత్యేక రాష్ట్ర భావజాల వ్యాప్తి కొసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్ అన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జి.పర్వతం, సీహెచ్ మదన్ మోహన్ రావు, ఎస్.స్వామిరెడ్డి, జి.గోపాల్, సీజీఎంలు నందకుమార్, కష్టయ్య, సీవీఓ శ్యాంబాబు, జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్‌రావు, ఇతర అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.

కోర్టు భవనానికి నిధులు కేటాయించాలని వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ కోర్టు నూతన భవనానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ కవితకు న్యాయవాదులు ఆదివారం వినతి పత్రం అందజేశారు.మేడ్చల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలకుర్తి పవన్ కుమార్, సభ్యులు మేడ్చల్ కోర్టు నూతన భవనం ఏర్పాటుకు నిధులు కేటాయించాలని విన్నవించారు. అనంతరం కోర్టు జడ్జీలు బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు అమ్మవారికి తొట్టెల సమర్పించారు.ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి విజయ్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రావు, సభ్యులు, ఆఫ్సర్, శోభారాణి, దుందిగళ్ల మహేందర్,ఫాతిమా, శేఖర్,వెంకటేష్, సీనియర్ న్యాయవాదులు బర్మ చక్రపాని, జైపాల్ రెడ్డి, వెంకటేష్, రవీందర్ రెడ్డి, వేణురాజ్ యాదవ్, శివకుమార్, కృష్ణమర్రి నారాయణ రెడ్డి, పికెట్ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

కీసర రెడ్డి సంఘం అధ్యక్షుడిగా.. నల్ల మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-కీసర

కీసర రెడ్డి సంఘం అధ్యక్షుడుగా నల్ల మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రెడ్డి సంఘం ఆవిర్భావ పెద్దలు పీఏసీఎస్ చైర్మెన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ జలాలుపురం సత్తిరెడ్డి, రెడ్డి సంఘం భవన భూదాత గుర్రం మాల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు కందాడి సత్తిరెడ్డిల ఆధ్వర్యంలో కీసర మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్‌లో రెడ్డి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నల్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..రెడ్డి సంఘం బలోపేతం కోసం నావంతు శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. రెడ్డి కుటుంబాలలో పేద ప్రజలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాల అమలుకు కృషి చేస్తానన్నారు. కీసర గుట్ట రెడ్డి సంఘం భవన సముదాయం నిర్మాణం కోసం నూతన కమిటీని ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కమిటీతో ప్రతి సంవత్సరం కీసరగుట్ట మహాశివరాత్రి రోజు వచ్చే భక్తులకు అన్నదాన కమిటీని ఏర్పాటు చేస్తానని తెలిపారు. సంఘం బలోపేతం కోసం రెడ్డి కుటుంబాలకు నూతన సభ్యత్వం అందజేసి వారి ఆర్థిక పరిపుష్టికి నెలవారీగా నిర్వహించే చిట్టీని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మెన్ గుర్రం లక్ష్మారెడ్డి, రామిడి విజయ్‌రెడ్డి, రామిడి(సోమరం) సుధాకర్ రెడ్డి, పన్నాల బాల్ రెడ్డి,బండారు శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృత్యువాత

నవతెలంగాణ-మేడ్చల్

విద్యుత్ షాక్‌తో ఆవు మృత్యువాతపడిన ఘటన మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్‌లో ఆదివారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. డబిల్‌పూర్ గ్రామానికి చెందిన రైతు ఈటబోయిన వీరేష్ యాదవ్‌కు చెందిన ఆవు గ్రామంలోని పొలాల్లో గడ్డి మెస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. పాడిఆవు విలువ సుమారు ఒక లక్ష 50వేలు రూపాయల ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం తరపున ఆదుకోవాలని రైతు కోరారు.



అన్ని డివిజన్‌లలో సమానంగా అభివృద్ధి

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో సమానంగా అభివృద్ధి చేస్తున్నానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ భాను ఎంక్లేవ్‌లో రూ. 29 లక్షల 50 వేలతో నూతనంగా చేపట్టబోయే యుజీడీ పనులను ఆదివారం ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీలు ,బస్తీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల ను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులలో నాణ్యత ప్రమాణా లు పాటిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులో కి తీసుకుని వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి , చెన్న రేడీ ,రమేష్ , కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉద్యమ గానం మూగబోయింది

- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి



తెలంగాణా ఉద్యమంలో తన గళంతో ప్రజలను చైతన్యం చేసి పోరాటాలవైపు నడిపించిన గద్దర్ గళం మూగపోయిందని, మేడ్చల్-మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీదర్ అన్నారు. ప్రజాగాయకుడు గద్దర్ మృతి సాహితి లోకానికి తీరని లోటు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన తన పాటలతో ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిలించారు. ఆదివారం అమీర్‌పేట్‌లోని అపోలో హాస్పిటల్‌లో గుండెపోటుతో గద్దర్ మరణించడం చాలా బాధాకరం అన్నారు. గద్దర్ మరణ వార్త విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్ దగ్గరికి వెళ్లి వారి పార్తివ దేహానికి శ్రద్ధంజలి గటించారు.

ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఐటీ, పురపాలక శాఖమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మెన్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్/కుత్బుల్లాపూర్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ హాల్‌లో పురపాలక శాఖ మంత్రి వర్యులు కేటీఆర్‌తో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ,ఘనంగా నివాళులు అర్పించారు.

మల్కాజిగిరి: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి



చౌరస్తాలో మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లుఅర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రామూయాదవ్, మేకల రామూయాదవ్, సత్యమూర్తి, సత్తయ్య, పి.వి.సత్యనారాయణ, ఉపేందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్‌నగర్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఏకలవ్య నగర్‌లో కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రామూయాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో తెలంగాణ రాష్ట్రం ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్పకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ అధ్యక్షులు తోట బిక్షపతి, 33వ వార్డు డివిజన్ అధ్యక్షులు అరిగే ముత్యాలు, ఎన్ఎంసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సీహెచ్ వెంకటేష్, ఎన్ఎంసీ మహిళ నాయకురాలు నర్మదా, 32 వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు స్వర్ణకుమారి, ఆర్‌జీకె మసీదు అధ్యక్షులు ఖలీల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌ని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర అభివృ



ద్ధిలో భాగస్వాములు కావాలని జేఎన్టీయూ హెచ్ విశ్వ విద్యాలయ ఉప కులపతి కట్టా నర్సింహారెడ్డి అన్నారు. కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జేఎన్టీయూహెచ్ విశ్వ విద్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ వాదానికి, రాష్ట్ర ఏర్పాటుకు చేసిన కృషిని గుర్తు చేస్తూ కాకతీయ విశ్వ విద్యాలయంలో పని చేస్తున్నప్పుడు తాను విద్యార్థిగా ఉండేవాడన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, వివిధ శాఖల డైరెక్టర్లు , కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ అంజయ్య నగర్‌లోని జయశంకర్ చౌరస్తాలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి సందర్భంగా, విగ్రహ దాత బి.నర్సింగ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు, ఆచార్య ప్రొ. జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి, మలి దశ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అన్నారు. బాల్యం నుంచి తెలంగాణ స్వరాష్ట్రం కొరకు పాటు పడుతూ వచ్చిన జయశంకర్ ఆశించిన ఆశయాల దిశగా తెలంగాణ అడుగులు వే



యాలన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు గోపిసెట్టి రఘువెందర్, ఓబీసీ సెల్ అధ్యక్షులు తూంవేణు, డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మల్లేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, నాయకులు పండిత్ రావు, బింగి రాములు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: తెలంగాణా సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 89 వ జయంతి సందర్భంగా,ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎల్లమ్మబండలో గల జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అ



ర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కేసీఆర్ కి మార్గదర్శిగా సలహాదారుగా వెన్నంటే నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు మన అందరికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, ఖైసర్, రాములుగౌడ్, సాయిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం టీజేఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ దయాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడా రు. నిరంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్రానికి సేవ చేసిన సేవలు చిరస్మరణీయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. ఆదివారం ఆయన ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటగడ్డ శ్రీనివాస్, కోశాధికారి పోలేపల్లి శేషారెడ్డి,



నాయకులు విట్టల్ గౌడ్, సత్యరాజు, సతీష్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్వరాష్ట్ర సాధనకోసం అలుపెరుగని సేవ చేశారని, ఆయన సేవలను తెలంగాణ ప్రజానీకం ఎన్నటికి మరువలేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణ్ చౌదరి అన్నారు. మూసాపెట్ అంజనేయనగర్ కాలనీ చౌరస్తాలో, బాసేటి నర్సింగ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేశారని, ఉద్యమకారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఢిల్లీకి తెలంగాణ సెగ తగిలేలా చేశారని, నేడు స్వరాష్ట్ర కల సాకారం అయిందంటే అది జయశంకర్ సిద్ధాంత ఫలితమే నని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, నరసింహారావు, సాల్మన్ రాజు, బింగి రాములు, రామరం లక్ష్మణ్, ఏజాజ్ పాల్గొన్నారు.





ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జీహెచ్ఎంసీ ఎంటమాలజీ అధికారులు సూచించారు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారము ఉదయము 10 గంటల 10 నిమిషాలకు నిర్వహించే దోమల నివారణ వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఆదివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో నందా నగర్ లో నిర్వహించారు. వర్షాకాలం లో సీజనల్ ,అంటూ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నందా నగర్ అధ్యక్షులు బి. కార్తీక్ గౌడ్ , కమిటీ మెంబెర్స్, కుత్బుల్లాపూర్ సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ బి.ఉమరాణి , ఎంటమాలజి సూపర్వైజర్. ఎండీ. అబ్దుల్ రజాక్ , ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ బౌరంపేట్ వాసులు కొమ్ము పెంటయ్య మనవడి ప్రథమ పుట్టిన రోజు వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై చిన్నారి(బాబు) ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ



నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కె .పి వివేకానంద్‌ని తన నివాస కార్యాలయంలో కలిసి , పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్/కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ నేత దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను ఆదివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కలిశారు. పలు సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.



నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివి ధ పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నాడు మేడ్చల్-మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక దివాలకోరు విధానాలకు విసిగిపోయిన జనం కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. చేరినవారు కన్నెమల్ల నాగరాజ్, బి.సురేష్ కుమార్ సింగ్, ఎం.మల్లాద్రి, బి.బాలరాజు యాదవ్, డి.మురళి, బొజ్జ రవి, కటికల సుశీల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ జి.డి శ్రీనివాస్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి డివిజన్ వాసగోని శ్రీనివాస్ గౌడ్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, సామాజి శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లోనీ రాజీవ్ గాంధీ నగర్, సప్దర్ నగర్ నుండి భారీ ఎత్తున ముస్లిం సోదర సోదరీమణులు స్వచ్ఛందంగా, అల్లాపూర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షఫీయుద్దీన్ ఆధ్వర్యంల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గొట్టిముక్కల వెంగళ రావు వారందరికీ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్



పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ షఫీయుద్దీన్ ఆస్మా బేగం, సంగీత, ఖాజా బేగం, పర్వీన్ సన బేగం, షైక్ ఇస్మాన్, సుల్తాన్, హైదర్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125,128,130 డివిజన్‌లో నిజాంపేట్ మున్సిపల్ ఆర్జికె వాసులు కేంద్ర రాష్ట్ర వైఫల్యాల పై నిరంతరం



పోరాటం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై శ్యామ్ మిత్ర బృందం లెలిన్ నగర్ మాజీ వార్డ్ మెంబెర్ దేవు శ్రీనివాస్ రావు మిత్రబృందం, సందీప్ మిత్రుబృందం నాగభూషణమ్ మిత్రుబృందంతో నియో జకవర్గ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో హ న్మంత్ రెడ్డి మట్లడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కాయం అని తెలియజేసారు. సీనియర్ నాయకులు డా. అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పండరి రావు, శ్రీధర్ రెడ్డి, సంగం వీరేష్ గుప్త, రాంచందర్, గురువా రెడ్డి, నారాయణ ఖలీమ్ యువ నాయకులు నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఎన్నో ఏండ్ల నిరీక్షణ, ప్రజల ఆకాంక్ష మల్కాజిగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో ఇక్కడి ప్రజల కోరిక తీరిందని పలువురు అన్నారు. అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా దేశంలో 508 స్టేషన్ల ఆధునీకరణకు కేంద్ర మంత్రి నరేంద్ర మోడీ మల్కాజిగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధికి 26.7 కోట్ల రూపాయలను కేటాయించారు. ఆదివారం మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా ఇక్కడి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నిరీక్షణ తర్వాత మల్కాజిగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతుందని దీనివలన మల్కాజిగిరి ప్రజలకు ఎంతో సౌలభ్యం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సునీత రామూయాదవ్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజలకు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత లభిస్తుందని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం



డివిజన్ పరిధి దేవేందర్ నగర్‌లో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి (ఒడిబియ్యం) అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ, మురళి కృష్ణ ,రమేష్ ,విటల్, మచ్చేందర్, దేవేందర్, జ్యోతి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగద్గిరిగుట్ట

130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని, సుభాష్ నగర్ ఫేస్-1లో, అపార్ట్మెంట్ పక్కన నిర్మిస్తున్న నూతన భవనం కారణ ంగా, అపార్ట్‌మెంట్ ప్రహరీ గోడ కూలి పోయింది. నష్టపరిహారం చెల్లించ మని అపార్ట్‌మెంట్ వాసులు నూతన భవన నిర్మాణదారుని



కోరగా, అతను నిరాకరించడంతో, అపార్ట్ మెంట్ వాసులు రంగా రెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని ఆశ్రయించారు. వెంటనే స్పందించి ప్రతాప్ ప్రహరీ గోడను నిర్మించి ఇవ్వమని, నూతన భవన నిర్మాణదారునికి తెలుపారు. అతను వాసులకు ప్రహరీ గోడను వెంటనే నిర్మింపచేసినాడు. దీంతో అపార్ట్‌మెంట్ వాసుల కష్టా లను పరిష్కరించినందుకు కృతజ్ఞతతో కె.యం ప్రతాప్‌కి కృతజ్ఞతలను తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ, సభ్యులు రమణారెడ్డి, బాలరాజ్, మల్లారెడ్డి, అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రియురాలిని లారీ కిందకు నెట్టేసిన ప్రియుడు

- ఘటనా స్థలంలో ప్రియురాలు మృతి

నవతెలంగాణ-దుండిగల్



ప్రేమించిన యువతి పదే పదే పెళ్లి చేసుకోమంటుందని ప్రియుడు ఎలాగైనా ఆ మెను అంతమొందించాలనుకున్నాడు. రోడ్డుపై ఇద్దరు మాట్లాడుకుంటూ వెళ్తున్నా సమయంలో అదే రోడ్డులో వస్తున్న లారీ కిందకు తోసి వేయడంతో ఆ యువతి అక్కడికక్కడే మృతి చెందింది. యువకుడు తిరుపతి పరారైయాడు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లాకి చెందింది ప్రమీల(21) దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో నివాస ఉంటుంది. బాచుపల్లిలోని ప్రెస్టేజ్ షోరూంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న క్రమంలో కొండాపూర్‌కు చెందిన తిరుపతిని ప్రేమించింది. తిరుపతి వృత్తి రీత్యా కార్ డ్రైవర్, వీరిద్దరూ5 నెలలుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకోమని వెంట పడుతుండటంతో తిరుపతి ఆమెను లారీ కిందకు తోసేసాడు. అటుగా వెళ్తున్నా వారు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకోని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు బాచుపల్లి సీఐ. సుమన్ కుమార్ తెలిపారు.

బోనాల పూజల్లో పాల్గొన్న మేయర్



ఇందిరా నగర్ పోచమ్మ అలయంలో..

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ఇందిరా నగర్ నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంలో ప్రజలు ఆలయంలో , బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో ఆదివారం బోనాల పండుగ బస్తీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఎన్ఎంసీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డితో 20వ డివిజన్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ ,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీంతో కలిసి పోచమ్మ తల్లి దేవాలయంలోలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, 20వ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, జనరల్ సెక్రెటరీ లాలా, మాజీ వార్డ్ సభ్యులు మహేందర్, నాయకులు కృష్ణ, పరమేష్ , బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ నగర్‌లో నల్ల పోచమ్మ అలయంలో...

ఫతేనగర్ 11కేవీ విద్యుత్ మరమ్మతు పనులు

- రూ.2 లక్షల సొంత నిధులు
- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీపురంలో ఎన్నో ఏండ్లుగా స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న 11కేవీ విద్యుత్ వైర్లు కొద్దిపాటి వర్షానికే కరెంట్ షాక్ కొడుతుందన్న భయంతో జీవనం సాగిస్తున్న దాదాపు తొంభై గృహాల నివాసితులు స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌ను ఆశ్రయించారు. దీంతో విద్యుత్ వైర్లను తొలగించాలని స్థానికుల అభ్యర్థనకు వెంటనే స్పందించిన కార్పొరేటర్ కరెంటు వైర్లను పరిశీలించారు. ఈ మేరకు పనుల నిమిత్తం తన సొంత నిధులు రూ.2 లక్షల చెక్కును స్థానిక నాయకుడు జహంగీర్‌కు అందజేసి పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పదవిని చేపట్టిన స్థానిక ప్రజాప్రతినిధిగా సొంతలాభం మినహా, ప్రజా ప్రయోజనాల కొరకే అనుదినం శ్రమిస్తున్నట్టు కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇమాన్, జగన్ గౌడ్, సలీమ్ ఖాన్, అన్వర్ భాయ్, షౌకత్ భాయ్, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



విద్యార్థులు విద్యాభ్యాసం నుండే శ్రద్ధగా చదువుకుని, ఉన్నత చదువులు వారి భవిష్యత్తు బంగారుమయ మవుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం నాడు కూకట్‌పల్లి ఎస్‌కెఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఆలివ్ మిఠాయి అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలివ్ మిఠాయి యజమాని దొర రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి, బాలానగర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు 2023 విద్యా సంవత్సరంలో10/10 సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు చొప్పున అలాగే స్కూలు టాపర్గా నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఇచ్చారు. ఇందులో భాగంగా కార్తీక (జెడ్‌పీహెచ్ఎస్ బబ్బుగుడ) లక్ష



రూపాయలు, దినేష్ (జెడ్‌పీహెచ్ఎస్ షంషీగూడ) లక్ష రూపాయలు మరో 17 మంది విద్యార్థిని విద్యార్థులకు పది వేల రూపాయలు చొప్పున చెక్కులను ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతోపాటు, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను నూతన భవనాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా కూకట్పల్లిలోని దాదాపు 1000 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను సేకరించి, ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ కుమారి, ఎంఈఓ.ఆంజనేయులు, ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబిహా గౌసుద్దీన్, పగుడాల బాబురావు తూము శ్రావణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

9,10 న జరిగే మహపడావ్‌ను జయప్రదం చేయండి



- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఇచ్చిన మహపడావ్ పిలుపులో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో జయప్రదం చేయాలని ఆదివారం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ కార్యకర్తలను ఉదేశించి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం వచ్చాక నరేంద్రమోదీ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడిన ఉపాధిహామీ నిధులు తగ్గించి, ప్రభుత్వ సంస్థలను అమ్మేసి, ఉన్న ధరలను తగ్గించకుండా పెంచుకుంటూపోతూ, మత విద్వేషం పెంచుతు, ప్రజల మధ్య కొట్లాటలు పెంచి పేద ప్రజలను ఇబ్బందికి గురిచేస్తూ, మోడీ చేస్తున్న ప్రజావ్యతిరేకత విధానాలను ఎండగట్టుతూ, అబద్ధం ప్రచారలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాము, ఏఐటీయూసీ నాయకులు సుంకిరెడ్డి,షేకర్, కనకయ్య, భీమేశ్, శ్రీనివాస్ ,చంద్రకాంత్, అశోకరెడ్డితదితరులు పాల్గొన్నారు.

కేర్ ఆండ్ క్యూర్ హాస్పిటల్‌లో మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ -కూకట్‌పల్లి



కేర్ అండ్ క్యూర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారు, ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ చౌరస్తాలో, ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి, ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.పి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిరవహిస్తున్న వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్యుల సలహాలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, జాన్, షౌకత్ అలీ మున్నా, సిఎచ్ భాస్కర్, అగ్రవాసు, మహేష్, రాములుగౌడ్, వాలి నాగేశ్వరరావు, జనయ్య పాల్గొన్నారు.

స్టైలిష్ సూత్ర ఎగ్జిబిషన్ షురూ



నవ తెలంగాణ - బంజారా హిల్స్...

ఆదివారం బంజారాహిల్స్ లోని కార్యాలయంలో బ్రోచర్ని ప్రముఖ బుల్లితెర నటీమణులు మోడల్స్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ నెల 15,నుంచి 16,17 వరకు నవోటల్లో జరిగే ఈ ప్రదర్శనను నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని చేనేత వృత్తికారులకు చేయూతనివ్వాలని కోరారు. ప్రస్తుత జీవనశైలికి అనుగుణంగా రూపొందించిన దేశంలోని 18 రాష్ట్రాల చేనేతి వస్త్రాలు,ఇతర వస్తువులు 80 స్టాళ్లలో ప్రదర్శించబడతాయని తెలిపారు.

గద్దర్ మృతిపై మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి సంతాపం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సంతాపం తెలిపారు. ఈ మేరకు అదివారం ఆయ న ఒక ప్రకటన విడుదల చేశారు. గద్దర్ జీవితం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతర పోరా టం.. అన్యాయానికి, అణిచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడానికి తన విప్లవ గీతాలతో ప్రజలను చైతన్యవంతం చేశారని మెట్రో ఎండీ గుర్తుచేశారు. గద్దర్ మృతి చాలా బాధాకరం అని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా'..బండెనక బండిగట్టి' 'భద్రం కోడుకో' వంటి పాటలు మొదలైనవి తెలుగు రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణ విప్లవ సాహిత్యం, చరిత్రలో చాలా కాలంపాటు గుర్తుండిపోతాయని తెలిపారు. స్ఫూర్తిదాయకమైన పాటలను తక్షణమే వినిపించే అతని సరళమైన, మట్టి శైలి నుంచి.. తాను తెలుగులో థీమ్ ఆధారిత కవిత్వం, పాటలుఎలా రాయాలో చాలా నేర్చుకున్నానని ఆయన గుర్తు చేసుకున్నారు.

విదేశీ విద్యకు భరోసా ఇవ్వాలి

● ప్రొఫెసర్ లింబాద్రి



నవతెలంగాణ-బంజారాహిల్స్

సీజీఆర్ అంచనా ప్రకారం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అత్యధికంగా విద్యలో 30 శాతం అభివృద్ధి చెందిందని రాష్ట్ర హైయ్యార్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ప్రొఫెసర్ డాక్టర్ లింబద్రీ తెలిపారు. ఆదివారం మోక్ష గుండం విశ్వేవరయ్య భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎవరెస్ట్ గ్లోబల్ కన్సల్టెన్సీ సర్వీస్ వ్యవస్థాపకులు గోవిందు, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్, సీఆర్ఎఫ్‌డీఐ బిల్లా ఉదయ్ భాస్కర్ (ఐపీఎస్), హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మెన్ డాక్టర్ లింబద్రి, మహాత్మా గాంధీ యునివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డిలతో కలిసి లోగో బ్రోచర్‌ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో అత్యుత్తమ నాణ్యమైన విద్య అందించడానికి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పాఠ్య పుస్తకాల పఠనం ఎంతో అవసరమని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలు రాష్ట్రంలో అత్యధికంగా విద్యలో రాణిస్తున్నరాని దానికోసమే డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావుపులే, స్వామి వివేకానంద,విదేశీ విద్య నిధి 20 లక్షలు ప్రభుత్వం అందిస్తున్నరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్,తెలంగాణా హై కోర్టు న్యాయవాదుల అధ్యక్షులు పల్ల నగేష్,ప్రొఫెసర్ రామకృష్ణ,హరి కోట్ల రవి,దక్షిణ మూర్తి,స్టాన్లీ కృష్ణ రావు,నిమ్స్ వైద్యులు సోషల్ సర్వీస్ నిర్మల, ఖాసిం,విద్య సాగర్ పాల్గొన్నారు.

ఎస్ఎమ్ఏ రోగుల జీవితాలను మెరుగుపరుద్దాం

● స్పైనల్ మస్కులర్ అట్రోఫీపై అవగాహన వాక్‌లో పలువురు ప్రముఖులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్ఎమ్ఏ రోగుల జీవితాలను మెరుగుపరుద్దాం అని పలువురు ప్రముఖులు అన్నారు. స్పైనల్ మస్కులర్ అట్రోఫీపై అవగాహన పెంచడానికి అంకితమైన ప్రముఖ ఎన్జీఓ క్యూర్ ఎస్ఎమ్ఏ ఇండియా అదివారం నెక్లెస్ రోడ్డులో "రన్/రైడ్ ఫర్ ఎస్ఎమ్ఏ" అవగాహనా కార్యక్రమం నిర్వహించింది. ఉదయం 6.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్ఏ యోధుల తల్లిదండ్రులు, వయోజన ఎస్ఎమ్ఏ రోగులు, అనేక మంది ఈ అరుదైన వ్యాధిపై వెలుగునిచ్చేందుకు అవగాహన నిర్వహించారు. హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ జితేందర్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ భీరప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాల్గొన్నవారు సైకిల్ తొక్కారు. 5కె, 10కె పరుగెత్తారు, జలవిహార్‌లో ముగించే ముందు పీపుల్స్ ప్లాజా, పీవీ జ్ఞాన్ భూమి వంటి ప్రసిద్ధ ల్యాండ్‌మార్క్‌లను దాటారు. వెన్నెముక కండరాల క్షీణత వంటి అరుదైన పరిస్థితులను పరిష్కరించడంలో ఫార్మాస్యూ టికల్ కంపెనీలు సహకరించాలని, బాధ్యత వహించాలని డాక్టర్ జితేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ఎమ్ఏ రోగుల జీవితాలను మెరుగుపర్చడానికి తన వ్యక్తిగత నిబద్ధతను ప్రతిజ్ఞ చేశారు. వారు సంతృప్తికరమైన జీవితాలను గడపడానికి సమాన అవకాశాలను కలిగి ఉన్నారని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మెన్ వాసుదేవ్‌రెడ్డి, డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఇంటెన్సివ్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్, చీఫ్ మేజర్ జనరల్ డాక్టర్ ఏవీకే మోహన్ (రిటైర్డ్), డాక్టర్ రమేష్ కోనంకి, రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్స్ న్యూరాలజిస్టులు డాక్టర్ లోకేష్ లింగప్ప, అనుప్ పాండా, క్యూర్ ఎస్ఎమ్ఏ ఇండియా ఫైనాన్స్ అండ్ కంప్లయన్స్ డైరెక్టర్ మౌమితా ఘోష్, కో-ఫౌండర్, ట్రస్టీ, సీఎస్ఎఫ్ ఫ్యామిలీ సపోర్ట్ అండ్ ఈవెంట్స్ డైరెక్టర్ దేబాశిష్ ఘోష్, కో-ఫౌండర్, ట్రస్టీ, సీఎస్ఎఫ్ఐ స్ట్రాటజిక్ ప్లానింగ్ డైరెక్టర్, చలనచిత్ర దర్శకుడు శైలేష్ కొలను, తదితరులు పాల్గొన్నారు.

కాంటినెంటల్ ఆస్పత్రిలో ఉచిత ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్‌బీఐ రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఆదివారం గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్‌లో నివారణ ఆరోగ్యం, వ్యాధి స్క్రీనింగ్‌ను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ వైద్య పరీక్షలు చేశారు. పరీక్షలు, పరిశోధనలు, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్స్, బీపీ చెక్, 2డీ-ఎకో, బోన్ డెన్సిటీ, పల్మనరీ ఫంక్షన్ టెస్టులు, కంటి, దంత తనిఖీలు చేశారు. ఎండోక్రినాలజీ, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పల్మోనాలజీ, న్యూరాలజీ, ఇంటర్నల్ మెడిసిన్, ఫిజియోథెరపీ వంటి వివిధ కీలక స్పెషాలిటీలకు చెందిన వైద్యులు నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. కాంటినెంటల్ హాస్పిటల్ ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ గురు ఎన్‌రెడ్డి రిటైర్డ్ బ్యాంకర్ల సేవలను కొనియాడారు. బ్యాంకర్లు, వైద్యుల సారూప్యతను సమాజ అవసరాలకు సంరక్షకులుగా చిత్రీకరించారు. కాంటినెంటల్ హాస్పిటల్ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడానికి, దేశంలో పెరుగుతున్న జీవిత కాలంతో దీర్ఘకాలిక వ్యాధుల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో ఆయన వివరించారు. 500 మంది రిటైర్డ్ ఎస్బీఐ అధికారులు, వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు చేశారు. ఈ అద్భుతమైన చొరవ కోసం కాంటినెంటల్ హాస్పిటల్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ ప్రసాద్, మాజీ సీఎంఐఆర్ ఎస్బీఐ కేఆర్ఎస్ శ్యామ్, డిప్యూటీ మేనేజర్, తదితర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మూడు దశల్లో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్-5.0



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్-5.0 ఈ నెల నుంచి అక్టోబర్ మధ్య మూడు దశల్లో జిల్లాలో నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీని వాస్ తెలిపారు. మొదటి దశ ఈ నెల 7-12 వరకు, రెండో దశ సెప్టెంబర్ 11-16 వరకు ఉంటుందని తెలిపారు. మూడో దశ అక్టోబర్ 14వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,509 మంది పిల్లలు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాల్సి ఉందని తెలిపారు. ఇంతకు ముందు టీకాలు వేయించుకోని వారు ఇప్పుడు తప్పకుండా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర కీలకం అని, వారి సమన్వయంతో మిషన్ ఇంద్రదనుష్ టీకా లక్ష్యం 100 శాతం సాధించవచ్చు అని తెలిపారు.

కాలనీలో హరితహారం



నవతెలంగాణ-కంటోన్మెంట్

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ ఆదివారం కాలనీవాసులతో కలిసి కాలనీలో హరితహారం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ చెట్లను, మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలను చెట్లను భారీగా నాటాలని, ప్రతి ఒక్కరూ ఈ వర్షాకాలంలో ఇంటింటికి ఒక చెట్టును నాటాలని సూచించారు. అనంతరం చెట్లు ఈ పచ్చదనం ఆవశ్యకతను కాలనీ వాసులకులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కె.జగదీశ్వర్, హర్ష వర్ధన్ రెడ్డి, వి.నర్సింహారావు, ఎ.ప్రభాకర్, ప్రవీణ్ గుప్తా, హేమ, అడ్డగట్ట రాజు, చంద్ర శేఖర్, అనిల్ షా, సంతోష్ శ్రీమల పాల్గొన్నారు.

మారం జగదీశ్వర్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్, కోఠి డీఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షుడు ఎం ప్రభాకర్, కార్యదర్శి హరి, కోశాధికారి క్రాంతి కిరణ్, చక్రదర్ నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గజమాలతో సన్మానించారు.

గద్దర్ మరణం తీరని లోటు

● మర్రి రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలియాస్ గుమ్మడి విఠల్ మరణం తీరని లోటు అని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన పాటతో ప్రజలను చైతన్యం చేసిన గద్దర్ జనం గుండెల్లో చిరకాలం జీవించే ఉంటాడన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

ఆలయాల్లో డాక్టర్ రవీందర్‌గౌడ్ పూజలు



నవతెలంగాణ-బేగంపేట

సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డా.రవీందర్‌గౌడ్ బన్సిలాల్‌పేట్ న్యూబోయి గూడలోని ముత్యాలమ్మ, పలు ఆలయాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు డాక్టర్ రవీందర్ గౌడ్‌కి ఘనస్వాగతం పలికి బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధు, గోపి, వేణు, ప్రవీణ్, సుమన్, పవన్ మాధవన్, వై.సురేష్, నారాయణ, తదితర స్థానికులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం నిమ్స్ హాస్పిటల్‌లో నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలోని మెయిన్ బిల్డింగ్ కౌంటర్ వద్ద ఆయన జయశంకర్ చిత్రపటానికి నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప పుష్పాంజలి ఘటించారు. జయశంకర్ ఆశించినట్టుగా స్వయంపాలనలో తెలంగాణ ఎంతో అభివద్ధి చెంది వైద్య రంగంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. పేదలందరికీ మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ లక్ష్మీబాస్కర్, ఉద్యోగులు సత్యగౌడ్, ప్లానింగ్ సెక్షన్ రవి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్‌లో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర బహుజన కన్వీనర్ బోడ రవికిరణ్ రాము రాజు మల్లేష్ మొహమ్మద్ అతిక్ రెడ్డి జాప రహమత్ నాజర్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



బోరబండ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియ మించబడిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్‌గౌడ్ ఆదివారం ఇన్‌స్పెక్టర్ రవి కుమార్‌ను కలిసి బాధ్య తలు చేపట్టారు. అనంతరం ఇన్‌స్పెక్టర్‌ను అభినందించి ఆహ్వానించారు. ఇటీవల వచ్చిన ప్రమోషన్లలో డీఐగా బోరబండ పోలీస్‌స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపారు.

-నవతెలంగాణ- జూబ్లీహిల్స్



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతి సందర్భంగా అదివారం హైదరా బాద్ జాయింట్ ట్రాన్స్ పోర్టు కమిషనర్ (జేటీసీ) జె.పాండు రంగ నాయక్, ఆర్టీవో ఎల్.రాంచందర్‌తో కలిసి ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనుబాబు, ఏవోలు శ్రీనివాస్ రావు, పద్మావతి, కృష్ణారావు, ఆర్టీఏ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

-నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు నిమ్స్‌లో నర్సింగ్ నైపుణ్య శిక్షణా సదస్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్‌లో నేడు నర్సింగ్ నైపుణ్య శిక్షణా సదస్సు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా భారీ సంఖ్యలో హాస్పిటల్‌లో నర్సింగ్ సిబ్బందికి వత్తి పరమైన నైపుణ్య శిక్షణా సదస్సు నిర్వహించడం ఇదే మొదటి కావడం విశేషం. ఈ సదస్సును మధ్యాహ్నం 2:30 గంటలకు హాస్పిటల్ ట్రామా బ్లాక్ (అత్యవసర విభాగం), 5వ అంతస్తు ఆడిటోరియంలో నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ,, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ స్వర్ణలత ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం నిమ్స్ హాస్పిటల్, తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సమన్వయంతో జరుగనుంది. ప్రతి రోజూ మధ్యాహ్నం 2:30 నుంచి 4:30 గంటల వరకు ఈ శిక్షణా సదస్సు జరుగనుంది. నిమ్స్ హాస్పటల్‌తో పాటు ఇతర ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్‌కు చెందిన దాదాపు 200 లకు పైగా నర్సెస్ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైదులతోపాటు నిమ్స్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ద్రాక్షాయని, నర్సింగ్ సూపరింటెండెంట్ లలిత కుమారి, పద్మ, ఇతర నర్సింగ్

బోనాలు తెలంగాణ సాంస్కృతికి ప్రతీకలు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల జాతర ప్రతీకగా నిలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా అన్నారు. ఆదివారం నార్త్‌లాలాగూడ రైల్వేక్వార్టర్స్ లోని రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన బోనాల జాతర వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బోనాల జాతర వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు నాగులూరి సాయిబాబాకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, బస్తీ నాయకులు రాందాస్, భాస్కర్, శంకర్, జానకీరామ్, కాంగ్రెస్ నాయకులు దేవుడు వెంకట్‌బాబు,అంజి, ప్రమోద్, ఆంజనే యులు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీయుత గౌరవనీయులైన అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, ఖమ్మం నందు

EP. No. 13/2021 IN O.S. No. 484/2015

బిట్వీన్ :
పట్టికూటి వెంకటేశ్వర్లు ....DHr/Plaintiff
మరియు
ఆవుల వరదా రెడ్డి ....JDr/Defendent

To,
ఆవుల వరదా రెడ్డి, తండ్రి: అమ్మిరెడ్డి, వయస్సు: 67, వృత్తి: వ్యాపారము, చిరునామా: ఇ. నెం. 7-1-379/50, SR నగర్, హైదరాబాద్

పై నెంబర్ గల దావా నందు మీరు ప్రతివాదిగా వుండి వున్నారు. ఇట్టి దావాలో మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికినీ అట్టి నోటీసులు మీరు ఉద్దేశ పూర్వకంగా తిరస్కరించారు. ఇట్టి కేసు మీకు మీ హాజరు నిమిత్తం ది. 21/08/2023 న పై కోర్టు నందు వాయిదా ఉండి వున్నది. కావున ఆ రోజు అనగా ది. 21/08/2023న ఉ॥గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా కానీ, లేదా మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ అభ్యంతరములు తెలుపవలయును లేనియెడల మీ పరోక్షం లో కేసు నిర్ణయించబడును.

(కోర్టు వారి అనుమతితో).....

ఇట్లు,
ఏడునూతల శ్రీనివాసరావు, అనురాధ
న్యాయవాదులు, ఖమ్మం,
సెల్:9849039167

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDITONAL METROPOLITAN MAGISTRATE AT: HAYATHNAGAR
O.S.No. 589 OF 2023

Between
Khairunnisa Begum.& others ....Plaintiffs
And
The Tashildar,
Hayath Nagar Mandal
Ranga Reddy District.
& another ....Defendants

To
All Concerned (Respondent No.2)

Please take notice that the above named petitioners have instituted the above O.S against you for declaring the Petitioners as successors of Late Shaik Jahid Hussain, in respect of the open plot bearing No.39 in Sy No. 81, 82, 83 and 84 admeasuring 145 Sq. yards or 121.2 Sq meters, situated at Sahebnagar Khurd Village Hayathnagar Revenue Mandal, Ranga Reddy District by way of Declaration.You are hereby summoned to appear before this Hon'ble Court in person on 18-08-2023 at 10.30 Am. In default of your appearance on the day aforementioned the petition will be heared and determined in your absence.

//BY ORDER OF THE COURT//
M/s.S.R.SANJEEV KUMAR
K.Pavan Kumar
ADVOCATE
Off Flat No. 104, 1h Floor, BRUNDAVAN, Prashanth Nagar, Beside Bharath Petrol Pump Lane, Moosarambagh, Hyd-500036
Ph.No.Cell. No. 9848086188

IN THE COURT OF THE FIRST ADDL. DIST. JUDGE CUM ADDL. FAMILY JUDGE MEDCHAL MALKAIGIRI DIST AT:MALKAJGIRI
G.W.O.P.NO. 54 OF 2023

BETWEEN
V.Ashok Reddy .....Petitioner
AND
Nayini Priyanka & Others. ....Respondents

To
Whom so ever it may concerned The above named petitioner filed the above petition secking the custody of minor ward viz. Vonteddu Thiyansh Reddy and said matter stands posted on 21/08/2023 for hearing. If any has got any objection in giving the custody of minor ward in to the lap of the petitioner they may appear before the Hon'ble Court on 21/08/2023 at 10-30 A.M. either in person or through an advocate along with required documents. In case of your failure, the matter will be decided as exparte.

By order of the Court.
(T.CHANDRASHEKAR REDDY)
T.NIRENDER REEDDY
Advocates,
Hyderabad.
Cell. No. 9848275244

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS HYDERABAD, AT: HYDERABAD
O.S.No.2477/2023

Between:
K. MAHESWARI .....Plaintiffs
AND
1. C.RAJENDER S/O. C. ANJAIAH, aged about 55 yeas, Occ Business, resident of H.No. 12-2-447/A, Gudimalkapur, Hyd, Telangana.
2. R. SRINIVAS MURTHY S/O.R.KOTESWARA SHARMA, aged about 57 years, Occ: Teacher, Resident of 2-2-1144/24, New Nallkunta, Hyderabad, Telangana.
3. R. HIMABINDU W/O.R.SRINIVAS MURTHY, aged about 48 years, Occ: house wife, Resident of 2-2-1144/24, New Nallkunta, Hyderabad, Telangana.
....Defendants

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiff for seeking the relief for defendants to execute a sale deed for the scheduled property all that Flat No.G-2, in ground floor, Eastern side of Residential Complex named as "VENKATESWARA APARTMENTS", with plinth area of 600 sq.feet with undivided and indivisible and importable share of the land admeasuring 31.7 sq yds.or 26.5 sq.mts out of plot No.21, in survey no.381 in Gudimalkapur, Golconda Rev.mandal and MPP.,Municipal Corporation of Hyderabad, Telangana. Bounded by NORTH: OPEN TO SKY, SOUTH: OPEN TO SKY, EAST: OPEN TO SKY, WEST: FLAT No. G-1which coming for by way of this paper publication made against all concerned. If you have any objection the all of you appear before the Hon'ble Court on 29-08-2023 at 10.30 A.M.to answers the claim in the above suit either personal or through an Advocate,otherwise the matter will decide on merits and passed the appropriate orders.

BY ORDER OF THE HON'BLE COURT
SAROJA,
ADVOCATE
Counsel for the plaintiff
#2-09-151A,Srinivasa Colony,Uppal,Hyderabad-39,T.S
Cell:8897767719

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV METROPOLITAN MAGISTRATE, RAGA REDDY DISTRICT,AT HAYATHNAGAR
O.S.NO. 634 OF 2023

Between:
1).Smt. Dasari Satyavathi
& 3 others ...Plaintiffs
And
The Thasildhar, Office of the Tahasildar, Vaasthalipuram Hyd
& another ..... Defendants

To
All Concerned ...Defendant No.2

WHEREAS the above plaintiffs have filed above numbered suit before the Hon'ble Court praying to declare them as the Class-I legal heirs of Late Sri Dasari Venkata Nagendranath Krishnaji Rao, who died on 18-03-2022 and to Award the costs of the suit and grant any such other relief or reliefs to what the plaintiffs are entitled. WHEREAS the Hon'ble Court ordered notice by publication in News Paper, concerning public at large and whom so ever concerned this notice is published. It is hereby informed that if anybody is having objections with regard to the above prayer they may put forth their objections beforethe above said Hon'ble Court at 10-30 A.M on 10-8-2023 and if objections are not received by then, the suit will be decreed according to law.

(BY ORDER OF THE COURT)
Sd/- (KURITHI.V.PREM SWAMI NAIDU)
Advocate,
High Court, Telangana State,
Counsel for the Plaintiffs
Flat No.102, Gangadhar Apartments, West Prasanthnagar Colony,Moosarambagh, Hyderabad-500 036
Mobile No.8019699182

IN THE COURT OF HON'BE PRE JUNIOR CIVE BUDGER.R. DISTRICT AT:HAYATH NAGAR
OSNO. 616 oF 2023

Between:
1. A. Venkata Ratnamma
2 A Padmavathi
1. Chirra Snchalatha ...Plaintiffs

And
1. The Thasildhar,Abdulapurmet Mandal, RR District
2. All Concemed ....Defendaras

All Concerned

It is hereby take notice that the plaintiff's herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Arumalla Brahmananda Reddy who was died on 26-09-2015. The said matter is posted to 31-08-2023 for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of land bearing Plot no. C-12, admeasuring 400 Sq.Yds., or 334.34 Sq. Mts., in Sy.No.178 of Uday Gardens, Situated at Kawadipally Village and Gram Panchayat, ABdullapurmet Revenue Manday (Erstshile Hayathnagar Revenue Mandal), R.R District and bounded follows.

NORTH:: Plot no. C-11
SOUTH: 40 Wide Road
EAST :: 33 Wide Road
WEST :: Plot No. C-19.

(BY ORDER OF THE COURT)
MEKALA SATISH
ADVOCATE
Office: Flat no.401, Road no.2, Kanaka Ratna Complex, Green Hills Colony, R.R.District,

---

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CUM VII METROPILITAN MAGISTRATE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO. 599 OF 2023

BETWEEN:
BANDARU KUMAR & another ....Plaintiffs
And
1.The Tahsildar
Hayathnagar Mandal
Hyderabad District.
2.All Concerned .....Defendants

To
All Concerned (Defendant No.2)
....Defendant No. 1 & 2

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs has legal heirs of Late ANATHULA SWETHA @BANDARU SWETHA. The suit is posted to 21.08.2023 for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

SCHEDULE-A PROPERTY

All that piece and parcel of land bearing plot bearing No. 96, adm. 227Sq.yards or its equivalent to 189,79 sq. mtr., in Sy. No. 259, 260, 266, 267, 268 and 270 of Gayathri Nagar Colony, situated at anmagal Hayathnagar Village,Hayathnagar Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: North Plot No. 97, South: Plot No. 95, East: Plot No. 87, West:30' wide road

SCHEDULE-B PROPERTY

All that piece and parcel of land bearing plot bearing No.240 Sq. Yards., or its equivalent to 200.66 sq. mtrs., in Sy.No. 961, situated at Koheda Village,Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: North :Plot No. 237, South: Plot No. 239, East: 30' wide road, West: Plot No. 243,

// **By Order of Court**//
M/S. K. RAMANAIAH
M. SHANKAR,
Advocates,
#Plot No. 73, Krishna Nagar Colony, Hayathnagar, Ranga Reddy District.
Cell: 9492924083

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR.
O.S.No. 556 OF 2021

BETWEEN:
Chigurintha Narsimha Reddy
& another ...Plaintiffs
And
Syed Khaisar Hussain
& another ...Defendants

To,
1. Syed Khaisar Hussain S/o Syed Hamed Hussain, aged about 42 years, Occ: Business, R/o H.NO. 17-1-131, Owaisi Nagar, Santoshnagar, Saidabad, Hyd
2. Omer Bin Ahmed S/oNot Known to the Plaintiff, aged about 48 years, Occ: Real Estate Developers, R/o.18-2-45, Backside Adarsh Mobiles, Chandrayangutta, Hyderabad.
...Defendants

NOTICE

To
1. Syed Khaisar Hussain S/o Syed Hamed Hussain, aged about 42 years, Occ: Business, R/o H.NO.17-1-131, Owaisi Nagar, Santoshnagar, Saidabad, Hyd.
2. Omer Bin Ahmed S/o Not Known to the Plaintiff, aged about 48 years, Occ: Real Estate Developers, R/o.18-2-45, Backside Adarsh Mobiles, Chandrayangutta, Hyd
...Defendants

Take notice that the plaintiffs have filed the above suit for Perpetual Injunction restraining the respondents/defendants, their agents, servants, henchmen, followers etc., from interfering and obstructing in the peaceful possessionover thesuit schedule "A" & "B" properties mentioned hereunder and the suit standspostedto 17.08.2023 for your appearance. Hence, you have to appear before theaboveHon'ble Court on 17.08.2023 at 10.30 AM either in person or through anAdvocate, failing which the matter will be decided basing on the documents available onrecord. **PETITION SCHEDULE "A" PROPERTY**

All that piece and parcel of the land bearing Plot nos.9 to 17, farmingpart ofSYNo.141/EE, admeasuring 1738.5 sq yards, situated at Balapur Village &RevenueMandal, Ranga Reddy District and bounded on:North : 30' wide Road, South : Neighbours land East : Sultanpur to Mallapur Road West : 30' wide Road
Boundaries for plot nos.18 to 27 & 38 to 47 total admeasuring 2253.04 sq.yardsNorth : 30' Wide Road South : Neighbours land, East : 30' Wide Road, West : 30' wide Road
Boundaries for Plot No.57, total land admeasuring 200 sq.yards North : 30' Wide Road South : Plot No.56, East : 30' Wide Road,West : Plot No.68
Boundaries for Plot Nos 58 to 67 total land admeasuring 1207.97 sq yards, North : Neighbour's land South : 30' Wide Road,East : 30 Wide Road,West : 30 Wide Road
Boundaries for plot No.68 total admeasuring 200 Sq yards North : 30 Wide Road, South : Plot NO.69,East : Plot No. 57 West : 30 Wide Road, Boundaries for plot nos. 78 to 81 total land admeasuring 484.59 sq yards North : Plot No. 82, South : Neighbour's land,East : 30 Wide Road,West : Plot Nos.105, 103 & 102,Boundaries for plot nos.87 & 88 total land admeasuring 300 sq yards,North : Plot No 89 South : 30 wide Road,East : 30 Wide Road,West : Plot Nos. 96 & 95
Boundaries for plot nos. 102 to 105 total land admeasuring 478 38 sq yardsNorth : Plot No 101 South : Neighbours land, East : Plot Nos 81, 80, 796 78,West : 30 wide Road, Boundaries for plot nos 110 to 114, total land admeasuring 796 59 sq yardsNorth : Plot No 115 South : Plot NO 109,East : 30 wide Road,West : Neighbour's land

PETITION SCHEDULE "B" PROPERTY

All that piece and parcel of the land bearing Plot nos. 1 to 8. farmingpart ofSy.No.141/EE, total land admeasuring 1967 14 Sq yards, situated at Balapur Villatge& Revenue Mandal, Ranga Reddy District and bounded on:North : Neighbour's land South : 30 wide Road, East : Sultanpur to Mallapur Road West : 30 wide Road
Boundaries for plot no.28, admeasuring 200 sq.yards, North : Plot No.29.South : 30' wide Road,East : 30' wide Road,West : Plot No.37
Boundaries for plot no. 36 to 37 total admeasuring 300 sq yards North : Plot No.35, South : 30' wide Road, East : Plot Nos.29 & 28 West : 30' wide Road
Boundaries for plot no.69, admeasuring 100 sq yards, North : Plot No.68, South : Plot No.70 East : Plot No.56,West : 30' Wide Road, Boundaries for plot no.74 to 77 total admeasuring 397.10 sq.yards, North : Plot No.73,South : Neighbor's Land,East : Plot Nos. 51, 50, 49 & 48 West : 30' Wide Road
Boundaries for plot no.83 admeasuring 100 sq yards North : Plot No.84,South : Plot NO.82,East : 30' Wide Road West : Plot NO.100
Boundaries for plot nos.98 to 101 total admeasuring 400 sq yards North : Plot No.97, South : Plot NO.102,East : Plot Nos.85, 84, 83 & 82,West : 30' wide Road
Boundaries for plot nos 106 to 109 total admeasuring 475.45 sq.yards North : Plot No.110,South : Neighbours land,East : 30' wide Road,West : Neighbours land

(by order of the Court)
B.PRABHAKAR REDDY
ADVOCATE
409, 4th Floor, L.P.T.Market, L.B.Nagar,Hyderabad.
Counsel for the Plaintiffs

ఆలియా ప్రభుత్వ కాలేజీలో జయశంకర్‌కు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతి వేడుకలు ఆదివారం గన్ ఫౌండ్రీలోని ఆలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సి పాల్ సీహెచ్ సంగీత ఆధ్వర్యంలో టీప్స్- టిగ్లా-జీసీఎల్‌ఏ-475 స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.పి.శోభన్ బాబు, అధ్యాపకుల బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

స్పీకర్, మంత్రిని కలిసిన రవిప్రకాశ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి.రవి ప్రకాష్ ఆదివారం శాసనసభకు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీ సర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మా మిళ్ళ రాజేందర్, సెక్రెటరీ జగదేష్, ఇతర ఆఫీస్ బేరర్స్‌తో కలిసి వెళ్లి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయ చెక్కుల అందజేత

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఆర్థిక ఇబ్బందుల కారణంతో విద్యార్థులు తమ చదువును మధ్యలో ఆపొద్దని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సనత్ నగర్‌లోని సంకేత్ సోషల్‌అవేర్‌నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యను ప్రోత్స హించే కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించిన సంకేత్ నిర్వహకులను మంత్రి అభినందిం చారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు మరింతగా విస్తరించాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సంకేత్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించేందుకుగాను వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలపై ఉన్న అపోహలను తొలగించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్, తాగునీటి వసతి విద్యుత్, టాయిలెట్స్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా నూతనంగా ఎర్రగడ్డలో వెయ్యి పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిర్మిస్తున్నట్లు వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విష యాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సంకేత్ సంస్థ అధ్యక్షుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్‌లో క్రిశాంక్ బస్తీ నిద్ర

పలు సమస్యలను తెలిపిన స్థానికులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి మార్కెట్ అంబేద్కర్ నగర్‌లో రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ శ్రీమన్నె క్రిశాంక్ బస్తీనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో 300 మంది స్థాని కులు పాల్గొని పలు సమస్యలను క్రిశాంక్ దృష్టికి తెచ్చారు. ప్రధానంగా వృద్ధ మహిళలు ఒంటరి మహిళకు పెన్షన్ జీఓ 58, 59 కింద వచ్చే భూమికి పట్టాలు కేటాయించాలని, అలాగే కంటోన్మెంట్ బోర్డు సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో బస్తీలో చెత్త పేరుకుపోతోంది అని తెలిపారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ సమస్యలను వీలైనంత తొందరలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు చేసిన బస్తీనిద్రలో తెలిపిన వివిధ సమస్యలన్నీ దాదాపుగా అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారించినటు వివరించారు. అంబేద్కర్‌నగర్ సమస్యలు కూడా త్వరితగతిన పరిష్కారం చేపట్టేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు, శ్రీకాంత్ రెడ్డి, విష్ణు, వెంకట్, మోని, రఘు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేకంగా 9, 10న

మహాధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని 9,10 తేదీలలో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాపడావ్ (మహాధర్నా)ని జయప్రదం చేయాలని సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్ అన్నారు. ఆదివారం వారాసిగూడలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, పజా, కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తుందని, జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకుగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచే విధంగా తన విధానాలను అమలు చేస్తుందన్నారు. బిజెపి కేంద్ర సర్కార్ ప్రభుత్వ రంగ మౌలిక వసతులు సహజ వనరులను కార్పోరేట్ల కు అప్పజెప్పి విధంగా నిర్ణయాలను అమలు చేస్తుందని, ప్రభుత్వ సంస్థల్లో 100శాతం వాటాలు తెగ నమ్ముతుందని నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో చేస్తుందని అన్నారు. జాతీయ రహదారులు రైలు విద్యుత్ స్టేషన్‌లో ట్రాన్స్‌మిషన్లు చమురు సహజవాయు పైపులైన్లు బొగ్గు గనులు టెలికం టవర్లు విమానాశ్రయాలు ఓడరేవులు ఎఫ్‌సీఐ గోడౌన్లు క్రీడామైదనాలతో సహా ప్రజా ఆస్తులను కార్పొరేట్లకు కారుచౌకగా అమ్మేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వీటన్నిటిని ప్రతిఘటించేందుకు ఆగస్టు 9,10ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సికింద్రాబాద్ నాయకులు మధుకృష్ణ, రామకృష్ణ, ఎల్లయ్య, సాయిలు,రాజు, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాటం పాత్రికేయులదే : అల్లం నారాయణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

అలుపెరుగని పోరాట యోధులుగా, సమాజమే కుటుంబంగా భావిస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే వారు పాత్రికేయలని మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వయోధిక పాత్రికేయ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని పాత్రికేయ పాకెట్ డెయిరీని సంఘ అధ్యక్షులు దాసు కేశవరావు, ఎస్.శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు కోసం అత్యవసర నిధి ఏర్పాటుకు కట్టుబడి తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని, అక్రిడేషన్ కమిటీ పునరుద్ధించేందుకు వీలు లేదని, వయోధిక పాత్రికేయుల, చిన్న పత్రికల, ఉర్దూ పాత్రికేయుల సమస్యలపై చర్చలు జరుగుతున్నాయనీ, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పాత్రికేయులు కొన్ని సమస్యలు ఎదుర్కుంటున్నారని, వారికి ఇచ్చిన వైద్య కార్డులు పలు ఆస్పత్రుల్లో చెల్లడం లేదని కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జర్నలిస్టులకు ప్రత్యేకంగా వైద్య అందించే విధంగా నిమ్స్ డైరెక్టర్‌తో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉదయవార్లు, శ్రీనివాసరావు, కార్యదర్శి లక్ష్మణరావు ఉప కార్యదర్శులు రాజేశ్వరరావు, రామామూర్తి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రం కోసం నిరంతం తపించిన వ్యక్తి జయశంకర్ : జేటీసీ పాండురంగ నాయక్



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వరాష్ట్రంకోసం నిరంతరం తపించి, కృషి చేసిన మహావ్యక్తి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ అని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (జేటీసీ)జె.పాండురంగ నాయక్ కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఆదివారం ఖైరతా బాద్‌లోని ట్రాన్స్‌పోర్టు భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జేటీసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయశంకర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జేటీసీ మాట్లాడుతూ తెలంగాణే ఊపిరిగా, శ్వాస ఉన్నంత వరకు తెలంగాణ కోసం ఉద్యమించారని, అందువల్ల సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం కోసం అందరూ పని చేయాలని ఆయన కోరారు. ఆర్టీవో ఎల్.రాంచందర్,ఎంవీఐశ్రీనుబాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికవర్గానికి నాలుగు లేబర్ కోడ్‌లు ఉరితాళ్లు

- ఐఎఫ్‌టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్



నవతెలంగాణ-అడిక్‌మెట్

మోడీ ప్రభుత్వ పరిపాలనలో నాలుగు లేబర్‌కోడ్‌తో కార్మికవర్గం అభద్రతకు గురవుతూ, చట్టబద్ధమైన హక్కులను కోల్పోవల్సి వస్తుందని ఐఎఫ్‌టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. విద్యా నగర్ మార్క్సభవన్ లో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, దాసు, భుమేశ్వర్, ఐ.కృష్ణ,భూమయ్య ల అధ్యక్షతన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను వివిధ జిల్లాల ముఖ్యులతో వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా టి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రవేట్, కార్పొరేట్‌ల పెట్టుబడులకు రక్షణ,లాభాలకు గ్యారెంటీ కల్పించుటకు మోడీ అహర్నిశలు పని చేస్తూ చట్ట బద్ధమైన కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తు బీజేపీ దూకుడుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్పొరేట్‌లకు అనుకూలంగా రూల్స్ ఫామ్ చేస్తూ కార్మిక వర్గాన్ని విస్మరిస్తున్నారని అన్నారు.అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రవేట్ పెట్టుబడుల వాటాలు పెరిగాయని ఏ ఒక్క సంస్థ నైన ప్రభుత్వమే స్వతహాగా నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మేస్తున్నారు అన్నారు. బొగ్గు,రైల్వే, కరెంట్, ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఓడరేవులు, ఇన్సూరెన్స్, రోడ్లు, రవాణ రంగాలలో ప్రవేట్ శక్తుల ఆధిపత్యం పెరుగుతుందని దుయ్య బట్టారు. పర్మినెంట్ ఉద్యోగాలు,క్రమ క్రమంగా కోల్పోయి స్కీం, కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికుల సంఖ్య పెరిగిపోతుంది,వీరికి కనీస వేతనాలు అమలు చేయడం లేదు అని విమర్శించారు ఈ కార్య క్రమంలో ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్, సహాయ కార్యదర్శులు గంట నాగయ్య,వై.గీత కోశాధికారి కే.సారంగపాణి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు సురేష్, బ్రహ్మ నందం, శివాజీ,వెంకన్న,కామల్ల నవీన్,ఖజమొహినుద్దిన్,హరిత, డి.అరుణ,సుభాహన్, మల్లయ్య, బొంగరల నర్సింహ,శంకర్, టి.శ్రీనివాస్, గౌని నాగేశ్వరరావు, బి.అశోక్,రాజేష్, ఇందూర్ రాజన్న,ఎం. డీ.జాఫర్, పర్వత కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ తదితర కోర్సులకు ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి



- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ

నవతెలంగాణ-అడిక్‌మెట్

ఎంబీఏ, ఎంసీఏ బీటెక్ మెడిసిన్ తదితర కోర్సులు చదివే విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యానగర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ నిరసనలో వేముల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించకుండా విద్యకు దూరం చేస్తుందని, విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలన్నారు. బీసీ గురుకులాలకు ఐఏఎస్‌ను నియమించాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకులాల్లో సీట్లు కేటాయించాలి అని కోరారు. రాష్ట్రం లిక్కర్ దందాలో ఫస్ట్ లిటరేచర్‌లో లాస్ట్ అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రూప్ టు పరీక్షలు రాయిదా వేయాలని మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో విద్యార్థి సంఘం నాయకులు బీసీ వెంకట్, బాలస్వామి వినోద్ ప్రవీణ్ సంతోష్ నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేయండి : ప్రభుత్వానికి జేఏసీ విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారా హిల్స్

విద్యాశాఖలో ఎయిడెడ్, నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రభు త్వంలో విలీనం చేయాలని తెలంగాణ స్టేట్ ఎడిట్ టీచింగ్ నాన్ టీచింగ్ జూనియర్ డిగ్రీ కాలేజ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి ంది. ఆదివారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు జగన్మో హన్, ప్రధాన కార్యదర్శి జీవీ కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తమను కూడా ఆదుకోవాలని, తమను ప్రభు త్వంలో విలీనం చేయడం ద్వారా ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడద న్నారు. ఎయిడెడ్‌గా కొనసాగుతున్న నెలల తరబడి వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిడెడ్ సిబ్బంది పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. కారుణ్య నియామ కాలకు అవకాశం లేకుండా చేస్తున్నారని దీంతో ఆయా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు మానసిక వేదలను అనుభవిస్తున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

అఖిల భారత యాదవ మహాసభ

శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలను రాష్ట్రంలో ఘనంగా నిర్వహించాలని అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అయిలబోయిన రమేష్ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్.లక్ష్మణ్‌యాదవ్, అయినబోయిన రమేష్ యాదవ్, మేకల రాజేందర్ యాదవ్, వెంకట నర సయ్య యాదవ్, బైకాని శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అఖిల భారత యాదవ మహాసభ ఒక కుల సంఘంగా రిజిస్ట్రేషన్ జరిగి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాలలో మహాసభ శతాబ్ది ఉత్సవాలను ఘ నంగా నిర్వహిస్తామన్నారు. 27శాతం ఓబీసీ రిజర్వేషన్‌ను ఆమోదిస్తూ ప్రకటించిన రోజునూ "మండల్ డే గా" జర పాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుల జనగణనను వెంటనే చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం బీపీ మండల్ని భారతరత్నతో సత్కరించాలన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను స్పష్టంగా పొందుప రచాలని అన్ని పార్టీలను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి గౌరవ ఆర్ లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, వెంకట నరసయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు బర్ల జగదీష్ యాదవ్,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ రాష్ట్ర ఉప కార్యదర్శి శశి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే బోనాల ఉత్సవాలు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బోనాల ఉత్సవాల సందర్భంగా బన్సీలాల్ పేట డివిజన్‌లోని బండ మైసమ్మ నగర్ డి.క్లాస్, ఐడీహెచ్ కాలనీ, జయ ప్రకాష్‌నగర్, మేకల మండి, గొల్ల కొమరయ్య కాలనీ, రైల్ కళారంగ్ తదితర ప్రాంతాల్లోని ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల వద్ద నిర్వహకులు మంత్రిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని, బోనాల సందర్భంగా వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి వెంట బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేష్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, రమణ, కృష్ణ, నర్సింగ్, శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు ఉన్నారు.అంబేద్కర్‌నగర్‌లో: రాంగోపాల్ పేట డివిజన్ పరిధిలోని వెంగళరావునగర్, అంబేద్కర్‌నగర్‌లలోని ఆలయాలలో బోనాల సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహకులు మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, మల్లేష్, గణేష్ ఉన్నారు.

జరుగుతున్న దాడులను అరికట్టాలి



నవ తెలంగాణ-ముషీరాబాద్

దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల పై జరుగు తున్న దాడులను వెంటనే అరికట్టాలని రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బంధు సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో పల్లెల వీరస్వామి అధ్యక్షతన కారంచేడు, చుండూరు, లక్ష్మీపేట మృతవీరుల సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతదేశం మాట్లాడుతూ అన్ని సమస్యల పరిష్కారానికి రాజ్యాధికారమే ప్రధానమన్నారు. మంధు సొసైటీ అధ్యక్షులు పల్లెల వీరస్వామి మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు గిరిజనులపై మైనార్టీలపై జరుగుతున్న అన్ని రకాల దాడులను వెంటనే ఆపాలని కోరారు మణిపూర్ ఆదివాసులపై జరిగిన అత్యాచారాలు హత్యలు సిబిఐ విచారణ జరిపించాలన్నారు దోస్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు హర్యానాలో మైనార్టీలపై దాడులను వెంటనే నిలిపివేయాలి అన్నారు. దేశంలో ఎక్కడా అల్లర్లు జరగకుండా చూడవలసిన బాధ్యతను కేంద్రం విశ్వసించకూడదన్నారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి రాంబాబు బంధు సొసైటీ ఉపాధ్యక్షులు డిఎం అశోక్ కుమార్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు కుమారస్వామి, ప్రజా వైద్యులు స్వామి అల్వాల్ కెవిపిఎస్ నాయకులు మబ్బు అజయ్ బాబు సంఘపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన పార్టీకి మా మద్దతు



- బీసీ శక్తి సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినే ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన పార్టీకే బీసీల మద్దతు ఉంటుందని బీసీశక్తి సంఘం తెలిపింది. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్, కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలను అన్ని పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయి తప్ప అభివృద్ధికి బాటలు వేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వాతంత్రం సిద్ధించి 75ఏళ్లు గడిచిన వృత్తి కులాలు అంటూ కుల వృత్తులకు పరిమితం చేసే కుట్రలు చేస్తు న్నారని మండిపడ్డారు ఈ నేపథ్యంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలలో బీసీ వర్గాలకు 27శాతం సీట్లు కేటాయించ డంతో పాటు ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన పార్టీని గెలిపిస్తామ కేంద్ర బడ్జెట్లో బీసీలకు ఐదు లక్షల కోట్లు కేటా యించాలని రాష్ట్రంలో బీసీ బంధును కులాలక తీతంగా ప్రతి ఒక్క కుటుంబానికి అందించాలని, బీసీ,ఈసీతో పా టు 18 కార్పొరేషన్లకు తక్షణమే నిధులు కేటా యిం చాలని డిమాండ్ చేశారు. బీసీ సాధికారతకు రాష్ట్రస్థాయిలో బీసీ భవన్ నిర్మించాలని సమావేశంలో తీర్మానించినట్లు చెప్పారు.

ఓయూ ఉద్యమ కెరటం బోయిన్‌పల్లి సత్యవతికి ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

మలిదశ తెలంగాణ ఉద్యమ కారిణి, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి సత్యవతికి ఆంగ్ల సాహిత్యంలో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ మహాశ్వేతాదేవి అండ్ గీతా హరిహరణ్ మహాశ్వేతాదేవికి ఎంతో గుర్తింపు తెచ్చిన "అజారు చారు సీమ (1084' మదర్)" అనే రచన, 'ఫోర్ క్వార్టర్స్" గీతా హరిహరణ్ కామన్వెల్త్ ప్రైజ్ గెలిచిన "ద థౌజండ్ ఫేసెస్ ఆఫ్ నైట్"లి, "వెన్ డ్రీమ్స్ ట్రావెల్స్" పై సత్యవతి పరిశోధన పూర్తి చేశారు. మహాశ్వేతాదేవి, గీతా హరిహరణ్ ఇద్దరు రచయితలు సమాజంలో ఉన్న కుల, మత, లింగ,సామాజిక వివ క్షత, అణ చివేతలపై పోరాటం చేసిన వాళ్ళేనని, వీళ్ళు చేసిన రచనల్లో ఆయా కాలాల్లో సమాజంలో మహిళలు ఎదుర్కుంటున్న అసమానతలపై చేసిన పోరాటాలపై పరిశోధన చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం కారుకొండ గ్రామంలో పుట్టినసత్యవతి సుదీర్ఘ కాలం పాటు ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఇంటర్మీడియట్ చదివే రోజుల్లోనే పీడీఎస్‌యూ సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన బోయిన్‌పల్లి సత్యవతి, హైదరాబాద్ జిల్లా పీడీఎస్‌యూ అధ్యక్షురాలిగా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పని చేశారు. సాంఘీక సంక్షేమ హాస్టల్స్ మొదలుకొని, విద్యారంగ సమస్య పరిష్కారం కోసం పోరాటం నిరంతరం పోరాటం చేశారు. ఓయూ డాక్టరేట్ రావటం పట్ల ఆమెకు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియచేశారు.

ఘనంగా శ్రీగణేష్ జన్మదిన వేడుకలు

- భారీగా హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు
- కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆదివారం బలంరాయ్ రాయల్ లియో ప్యాలెస్‌లో జన్మదిన వేడుకలు కార్యకర్తలు అభిమానులు ఫౌండే షన్ ప్రతినిధులు సమక్షంలో శ్రీ గణేష్‌కి వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఖనిజ అభివృద్ధి కా కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నియోజకవర్గం చెందిన కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు చెప్పారు. శ్రీ గణేష్‌కు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వివిధ పార్టీలకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా సంఘాల నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

- సీఎంకు వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక సీఎం కేసీఆర్‌కు చేశారు. ఆది వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు కత్తిజనార్ధన్, మమత, సీత, సుదర్శన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యకులు కత్తి జనార్ధన్ మాట్లా డుతూ కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో ప్రాణాలకు ఎదురొడ్డి ప్రభుత్వ వైద్యులు వైద్య సిబ్బందితో పాటు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ఎంతో శ్రమించారన్నారు. అలాంటి వారిని రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో గ్రాస్ శాలరీ అయినా అందించాలని కోరారు. పబ్లిక్ హెల్త్ సిస్టంలో తీసుకురానున్న ఆర్డీవో వ్యవస్థను తాము వ్యతిరేకిస్తున్నామని, ఆరోగ్యశాఖలో వైద్యులనే అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా కొనసాగిం చాలని ఈ సందర్భంగా వారు కోరారు. డీడీఓ అధికారాలను ప్రయిమరీ మెడికల్ ఆఫీసర్ నుంచి తొలగిస్తే ప్రజాఆరోగ్యవ్యవస్థ కుంటుపడే ప్రమాదం ఉందని, ఈ ఆలోచనను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య రంగంలో తీసుకువచ్చే నూతన విధానాలపై చర్చలో సంఘలనూ భాగస్వామ్యం చేయాలని, తమ సమస్యలన్నిటిపై త్వరలోనే చర్చించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఎన్‌హెచ్ఎం ల్యాబ్ టెక్నీషియన్స్ అధ్యక్ష(లు కవ్వం లక్ష్మ రెడ్డి, ఎన్‌హెచ్ఎం, ఏఎన్ఎం మమత, ఈసీఎస్ఎం సీత, బత్తి(సుదర్శన్, యు పీఎస్సీ, అకౌటెంట్స్, డీఈ ఓ తదితరాలు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయాలతోనే సమస్యలు పరిష్కారం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-అడిక్ మెట్

ముషీరాబాద్ నియోజకవర్గంలో జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల వలన ప్రజా సమస్యల త్వరగా పరిష్కారం అవుతున్నాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వార్డు కార్యాలయాలు ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పరిష్కారం చేసుకోవడానికి వార్డు కార్యాలయాలను ఉపయోగిస్తున్నారని, తద్వారా ప్రజా సమస్యల త్వరగా పరిష్కారం అవుతున్నాయన్నారు. జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల్లో ప్రజల అవసరాలకు ప్రత్యేక వసతులు కల్పి స్తామని తెలిపారు. నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, ముఠా నరేష్ రాజ మోహన్, రాజమోహన్, ఆకుల శ్రీనివాస్, పూన్న సత్య నారాయణ, వెంకటేష్, ప్రేమ్, కుమారస్వామి, పాల్గొన్నారు.

అభిరుచికి వ్యాపారదక్షత తోడైతే...



నూతన ఉత్పత్తికి కావలసింది వినూత్న ఆలోచనా సరళి, అభిరుచి, ఆసక్తి, నైపుణ్యం. అయితే ఆ నైపుణ్యాన్ని వ్యాపారంగా మార్చుకోవడం ఆషామాషీ వ్యవహారంకాదు. వ్యాపారం చేయటం ఒక ఎత్తు... ప్రారంభించిన తొలినాళ్లలోనే పేరు ప్రఖ్యాతులు గడించడం, అచిరకాలంలోనే అంచెలంచెలుగా ఎదగడం మరో ఎత్తు. అలా ఎదగాలంటే అవసరమైనవి స్వీయక్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, ఓర్పు, నేర్పు, సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం. ఈ లక్షణాలన్నీ కలబోసుకుని అనతికాలంలోనే పురుషుల కాస్ట్యూమ్ డిజైనర్‌గా ఎదిగారు. 'హీలో బ్రాండ్' పేరుతో అనేక డిజైన్లు సృష్టిస్తూ పారిశ్రామికవేత్తగా గొప్ప పేరు తెచ్చుకున్న మౌనా గుమ్మడి పరిచయం నేటి మానవిలో...

మౌనా సొంతూరు హుజూరాబాద్. చిన్ననాటినుండే డిజైనింగ్‌పై మక్కువ ఎక్కువ. ఆ ఆసక్తితోనే ముంబయి పెర్ల్ అకాడమీ నుండి ఇంటీరియర్ డిజైనింగ్‌లో పీజీ పూర్తి చేశారు. ఆ తర్వాత కొన్నేండ్ల పాటు ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్‌లో ఫ్రీలాన్సర్‌గా పనిచేశారు. దీంతో డిజైనింగ్‌పై మరింత పట్టు పెరిగింది. ఈ రంగంలో ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమెలో కలిగింది. దీనికి తోడు చిన్న తనం నుండి వ్యాపారవేత్తగా ఎదగాలనే కోరిక బాగా ఉండేది. తనకున్న డిజైనింగ్ నైపుణ్యాలతో ఫ్యాషన్ వ్యాపారాన్ని ఎందుకు ప్రారంభించకూడదు? అనే ఆలోచన వచ్చింది. అంతే అన్నయ్య సాహిత్‌తో కలిసి 'హీలో డిజైన్' పేరుతో హైదరాబాద్ వేదికగా 2019లో ఓ ఫ్యాషన్ బ్రాండ్‌ను నెలకొల్పారు.

నైపుణ్యానికి నిదర్శనం

హీలో అంటే స్పానిష్‌లో దారం అని అర్థం. ప్రస్తుత మార్కెట్లో అమ్మాయిలకు ఉన్నన్ని ఆప్షన్స్, డిజైన్స్, స్టైల్స్ అబ్బాయిలకు లేవు. అందులోనూ అబ్బాయిల దుస్తుల్లో ఇండియన్ బ్రాండ్స్ చాలా తక్కువ. దీన్ని దృష్టిలో పెట్టుకొనే పూర్తిగా మెన్స్ వేర్ ఫ్యాషన్ లేబుల్‌ని తీసుకొచ్చారు ఆమె. వారిది ఎథ్నిక్ బ్రాండ్. అబ్బాయిల కోసం కుర్తాస్, పట్టు సెట్స్, షేర్వాణీ, హ్యాండ్ ఎంబ్రాయిడరీ షర్ట్స్, ప్రింటెడ్ షర్ట్స్, నెహ్రూ జాకెట్ సెట్స్, బంద్ గాలా.. ఇలా విభిన్న రకాలైన సాంప్రదాయ దుస్తులు అనతి కాలంలోనే డిజైన్ చేశారంటే మౌనా నైపుణ్యం, అభిరుచి, అంకితభావం స్పష్టమవుతున్నాయి. ప్రత్యేక సందర్భాల కోసం చెప్పులు వంటి మ్యాచింగ్ యాక్సెసరీస్ కూడా ఆర్డర్‌పై తయారు చేస్తున్నారు. ప్రస్తుతం ఫ్యాషన్ బ్రాండ్‌కు సంబంధించిన డిజైనింగ్, ఫొటోషూట్, క్యాటలాగింగ్, ప్రొడక్షన్.. వంటి పనులన్నీ ఆమే చూసుకుంటున్నారు. బిజినెస్, మార్కెటింగ్, వెబ్‌సైట్‌కు సంబంధించిన వ్యవహారాలన్నీ సాహిత్ చూసుకుంటున్నారు.

సెలబ్రిటీ డిజైనర్‌గా...

మౌనా తమ బ్రాండ్‌కి ఫ్యాషన్ డిజైనర్‌గా వ్యవహరిస్తూనే కాస్ట్యూమ్ డిజైనర్‌గా సినిమాల్లో అవకాశాలు అంది పుచ్చుకున్నారు. హీలో బ్రాండ్ ప్రారంభించిన ఏడాది లోపే 'చావు కబురు చల్లగా' సినిమాలో తొలి అవకాశం అందుకున్నారు. అందులో హీరోహీరోయిన్లతో పాటు ఇతర నటీనటులకూ దుస్తులు రూపొందించారు. అలాగే 'డీజే టిల్లు' సినిమాకు దుస్తులు ఆమే రూపొందించారు. ఫ్యాషన్‌కు ప్రాధాన్య మిస్తూ సాగే ఈ చిత్రంతో మౌనాకు మంచి గుర్తింపు వచ్చింది. ఇందులో హీరో సిద్ధూ వేసుకున్న మిర్రర్ వర్క్ కుర్తా చూశాక ఎంతోమంది అబ్బాయిలు 'మాకూ అలాంటిది కావాలంటూ ఆర్డర్ చేస్తున్నారు' అంటూ ఎంతో ఆత్మవిశ్వాసంతో పంచుకున్నారు మౌనా. ఇంకా 'ఫరెవర్ మేబీ' అనే మరో సినిమాకు, త్వరలోనే విడుదల కానున్న 'హిడింబ' కోసం కూడా కాస్ట్యూమ్ డిజైనర్‌గా పని చేశారు.

హీరో ఇంప్రెస్ అయినవేళ

సినిమాలతో పాటు ప్రకటనలు, పలు టీవీ షోలు, డాన్స్ షోలకూ తమ బ్రాండ్ దుస్తులను డిజైన్ చేసి అందిస్తున్నారు. చావుకబురు చల్లగా సినిమా కోసం పనిచేస్తునపుడు హీరో కార్తికేయ మౌనా నైపుణ్యానికి ముగ్ధుడై తన మీటింగ్స్, ఫొటోషూట్స్‌తో పాటు విభిన్న దుస్తులు రూపొందించేందుకు మౌనాకు అవకాశమిచ్చారు. ఆయన పెండ్లి వేడుకల్లోనూ డిజైనర్‌గా, పర్సనల్ స్టైలిస్ట్‌గా వ్యవహరించారు.

భవిష్యత్తులో మరిన్ని

ప్రస్తుతం మగవారి దుస్తులకే పరిమితమైన ఆమె భవిష్యత్‌లో పిల్లలు, మహిళల దుస్తులు కూడా రూపొందించాలనుకుంటున్నారు. అలాగే నెలకు 50-100 కొత్త డిజైన్లు వారి క్యాటలాగ్‌లో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం వారి వెబ్‌సైట్‌తో పాటు కొన్ని ఆన్‌లైన్ వేదికల ద్వారా ఉత్పత్తుల్ని విక్రయిస్తున్నారు త్వరలోనే అమెజాన్, మింత్రా, ఫ్లిప్‌కార్ట్ వంటి వేదికలకూ విస్తరించనున్నారు. 'తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. ముంబయి, బెంగళూరు నుంచి కూడా ఆర్డర్స్ వస్తుంటాయి. యూఎస్‌కు కూడా దుస్తులు డిజైన్ చేసి పంపిస్తున్నాము. త్వరలో బెంగళూరులో కూడా మా సంస్థ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం' అన్నారు మౌనా.

హీలో ప్రత్యేకతలు

ప్రస్తుతం మార్కెట్లో అబ్బాయిలకు సంబంధించిన ఏ డ్రస్ చూసినా ధర ఎక్కువగా ఉంటోంది. ఇక ఎథ్నిక్ వేర్ గురించి చెప్పాల్సిన పనే లేదు. పైగా అబ్బాయిల డిజైనర్ వేర్‌కీ డిమాండ్ ఎక్కువ. ఇది దృష్టిలో పెట్టుకొనే ఎక్కువ డిజైనర్ ఆప్షన్స్‌ని, అందరికీ అందుబాటు ధరల్లో బ్రాండెడ్‌గా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. అలాగే రోజు రోజుకీ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. ప్రత్యేకమైన 'ఏఐ' టెక్నాలజీని ఉపయోగించి ఒకేసారి ఎక్కువమంది కస్టమర్స్‌ని ఎంగేజ్ చేయడం, వారి చర్మ ఛాయకు అనుగుణమైన రంగు, డిజైన్.. తదితర విషయాల్లో సలహాలివ్వడానికి ఈ డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నారు. వీడియో కాల్స్ ద్వారా కొలతల్ని నమోదు చేసుకునే సదుపాయం కూడా కల్పిస్తున్నారు.

వి హబ్ సహకారం

హీలో బ్రాండ్ ప్రారంభించిన కొత్తలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంది. కరోనా ఆటంకాలు తనలోని ప్రతిభతో అధిగమించ గలిగారు మౌనా. ఆ సమయంలో టీ-హబ్ వారు రూ. 4 లక్షల గ్రాంట్స్ అందజేశారు. 2020లో వి హబ్ లోనూ ఇంక్యుబేట్ అయ్యాక వ్యాపారాభివృద్ధికి సంబంధించిన మెలకువల్ని పెంచుకున్నారు. అలాగే తన నెట్‌వర్క్‌ను విస్తృతం చేసుకోవడానికీ ఈ వేదికను ఉపయోగించుకున్నారు. 'వి హబ్ సహకారం తోనే నాకు 'సూపర్ ఉమన్' అనే మహిళా వ్యాపార వేత్తలకు సంబంధించిన రియాల్టీ షో ప్రోగ్రామ్‌లో పాల్గొనే అవకాశం వచ్చింది' అన్నారు. ఇందులో భాగంగా కొన్ని రౌండ్స్ కూడా పూర్తిచేశారు. అలాగే 'తెలంగాణ హ్యాండ్లూమ్ ఫ్యాషన్ షో'లో పాల్గొనే అవకాశం కూడా దక్కించుకున్నారు.



స్వీయ నమ్మకం కావాలి

వ్యాపారంలో అడుగడుగునా ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయి. స్వీయ నమ్మకంతో వాటన్నింటినీ దాటుకొని ముందుకు వెళ్లగలగాలి. మన ఆలోచనల్ని స్పష్టంగా, బలంగా మన పనితనంతో చూపాలి. దీనికి కుటుంబ ప్రోత్సాహం, మద్దతూ ముఖ్యమే. భర్త, ఇతర కుటుంబ సభ్యులందరి ప్రోత్సాహం మౌనాకు పూర్తి స్థాయిలో ఉంది. కాబట్టే తాను ఎంచుకున్న రంగంలో రాణించ గలుగుతున్నానని ఆమె గర్వంగా చెబుతున్నారు.

- లలితావర్మ,
9949672671



నల్లని ద్రాక్షతో...

కొన్ని రకాల ఆహార పదార్థాలు తినడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాం. వాటి వల్ల మనకు ప్రయోజనాలు అందుతాయి. అందుకే వాటిని సూపర్ ఫుడ్స్ అంటాం. గింజలు, సుగంధద్రవ్యాలు, ఇతర బెర్రీల్లా ద్రాక్ష పండ్లు కూడా మంచి ఆహారంగా పేరొందాయి. వీటిని యాంటీఆక్సిడెంట్ల ఖజానా అని చెప్పవచ్చు. వీటిలో చాలా రకాల యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ముఖ్యంగా చర్మ సంరక్షణకు ఇవి ఎంతగానో తోడ్పడతాయి.. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

- విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బీ6, ఫోలేట్‌లు ద్రాక్షలో పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ మన చర్మ ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎంతో అవసరం.
- ఈ పండ్లు క్యాన్సర్, అల్జీమర్స్, గుండె సమస్యలను తగ్గిస్తాయి.
- ద్రాక్ష పండ్లు ఎక్కువ మందిలో ఉన్న చర్మ సమస్యలైన మొటిమలు, ముడతలను తగ్గిస్తాయి.
- ద్రాక్ష పండ్లలోని పొటాషియం రక్తపోటును తగ్గిస్తుంది.
- మన శరీరంలోని ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గించే ప్రొటీన్లను విడుదల చేస్తాయి. ఈ ప్రొటీన్లు చర్మానికే కాదు.. కంటి చూపుకి కూడా ఎంతో మంచివి.
- ఈ పండులో వుండే రెస్వెరెట్రోల్ శరీరం నుంచి మెదడుకి వెళ్లే రక్త సరఫరా వేగాన్ని పెంచుతుంది. దీని వల్ల మెదడుకి ఎక్కువ మొత్తంలో రక్తం అంది చురుగ్గా పనిచేస్తుంది.
- శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని తొలగించడం ద్వారా వివిధ వ్యాధులు రాకుండా అడ్డుకోవడంతో పాటు చర్మంపై మొటిమలు, మచ్చలు రాకుండా చూస్తుంది. ఇంతకుముందు ఉన్నవాటిని తొలగిస్తుంది.
- ద్రాక్షలోని యాంటీఆక్సిడెంట్లు మన కీళ్లకు సాగే గుణాన్ని, శక్తిని అందిస్తాయి. అందుకే ఇవి మోకాళ్ల సమస్య ఉన్నవారికి కూడా చాలా మంచివి.
- ఇందులోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు రక్తనాళాలను కాస్త వెడల్పుగా మార్చి రక్తప్రసరణ సులువుగా, సజావుగా సాగేలా చేస్తాయి. అంతేకాదు.. ఇవి గుండె, చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి.

కొత్తగా మలుచుకోండి...

కొంతమందికి ఫ్యాషన్ అంటే విపరీతమైన ఇష్టం. తమకిష్టమైన చీరలు, అనార్కలి డ్రెస్సులు, చుడీదార్స్ పదే పదే కొంటుంటారు. పైగా వాటిని రెగ్యులర్‌గా వాడతారా అంటే.. అది కూడా డౌటే. రకరకాల వస్తువులు కూడా కొని బీరువాలో సర్దేస్తారు. అవి పాతబడకుండానే.. మళ్లీ కొత్తవి కొనేస్తారు. తర్వాత డబ్బు అనవసరంగా ఖర్చు పెట్టామని బాధపడుతుంటారు. అయితే పదే పదే కొత్త డ్రెస్సులు కొనే బదులు.. ఉన్నవాటితోనే అందమైన వార్డ్ రోబ్ తయారు చేసుకోవచ్చు. అదెలాగంటే...

- ప్రతీ నెల వార్డ్ రోబ్ సర్దుకొనే విధానంలో మార్పులు చేస్తే చాలా ఫలితాలుంటాయి. ఎప్పుడూ పాత దుస్తులనే చూస్తున్నారనే భావన కలగదు. రీ ఎరేంజ్ చేసేటప్పుడు నచ్చినవాటిని తొలి వరుసలో పెట్టి.. పెద్దగా నచ్చని వాటిని వెనుక వరుసలో పెట్టండి. అలాగే కొని వాడని దుస్తులను మొదటి వరుసలో పెట్టి.. ఎక్కువగా వాడిన వాటిని వెనుక వరుసలో పెట్టండి. ఇలా చేయడం వల్ల ఎప్పుడూ ఒకే వార్డ్ రోబ్‌ని చూస్తున్న ఫీలింగ్ కలగదు.
- వార్డ్ రోబ్‌కు మంచి లుక్ రావాలంటే.. నెలకు ఒకసారి కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు కొని వాడని మంచి దుస్తులు ఏవైనా ఉంటే వాటిని అడిగి తీసుకోండి. అలా అడిగి తీసుకున్న దుస్తులను మీరే మళ్లీ రీ డిజైన్ చేసి కొత్త ఫ్యాషన్ లుక్ ఇవ్వండి. ఇలా చేయడం వల్ల ఖర్చు కూడా కలిసొస్తుంది.



- వార్డ్ రోబ్ సర్దడం ఒక ఎత్తైతే.. కలర్ కాంబినేషన్ ఆధారంగా విభజించుకోవడం మరో ఎత్తు. అందుకే ఒకసారి మీ క్లోజెట్ మొత్తాన్ని తేరిపారా చూడండి. ఏ శారీకి ఏ బ్లౌజ్ మ్యాచ్ అవుందో.. ఏ మిడ్డీకి ఏ రంగు స్కర్ట్ మ్యాచ్ అవుతుందో ఒకసారి పరిశీలించండి. వాటికనుగుణంగా క్లోజెట్‌లో మార్పులు చేస్తే లుక్ అదిరిపోతుంది.
- వార్డ్ రోబ్‌లో దుస్తులతో పాటు ఫ్యాషన్ ఐటమ్స్, నగలు, ఆభరణాలు, జుమ్కీలు మొదలైన వాటికి చోటు కల్పించండి. మీరు దుస్తులను సెలెక్ట్ చేసుకొనేటప్పుడు అందుకు మ్యాచ్ అయ్యే వస్తువులను కూడా కచ్చితంగా ఎంపిక చేసుకోండి. ఇలా చేయడం వల్ల పదే పదే పాత దుస్తులనే ధరిస్తున్నారనే ఫీలింగ్ రాదు. వార్డ్ రోబ్‌కు కూడా కొత్త లుక్ వస్తుంది.
- పాత బట్టలను మళ్లీ కొత్తగా నచ్చినట్లు ఆల్టేరేషన్ చేసి మీరే కొత్త డిజైన్స్ తయారు చేయండి. ఇలా చేయడం వల్ల ఖర్చు కూడా కలిసొస్తుంది. అదేవిధంగా మీలో క్రియేటివిటీ కూడా డెవలప్ అవుతుంది.

రైట్...రైట్...

(మొదటిపేజీ తరువాయి)

శాసనమండలి ఈ బిల్లుకు ఆమోదం తెలిపాయి. బిల్లులోని ప్రధాన అంశాలను రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సభకు వివరించారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు కూడా ఈ బిల్లుపై మాట్లాడారు. అంతకుముందు గవర్నర్ తమిళసై సౌందరరాజన్ రవాణాశాఖ ఉన్నతాధికారులను రాజ్‌భవన్‌కు పిలిపించి, మరికొన్ని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి గవర్నర్‌కు బిల్లుపై ఉన్న సందేహాలను తీర్చారు. అనంతరం వారిముందే ఆమె బిల్లుపై సంతకం చేసి ఇచ్చారు. దాన్ని తీసుకొని వారు నేరుగా అసెంబ్లీకి వచ్చి, రవాణాశాఖ మంత్రితో చర్చించారు. శాసనసభ మరికొంచెం సేపట్లో ముగుస్తుందనగా ఈ అంశంపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుపై గవర్నర్ తెలిసీ తెలియక వివాదం కొనితెచ్చుకున్నారని అన్నారు. డీజిల్ ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్తున్నదని చెప్పారు. సంస్థను కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేశామనీ, డైనమిక్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా, సీనియర్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌ను చైర్మెన్‌గా నియమించామన్నారు. ఆర్టీసీ రోజుకు 40 లక్షల కిలోమీటర్లు తిరుగుతుందనీ, దీనికోసం రోజుకు ఆరు లక్షల లీటర్ల డీజిల్ అవసరమని వివరించారు. లీటర్‌కు రూ.45 కు పైగా రేటు పెరగడంతో రోజుకు రూ.2.5 కోట్లు నష్టం వస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ స్థితిగతులపై మంత్రివర్గ సమావేశంలో నాలుగు గంటలకు పైగా చర్చించామన్నారు. ప్రజారవాణా ప్రభుత్వాల సామాజిక బాధ్యత అనీ, దాన్ని తాము విస్మరించలేదన్నారు. ప్రభుత్వం నుంచి ఏటా రూ.1,500 కోట్లు బడ్జెట్‌లో పెట్టి ఇచ్చి సాకినా, కోలుకునే పరిస్థితి లేకపోయిందని చెప్పారు. ప్రభుత్వంలో విలీనం చేస్తే కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు పలు చిక్కులు పోతాయని భావించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. వద్దన్నోళ్లే ఇప్పుడు ఎలా తీసుకుంటారని కొందరు మాట్లాడుతున్నారనీ, వాళ్లను పట్టించుకోబోమన్నారు. ఆర్టీసీ ఆస్తులపై కన్నేశామని దుర్మార్గంగా మాట్లాడుతుంటే బాధేస్తుందన్నారు. ప్రజలకు ఆర్టీసీ ద్వారా మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తే సహజంగానే ఆర్టీసీ ఉద్యోగులకు కూడా జీతాలు, అలవెన్సులు పెరుగుతాయని వివరించారు. గవర్నర్ పనిలేని పనులు ఎందుకు పెట్టుకున్నారో తెలీదనీ, మొత్తానికి జ్ఞానోదయం అయ్యి సంతకం చేశారని చెప్పారు. ఊరికే క్లారిఫికేషన్స్ అడిగారనీ, ఏదేమైనా గవర్నర్‌కు ధన్యవాదాలు చెప్తున్నామని అన్నారు.

ఉద్యోగులు మాత్రమే విలీనం

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులు మాత్రమే విలీనం అవుతున్నారనీ, టీఎస్ఆర్టీసీ సంస్థ అలాగే ఉంటుందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. శాసనసభలో ఆయన ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఆర్టీసీని 9వ షెడ్యూల్‌లో చేర్చారనీ, ఆస్తుల పంపకం సహా పలు అంశాలపై విభజన ప్రక్రియ పూర్తికాలేదన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, జీతభత్యాలను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ప్రత్యేక చట్టం రూపొందిన తర్వాత ఐఏఎస్ అధికారి వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉంటారని వివరించారు. అప్పటి వరకు ఇప్పుడున్న సర్వీసు రూల్స్ కొనసాగుతాయని తెలిపారు. ఆస్తులన్నీ కార్పొరేషన్ పరిధిలోనే ఉంటాయన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల ఏటా రూ.3వేల కోట్ల ఆర్థికభారం పడుతుందని చెప్పారు. సంస్థలోని 43,035 మంది పర్మినెంట్ ఉద్యోగులు, 245 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ విలీనం ద్వారా లబ్ధిపొందుతారని అన్నారు. ఆర్టీసీ సంస్థ ఉంటుంది కాబట్టి సీసీఎస్ బకాయిలను చెల్లిస్తుందనీ, పీఆర్సీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అన్నీ నిబంధనల ప్రకారం పరిష్కరింపబడతాయని తెలిపారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌పై ఉద్యోగులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సంస్థలో పనిచేస్తున్న డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు యథావిధిగా కొనసాగుతారని చెప్పారు.

ధన్యవాదాలు-బాజిరెడ్డి గోవర్ధన్

టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని ఆ సంస్థ చైర్మెన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శాసనసభలో ఈ బిల్లుపై ఆయన మాట్లాడారు. అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నా, సంస్థను గాడిలో పెట్టలేకపోయామన్నారు. దీనికి డీజిల్ ధరల పెంపే ప్రధాన కారణమని చెప్పారు. నెలకు రూ.471 కోట్ల ఆదాయం వస్తే, ఖర్చు రూ.597 కోట్లుగా ఉందన్నారు. ప్రతినెలా నష్టం రూ.125 కోట్లు వస్తున్నదని వివరించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

మోడీ హయాంలో ఆర్థిక స్థితి దుర్భరం

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. ప్రజల జీవనోపాధి తదితర సమస్యలపై వామపక్షాలతో చర్చించి, ఆందోళన కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ, సంయుక్త కిసాన్ మోర్చా ఉమ్మడిగా పిలుపు ఇచ్చిన ఆందోళనలకు కేంద్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు పెరుగుతున్న తీరుపై కేంద్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని, మహిళా సంఘం నిర్వహించే ర్యాలీకి మద్దతు ప్రకటించిందని తెలిపారు.

బీజేపీ వ్యతిరేక ఓటు చీలకుండా వ్యూహ రచన

"ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై చర్చించాం. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఏకాకిని చేసి ఓడించడానికి ఎలాంటి ఉమ్మడి ప్రయత్నాలు చేయాలనేదానిపై చర్చించాం. ఆ ప్రక్రియ కొనసాగుతోంది. సంప్రదింపులు జరుగుతున్నాయి. ముంబయిలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1న జరగబోయే ఇండియా వేదిక సమావేశంలో మరిన్ని పార్టీలు చేరే అవకాశం ఉంది. అన్ని కూటములు, పొత్తులు, సీట్ల పంపకాలు, అవగాహనలు రాష్ట్ర స్థాయిల్లోనే ఉండాలని అన్ని పార్టీలు అంగీకరించాయి. రాష్ట్ర స్థాయిల్లో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పరిస్థితి ఉంది. తదనుగుణంగా బీజేపీ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు వ్యూహ రచన చేస్తున్నాం. కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య పోటీ ఉంది. పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష కూటమి, కాంగ్రెస్, ఇతర లౌకిక పార్టీలు టీఎంసీ, బీజేపీలతో తలపడనున్నాయి. బీహార్‌లో మహా కూటమి, మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడి, తమిళనాడులో లౌకిక కూటమి ఇలా ప్రతి రాష్ట్రంలో భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్ర స్థాయిల్లో బీజేపీ వ్యతిరేక ఓటును గరిష్ఠం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. బీజేపీ వ్యతిరేక ఓటును సమన్వయం చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు చేసుకున్న ఒప్పందమే భారత్ కూటమి. లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిల్లో ఎటువంటి కూటమి లేదు" అని తెలిపారు.

గందరగోళం మధ్య కీలక బిల్లుల ఆమోదం సరికాదు

గందరగోళం మధ్య పార్లమెంట్‌లో కీలక బిల్లులను ఆమోదించడం దారుణమని విమర్శించారు. మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ జవాబుదారీతనంగా లేకపోవడమే పార్లమెంట్ అంతరాయాలకు కారణమని పేర్కొన్నారు. భారీ స్థాయిలో అడవిని నిర్మూలించడం, అడవి ప్రాంతాల్లో ప్రయివేట్ మైనింగ్‌కు అనుమతి ఇస్తూ తీసుకొచ్చిన అటవీ సంరక్షణ సవరణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించుకున్నారని, దీనిపై రాబోయే రోజుల్లో భారీ పోరాటాలు జరుగుతాయని హెచ్చరించారు. అటవీ నిర్మూలన వాతావరణ మార్పులపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని, గతంలో ఎన్నడూ లేనంతంగా అకాల వరదలు, వర్షాలు, భూ కంపం, కొండచరియలు విరిగిపడటం, తీవ్రమైన వేడి వంటి వాతావరణ ప్రభావ చర్యలతో ప్రజలు ఇప్పటికే ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నియంత్రణంలో ఉండే ఖనిజాలు మరి ముఖ్యంగా లిథియం వంటి మైనింగ్‌ను ప్రయివేటీకణ చేస్తూ బిల్లు ఆమోదించారని విమర్శించారు. భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీకి అవసరమైన బ్యాటరీ ఉత్పత్తిలో కీలకమై లిథియంను కార్పొరేట్ వ్యక్తుల మరి ముఖ్యంగా బహుల జాతి కంపెనీల చేతులకు అందజేస్తున్నారని దుయ్యబట్టారు. ఇది దేశ ప్రయోజనాలకు నష్టం చేస్తుందని అన్నారు. ఇలాంటి బిల్లులను ఆమోదించి, దేశ సంపదను దోచుకోవడానికి అనుమతి ఇస్తున్నారని విమర్శించారు.

రాహుల్ గాంధీపై అనర్హత ఎత్తివేయాలి

ఇప్పుడు ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకునేందుకు మోడీ ప్రభుత్వం క్రిమినల్ పరువు నష్టం కేసుల మార్గాన్ని ఎంచుకుందని ధ్వజమెత్తారు. ఈడీ, సీబీఐ తరువాత ఇప్పుడు మరొక కొత్త మార్గాన్ని అనుసరిస్తుందని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కోర్టు ఆదేశాలను చూపించి రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేశారని, కానీ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు రాహుల్ గాంధీకి అనుకూలంగా తీర్పు ఇచ్చినా ఆయన పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరించకపోవడం దారుణమన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఒక్కటే ఇవ్వలేదని, కింది కోర్టుల విచారణ, పరిశీలనపై తీవ్రంగా వ్యాఖ్యలు చేసిందని తెలిపారు. గరిష్ట శిక్షకు గల కారణాలు కూడా తెలపకుండా కింది కోర్టు తీర్పు ఇచ్చిందని సుప్రీం కోర్టు పేర్కొందన్నారు. కింది కోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధించిందని, ఏ విధంగా వేగవంతంగా ఆయనపై అనర్హత వేటు వేశారో, అదే వేగంతో ఆయనపై అనర్హత వేటు ఎత్తివేయాలని అన్నారు.

హర్యానాలో బీజేపీ బుల్డోజర్ రాజకీయాలు

హర్యానా బీజేపీ ప్రభుత్వం అల్లర్ల అణచివేత పేరుతో మైనార్టీలను హించడం సరికాదన్నారు. వివక్షాపూరిత అరెస్టులు, బుల్డోజర్ రాజకీయలను కేంద్ర కమిటీ ఖండించిందని అన్నారు. చాలా మంది వద్ద ఆస్తి పత్రాలు ఉన్నప్పటికీ, కూల్చివేతకు వ్యతిరేకంగా స్టే ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ కూల్చివేతలు యథాతథంగా కొనసాగుతున్నాయని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే మతోన్మాద ఘర్షణలను రేపుతోందని ధ్వజమెత్తారు. సాధారణ పరిస్థితులు పునరుద్ధరించి, శాంతిని స్థాపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, కానీ మైనార్టీ వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని మత విభజనకు అవకాశం కల్పిస్తుందని విమర్శించారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం శాంతి భద్రతలకు, మత సామరస్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. దీన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని, మతోన్మాద ఘర్షణలకు పాల్పడిన వారిని శిక్షించాలని అన్నారు. తప్పు ఎవరు చేశారో వారిపై చర్యలు తీసుకోవాలని, అంతేతప్ప ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకొని బుల్డోజర్ రాజకీయాలు చేయడం లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో అంగీకరించదగినది కాదని పేర్కొన్నారు.

బీరెన్ సర్కార్‌కు షాక్..

(మొదటిపేజీ తరువాయి)

గత మే నెల నుంచి ఉద్రిక్తత కొనసాగుతోంది. రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాకాండ, మూడు నెలలు గడిచినా సాధారణ స్థితికి రాని నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్ర ప్రభుత్వంలో కుకీ ప్రజా కూటమికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. బీరెన్ ప్రభుత్వం నుంచి మద్దతు ఉపసంహరించుకున్న ఇద్దరు కేపీఏ శాసనసభ్యులు కిమ్నియో హాంగ్‌షింగ్ (సకుల్) , చిన్లుంతంగ్ (సింగత్).

అసెంబ్లీ సమావేశాలకు నో...

ఆగస్టు 21న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో కుకీ పీపుల్స్ అలయన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. మణిపూర్ క్యాబినెట్ ఆగస్టు 21 నుంచి అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించాలని గవర్నర్ అనుసూయా ఉయికేని సిఫారసు చేసింది, అయితే చాలా మంది కుకీ శాసనసభ్యులు సమావేశానికి హాజరయ్యే అవకాశం లేదు.

ఇంతకుముందు, కుకీ పీపుల్స్ అలయన్స్ ప్రెసిడెంట్ టోంగ్‌మాంగ్ హౌకిప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న హింస , ప్రత్యేక పరిపాలనకు సంబంధించి కుకీ కమ్యూనిటీ డిమాండ్లపై ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం కాలేదు. దీని కారణంగా కుకీ-జోమి-హమర్ శాసనసభ్యులకు అసెంబ్లీ సమావేశం చేరడం సాధ్యం కాదు.

బీజేపీ ప్రభుత్వానికి ఎలాంటి ముప్పు లేనప్పటికీ

కేపీఏ మద్దతు ఉపసంహరించుకున్నప్పటికీ రాష్ట్రంలోని సీఎం ఎన్ బీరెన్ సింగ్, బీజేపీ ప్రభుత్వానికి ఎలాంటి ముప్పు లేదు. అసెంబ్లీలో బీజేపీకి గరిష్టంగా 32 మంది సభ్యులు ఉన్నందున, ఐదుగురు ఎన్‌పీఎఫ్ ఎమ్మెల్యేల మద్దతు కూడా ఉంది. ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా బీజేపీతో ఉన్నారు, అటువంటి పరిస్థితిలో, 60 మంది సభ్యుల అసెంబ్లీలో బీజేపీ (ఎన్డీఏ)కి ఇప్పటికే 40 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు, ఇది ప్రభుత్వాన్ని మెజారిటీలో ఉంచుతోంది.

మణిపూర్‌లో ఆగని మూక దాడులు

మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. పశ్చిమ ఇంఫాల్ జిల్లా లాంగోల్ గేమ్స్ గ్రామంలోశనివారం రాత్రి అల్లరి మూక దాడి చేసినట్టు ఆదివారం అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 15 నివాసాలు తగలబెట్టగా.. ఒకరు గాయపడ్డారని చెప్పారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, అల్లరి మూకను చెదరగొట్టేందుకు పోలీసులు పలు రౌండ్లు టియర్ గ్యాస్ ప్రయోగించాల్సి వచ్చిందని వివరించారు. కాల్పుల్లో 45 ఏండ్ల వ్యక్తి గాయపడ్డాడని, ఎడమ తొడపై బుల్లెట్ గాయమైన అతనిని రిమ్స్ ఆస్పత్రిలో చేర్చామని తెలిపారు. ప్రస్తుతం అతను ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని చెప్పారు. ఇంఫాల్ ఈస్ట్ జిల్లా చెకాన్‌లో ఓ పెద్ద వాణిజ్య సముదాయానికి దుండగులు నిప్పుపెట్టారు.

కాంక్రీట్ జంగిల్ !

(మొదటిపేజీ తరువాయి)

బ్రెజిల్ తర్వాతి స్థానం మనదే. ఇదంతా 'అభివృద్ధి' పేరిట జరుగుతున్న దోపిడీ అనే చెప్పాలి. 2018 తర్వాత పర్యావరణ మంత్రిత్వ శాఖ 88,903 హెక్టార్ల అటవీ భూమిని రోడ్ల నిర్మాణం, మైనింగ్, రైల్వే లైన్ల ఏర్పాటు నీటిపారుదల ప్రాజెక్టులు వంటి ఇతర అవసరాల కోసం ధారాదత్తం చేసింది. వాతావరణం వేడెక్కడానికి ప్రధాన కారణం అడవుల నరికివేతే. ఉష్ణోగ్రతలు పెరగడానికి ప్రధాన కారణమైన గ్రీన్‌హౌస్ వాయువులను కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహించడం ద్వారా చెట్లు అడ్డుకుంటాయి. అలాంటి సహజ సంపదను అభివృద్ధి పేరుతో నాశనం చేస్తూ పోతే వాతావరణంలో పెను మార్పులు సంభవించి జీవకోటి మనుగడకు విఘాతం కలుగుతుంది. అటవీ ప్రాంతాన్ని ఇతర అవసరాల కోసం వినియోగించుకునేందుకు అనుమతిస్తున్న సవరణ బిల్లు బడా పారిశ్రామికవేత్తలకు వరంలా పరిణమించింది. మణిపూర్‌లో మైతీలు, కుకీల మధ్య జరుగుతున్న ఘర్షణలకు కారణం కూడా అటవీ భూములే. వీటిపై ఆధిపత్యం కోసం ఈ జాతులు రెండూ తలపడుతున్నాయి.

ఏం జరుగుతుంది?

సవరణ బిల్లు విషయానికి వస్తే 'అడవులు' అనే పదాన్ని అది పునర్నిర్వచించింది. చట్టంలో నోటిఫై అయిన అటవీ ప్రాంతానికి మాత్రమే ఈ బిల్లు రక్షణ కల్పిస్తుంది. ఇప్పటి వరకూ ప్రభుత్వ రెవెన్యూ రికార్డులలో ఉన్న అటవీ భూములకు ఇకపై ఎంత మాత్రం రక్షణ లభించదు. పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలు మైనింగ్ కంపెనీల బారిన పడతాయి. జాతీయ సరిహద్దుకు వంద కిలోమీటర్ల పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్మించుకోవచ్చు.

అన్నింటికంటే దారుణమేమంటే టూరిజం, జంతు ప్రదర్శన శాలలు వంటి అటవీ యేతర ప్రాజెక్టులను అభివృద్ధి చేసుకోవచ్చు. సవరించిన బిల్లు అమలులోకి వస్తే రెండు లక్షల చదరపు కిలోమీటర్ల అటవీ భూమి రక్షణ కోల్పోతుందని పర్యావరణవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇది చట్టానికి సవరణ కాదని, మొత్తంగా కొత్త చట్టాన్నే తీసుకొచ్చారని 400 మందికి పైగా పర్యావరణవేత్తలు సంబంధిత మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. అయితే వారి గోడు పట్టించుకునేది ఎవరు?

పాక్‌లో పట్టాలు తప్పిన రైలు..

33 మంది మరణించగా, 80 మంది గాయపడ్డారు. అక్కడి మీడియా కథనం ప్రకారం, షాజాద్‌పూర్ , నవాబ్‌షా మధ్య ఉన్న సహారా రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారిని నవాబ్‌షాలోని పీపుల్స్ మెడికల్ హాస్పిటల్‌లో చేర్చారు. రైలు పట్టాలు తప్పడానికి కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాదం తర్వాత సమీపంలోని ఆస్పత్రుల్లో ఎమర్జెన్సీ ప్రోటోకాల్‌ను అమలు చేశారు. దెబ్బతిన్న బోగీల నుంచి ఇప్పటి వరకు 33 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్టు పాకిస్తాన్ రైల్వే డిప్యూటీ సూపరింటెండెంట్ మహమూద్ రెహ్మాన్ ధ్రువీకరించారు. రైలు వేగం అంతగా లేదని ప్రాథమిక విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. ఆ మార్గంలో వెళ్లే రైళ్లను తాత్కాలికంగా నిలిపివేసినట్టు రైల్వే అధికారులు చెప్పారు.

రైల్వేస్టేషన్ల ఆధునీకరణకు శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం వర్చువల్‌లో శంకుస్థాపన చేశారు. తొలిదశ అభివృద్ధి చేసే స్టేషన్లలో.. ఆదిలాబాద్, భద్రాచలం రోడ్, హఫీజ్‌పేట, హైటెక్‌సిటీ, ఉప్పుగూడ, హైదరాబాద్, కరీంనగర్, జనగామ, కామారెడ్డి, కాజీపేట, ఖమ్మం, మధిర, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, మలక్‌పేట, మల్కాజిగిరి, నిజామాబాద్, రామగుండం, తాండూరు, యాదాద్రి (రాయగిరి), జహీరాబాద్ ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గవర్నర్ తమిళి సై, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో నియోజకవర్గ ఎంపీలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని రైల్వేస్టేషన్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మళ్లీ..ఓటమే

మళ్లీ పరాజయమే. రెండో టీ20లోనూ భారత్ ఓటమి చెందింది. 153 పరుగుల ఛేదనలో విండీస్ ఒత్తిడిని జయించింది. 18 బంతుల్లో 21 పరుగులు చేయాల్సిన స్థితిలో రెండు వికెట్లే చేతిలో ఉండగా.. కరీబియన్ టెయిలెండర్లు రాణించారు. మరో ఏడు బంతులు ఉండగానే ఆతిథ్య జట్టుకు మెరుపు విజయం అందించారు. ఐదు మ్యాచుల సిరీస్‌లో విండీస్ 2-0 ఆధిక్యం సాధించింది.

- 153 టార్గెట్ ఛేదించిన విండీస్
- రెండో టీ20లో భారత్ పరాజయం



నవతెలంగాణ-ప్రావిడెన్స్

ఐపీఎల్ స్టార్స్‌పై సీపీఎల్ స్టార్స్ మళ్లీ పైచేయి సాధించారు. ఉత్కంఠగా సాగిన రెండో టీ20లో ఆతిథ్య వెస్టిండీస్ 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. 153 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఛేదనలో నికోలస్ పూరన్ (67, 40 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సులు) ధనాధన్ అర్థ సెంచరీతో చెలరేగాడు. రోవ్‌మాన్ పావెల్ (21, 19 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), షిమ్రోన్ హెట్‌మయర్ (22, 22 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. ఇన్నింగ్స్ 16వ ఓవర్లో మూడు వికెట్లు పడగొట్టిన యుజ్వేంద్ర చాహల్.. మ్యాచ్‌లో భారత్‌ను రేసులోకి తెచ్చాడు. కానీ టెయిలెండర్లు అకీల్ హుసేన్ (16 నాటౌట్, 10 బంతుల్లో 2 ఫోర్లు), అల్జారీ జొసెఫ్ (10 నాటౌట్, 8 బంతుల్లో 1 సిక్స్) భారత ఆశలను ఆవిరి చేశారు. డెత్ ఓవర్లలో అర్షదీప్ సింగ్, ముకేశ్ కుమార్ నిరాశపరిచారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ హైదరాబాదీ యువ బ్యాటర్ తిలక్ వర్మ (51, 41 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో 152/7 మెరుగైన స్కోరు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్ (27, 23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), కెప్టెన్ హార్దిక్ పాండ్య (24, 18 బంతుల్లో 2 సిక్సులు) రాణించారు. ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో మూడో టీ20 ఇదే స్టేడియంలో మంగళవారం జరుగనుంది.

తిలక్ వర్మ షో :

స్లో వికెట్‌పై టాస్ నెగ్గిన టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు మరోసారి శుభారంభం అందించటంలో విఫలమయ్యారు. శుభ్‌మన్ గిల్ (7) నిరాశపర్చగా.. సూర్యకుమార్ యాదవ్ (1) రనౌట్‌తో భారత్ ఒత్తిడిలో పడింది. 18 పరుగులకే రెండు వికెట్లు చేజార్చుకున్న భారత్.. ఆ తర్వాత అంత దూకుడు చూపించలేదు. కానీ ఓ ఎండ్‌లో తిలక్ వర్మ (51) సూపర్ షో భారత్‌ను ఆదుకుంది. ఇషాన్ కిషన్‌తో కలిసి మూడో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నమోదు చేసిన తిలక్ .. ఐదు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 39 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. సంజు శాంసన్ (7) విఫలమైనా.. కెప్టెన్ హార్దిక్ పాండ్య (24) రెండు సిక్సర్లతో ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. చివర్లో అక్షర్ పటేల్ (14), అర్షదీప్ సింగ్ (6 నాటౌట్), రవి బిష్ణోయ్ (8 నాటౌట్) విలువైన పరుగులు జోడించారు. విండీస్ బౌలర్లలో హొసేన్, జొసెఫ్, షెఫర్డ్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు.

స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : 152/7 (తిలక్ వర్మ 51, కిషన్ 27, పాండ్య 24, జొసెఫ్ 2/28)

వెస్టిండీస్ ఇన్నింగ్స్ : 155/8 (పూరన్ 67, హెట్‌మయర్ 22, పాండ్య 3/35, చాహల్ 2/19)

రన్నరప్ ప్రణయ్

- ఫైనల్లో పోరాడి ఓడిన కేరళ స్టార్
- విజేతగా వెంగ్ హాంగ్ యాంగ్
- ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్



సిడ్నీ (ఆస్ట్రేలియా) : భారత వెటరన్ షట్లర్, వరల్డ్ నం.9 హెచ్. ఎస్ ప్రణయ్ సీజన్లో రెండో టైటిల్ వేటలో తడబాటుకు గురయ్యాడు. మలేషియా మాస్టర్స్ టోర్నీ పతక పోరులో చైనా షట్లర్ వెంగ్ హాంగ్ యాంగ్‌ను ఓడించి.. ఆరేండ్ల డబ్ల్యూబీఎఫ్ టైటిల్ దాహం తీర్చుకున్న హెచ్.ఎస్ ప్రణయ్.. తాజాగా అదే ప్రత్యర్థి చేతిలో ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 ఫైనల్లో పరాజయం పాలయ్యాడు. 90 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన టైటిల్ పోరులో 9-21, 23-21, 20-22తో హెచ్.ఎస్ ప్రణయ్ టైటిల్ చేజార్చుకున్నాడు. వరల్డ్ నం.24 వెంగ్ హాంగ్ యాంగ్‌తో ఫైనల్లో ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ప్రణయ్.. తొలి గేమ్‌లో పూర్తిగా తేలిపోయాడు. కానీ క్వార్టర్‌ఫైనల్లో వరల్డ్ నం.2, టాప్ సీడ్ ఆంటోని గింటింగ్‌పై సహా పలు కీలక మ్యాచుల్లో ప్రణయ్ తొలి గేమ్‌లో తడబాటుకు లోనైనా.. ఆ తర్వాత అద్వితీయ ప్రదర్శనతో పుంజుకున్నాడు. అదే ఫార్ములా ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లోనూ అనుసరిస్తునాడని అనిపించింది. నిర్ణయాత్మక గేమ్‌లోనూ ప్రణయ్ గెలుపు గీతకు చేరువగా నిలిచినా.. ఆఖర్లో ఊహించని రీతిలో కేరళ స్టార్ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మహిళల సింగిల్స్‌లో బీవెన్ జాంగ్ (అమెరికా), మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫెంగ్ యాన్ జె, డాంగ్ పింగ్ (చైనా)..మెన్స్ డబుల్స్‌లో మిన్, జే (దక్షిణ కొరియా), మహిళల డబుల్స్‌లో కిమ్, కాంగ్ (దక్షిణ కొరియా) చాంపియన్లుగా నిలిచారు.

మెన్స్ సింగిల్స్ ఫైనల్లో ప్రణయ్ పోరాడి ఓడాడు. తొలి గేమ్‌ను 9-21తో చెత్తగా కోల్పోయినా.. రెండో గేమ్‌లో గట్టిగా పుంజుకున్నాడు. టైబ్రేకర్‌లో 23-21తో రెండో గేమ్‌ను గెల్చుకున్నాడు. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లాడు. ఇక డిసైడర్‌లో ప్రణయ్ ప్రతాపం చూపించాడు. మలేషియా మాస్టర్స్ ఫలితం పునరావృతం అవుతున్నట్టే అనిపించింది. 19-14తో ఐదు పాయింట్ల ఆధిక్యంలో నిలిచిన ప్రణయ్ టైటిల్‌కు మరో రెండు పాయింట్లు దూరంలో నిలిచాడు. ఇక్కడే వెంగ్ హాంగ్ యాంగ్ మ్యాజిక్ షో చేశాడు. వరుసగా పాయింట్లు కొల్లగొట్టిన చైనా షట్లర్.. ప్రణయ్‌కు కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఐదు పాయింట్ల అంతరం చెరిపేసిన వెంగ్ హాంగ్ యాంగ్.. ప్రణయ్‌ను మ్యాచ్ పాయింట్ వద్ద నిలువరించి మరీ టైటిల్ కొట్టాడు. టైబ్రేకర్‌లో 22-20తో మూడో గేమ్‌ను వెంగ్ సొంతం చేసుకున్నాడు. దీంతో హెచ్.ఎస్ ప్రణయ్ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.



పవర్ దంగల్

- అధ్యక్ష బరిలో బ్రిజ్‌భూషణ్ అనుచరుడు సంజయ్ సింగ్
- రెజ్లింగ్ కుటుంబం మద్దతుతో అనిత షియోరాన్
- 12న భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ

భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అంతిమ దంగల్‌కు సిద్ధమవుతోంది. బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ అనుచరుడు సంజయ్ సింగ్, మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసులో కీలక సాక్షి, కామన్‌వెల్త్ క్రీడల మాజీ చాంపియన్ అనిత షియోరాన్‌లు డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్ష పదవి రేసులో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 12న డబ్ల్యూఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు జరుగనుండగా.. శనివారంతో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి మహేశ్ మిట్టల్ కుమార్ సోమవారం ఎన్నికల్లో పోటీపడనున్న అభ్యర్థుల జాబితాను అధికారికంగా వెల్లడించనున్నారు.

మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్, అతడి కుటుంబ సభ్యులు ఎన్నికల్లో పోటీ చేయకుండా కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ నిలువరించింది. కానీ రెజ్లింగ్ సమాఖ్యలో తిరుగులేని పట్టు సాధించిన బ్రిజ్ భూషణ్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో 15 స్థానాలకు తన అనుచరులను బరిలో నిలిపాడు. ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఏకగ్రీవ అభ్యర్థులను ఖరారు చేస్తారనే ఊహాగానాలు వినిపించినా.. గత వారం రాష్ట్ర సంఘాలతో సమావేశమైన బ్రిజ్‌భూషణ్ సింగ్ ఎన్నికల బరిలో నిలిచేందుకే మొగ్గు చూపాడు. ఇక బ్రిజ్‌భూషణ్ హయాంలో సంయుక్త కార్యదర్శిగా పని చేసిన సంజయ్ సింగ్‌ను బ్రిజ్ భూషణ్ స్వయంగా అధ్యక్ష పదవి పోటీకి ఎంపిక చేశారు. మరోవైపు జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగిన వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పూనియా సహా రెజ్లింగ్ కుటుంబం మద్దతుతో అనిత షియోరాన్ బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియటంతో అధ్యక్ష బరిలో సంజయ్ సింగ్, అనిత షియోరాన్‌లు మాత్రమే మిగిలారు.

ఏకపక్షమే..!

బ్రిజ్‌భూషణ్, అతడి కుటుంబ సభ్యులను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించినా.. భారత రెజ్లింగ్ సమాఖ్య మరో నాలుగేండ్లు బిజెపి ఎంపీ కనుసన్నల్లోనే నడువనుంది. డబ్ల్యూఎఫ్ఐలో 25 అనుబంధ సంఘాలు ఉండగా.. ఎన్నికల ప్రక్రియలో 24 రాష్ట్ర సంఘాలు ఓటు హక్కు వినియోగించుకోనున్నాయి. ప్రతి రాష్ట్ర సంఘం నుంచి ఇద్దరికి ఓటు హక్కు ఉంటుంది. ఓటు వేయనున్న 24 రాష్ట్ర రెజ్లింగ్ సంఘాల్లో ఏకంగా 20 సంఘాలు బ్రిజ్‌భూషణ్‌కు బహిరంగంగా మద్దతు పలుకుతున్నాయి. దీంతో అధ్యక్షుడు సహా 15 మందితో కూడిన ఎగ్జిక్యూటివ్ ప్యానల్‌కు బ్రిజ్ భూషణ్ అనుచరులే ఎన్నిక కానున్నారు!. ప్రధాన కార్యదర్శి పదవికి రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు (ఆర్ఎస్‌పీబీ) కార్యదర్శి ప్రేమ్ చంద్‌తో బ్రిజ్‌భూషణ్ అనుచరుడు దర్శన్ లాల్ పోటీపడనున్నాడు. ఉత్తరాఖాండ్ రెజ్లింగ్ సంఘం కార్యదర్శి, బ్రిజ్‌భూషణ్ అత్యంత సన్నిహితుడు సత్యపాల్ సింగ్ దేశ్వాల్ కోశాధికారి పదవికి పోటీపడుతున్నాడు. ఇతడికి వెటరన్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్ దుశ్యంత్ శర్మ నుంచి పోటీ ఉంది. ఉపాధ్యక్ష పదవి రేసులో ఐడి నానావతి (గుజరాత్), దేవేంద్ర కడియన్ (హర్యానా) నిలిచారు.

పాకిస్థాన్ వస్తోంది..!

భారత పర్యటనకు పాక్ ప్రభుత్వం అనుమతి



కరాచీ : 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లో పోటీపడేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌లో అడుగుపెట్టనుంది. ఈ మేరకు భారత పర్యటనకు ఆ దేశ విదేశాంగ శాఖ నుంచి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అనుమతి లభించింది. ఈ మేరకు పాకిస్థాన్ విదేశీ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'క్రీడలను రాజకీయంతో ముడిపెట్టవద్దని పాకిస్థాన్ విధానం. అందుకే, 2023 ఐసీసీ క్రికెట్ వరల్డ్‌కప్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ జట్టును భారత పర్యటనకు పంపుతున్నాం. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలు.. పాక్ అంతర్జాతీయ క్రీడా విధానాలకు అడ్డుపడకూడదని మా భావన. భారత్‌లో పాక్ క్రికెట్ జట్టు భద్రతపై మాకు లోతైన అభ్యంతరాలు ఉన్నాయి. ఈ అంశాలను ఐసీసీ వద్ద పీసీబీ ప్రస్తావించనుంది. భారత పర్యటనలో పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు పూర్తి భద్రత కల్పిస్తారని భావిస్తున్నామని' ప్రకటనలో విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది. 2023 ప్రపంచకప్‌లో భాగంగా నేరుగా హైదరాబాద్‌కు చేరుకోనున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టు.. ఉప్పల్‌లో రెండు వార్మప్ మ్యాచులు సహా గ్రూప్ దశలో రెండు మ్యాచులు ఆడనుంది. ఆ తర్వాత భారత్‌తో మెగా పోరు కోసం అహ్మదాబాద్‌కు వెళ్లనుంది.

పల్లెల నుంచి ప్రపంచ చాంపియన్లు

క్రీడా విప్లవంలో కలిసి రావాలి

- స్పోర్ట్స్ హాస్టలర్స్ ఆత్మీయ సమ్మేళనంలో శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్



నవతెలంగాణ-హైదరాబాద్

పాలనను ప్రజా ఉద్యమంగా నడిపిస్తూ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మలిచిన సీఎం కేసీఆర్.. తెలంగాణలో క్రీడా విప్లవానికి సైతం బాటలు వేశారని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. 'పల్లెల నుంచి ప్రపంచ చాంపియన్లు రావాలనేది సీఎం కేసీఆర్ ఆశయం. వ్యవసాయ రంగం తొమ్మిదేండ్లలో పంటల కేంద్రంగా మారినట్టే.. రానున్న కాలంలో క్రీడా రంగం సైతం పతకాల పంట పండిస్తూ చాంపియన్ల కార్ఖానాగా తెలంగాణ వెలుగొందాలి. ఆ దిశగా శాట్స్ ప్రణాళికలు రూపొందించి ముందుకెళ్తుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన రాష్ట్ర క్రీడాకారుల విజయ గాథలను డాక్యుమెంటరీ, పుస్తకాల రూపంలో యువతకు అందించే ప్రయత్నం చేస్తున్నాం. కేసీఆర్ శ్రీకారం చుట్టిన క్రీడా విప్లవంలో అందరూ భాగస్వామ్యం కావాలి' అని ఆంజనేయ గౌడ్ తెలిపారు. నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగిన స్పోర్ట్స్ హాస్టలర్స్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన శాట్స్ చైర్మెన్ ఈ సందర్భంగా మాట్లాడారు.

నవచిత్రం

యూనిక్ కాన్సెప్ట్

సోహైల్, రూపా కొడవయూర్ జంటగా మైక్ మూవీస్ బ్యానర్ పై అప్పిరెడ్డి, రవి రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'మిస్టర్ ప్రెగ్నెంట్'. శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 18న విడుదలకు



సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో నాగార్జున విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మిస్టర్ ప్రెగ్నెంట్ అనగానే మగవాళ్లు ప్రెగ్నెంట్ ఎలా అవుతారు?, అది సినిమాలో ఎలా చూపించారు అనే ఆసక్తి కలిగింది. ట్రైలర్ చాలా బాగుంది. ట్రైలర్ చూశాక సినిమా చూడాలనే ఆసక్తి ఏర్పడింది. అలాగే ట్రైలర్ ఎమోషనల్‌గా ఉంది. దర్శకుడు శ్రీనివాస్‌కు ఇది ఫస్ట్ మూవీ. ఆయనే స్క్రిప్ట్ రాశాడు. డిఫికల్ట్ సబ్జెక్ట్ ఇది. బాగా తెరకెక్కించాడని అర్థమవుతోంది. ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్' అని చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ, 'ఈ సినిమా కొత్తగా ఉంటుంది, యూనిక్ కాన్సెప్ట్‌తో చేశాం' అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, 'ఈ కథ చెప్పినప్పుడు చాలా మంది ప్రొడ్యూసర్స్ యాక్సెప్ట్ చేసేందుకు భయపడ్డారు. కానీ అప్పిరెడ్డి, రవిరెడ్డి, వెంకట్ ఈ కథను నమ్మి..చేస్తే ఇలాంటి డిఫరెంట్ మూవీనే చేయాలని ఈ సినిమా చేశారు' అని తెలిపారు. 'చాలా మంచి మూవీ. ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ రెండూ ఉంటాయి. ఈ సినిమా చూశాక ఇంటికి వెళ్లి అమ్మను హగ్ చేసుకుంటారు' అని హీరో సోహైల్ చెప్పారు.



చైతన్యరావ్, హృతికా శ్రీనివాస్, సి.కళ్యాణ్

కొత్తగా పెళ్ళైన జంట కథ..

చైతన్య రావ్, హృతికా శ్రీనివాస్ హీరో, హీరోయిన్లుగా గౌతమ్స్ ఈగల్ ఎంటర్‌టైన్మెంట్ ప్రై.లి బ్యానర్‌పై సాయి తేజ దర్శకత్వంలో ఎం.గౌతమ్ నిర్మాతగా రూపొందుతోన్న చిత్రం ఆదివారం ఉదయం లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత సి.కళ్యాణ్ క్లాప్ కొట్టగా, ఎఫ్‌డీసీ చైర్మన్ అనీల్ కుర్మాచలం కెమెరా స్విచ్ ఆన్ చేశారు. బెక్కం వేణు గోపాల్ గౌరవ దర్శకత్వం వహించారు.

నిర్మాత ఎం.గౌతమ్, సి.కళ్యాణ్ చేతుల మీదుగా డైరెక్టర్ స్క్రిప్ట్‌ను అందుకున్నారు. నిర్మాత రాచాల యుగంధర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. అలాగే పలువురు సినీ సెలబ్రిటీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎం.గౌతమ్ మాట్లాడుతూ, 'కొత్తగా పెళ్లైన జంటలో భర్త కొన్ని అనుకోని పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దాన్ని తనెలా హ్యాండిల్ చేశాడనే కథాంశంతో సినిమా రూపొందనుంది. మంచి కామెడీ, లవ్, ఎమోషన్స్‌తో ఫ్యామిలీ ఆడియెన్స్, యూత్‌ను ఆకట్టుకునే అంశాల మేళవింపుగా సినిమా ఆకట్టుకోనుంది' అని తెలిపారు.

కృష్ణ చైతన్య, సాయి శ్రీనివాస్, సుదర్శన్, మహేష్ అచంట, మహేష్ విట్టా, రాజేష్ ఉల్లి, షిన్నింగ్ ఫణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మోహన్ పున్న, లైన్ ప్రొడ్యూసర్: వంశీ కృష్ణ, సినిమాటోగ్రఫీ: పి.సి.మౌళి, ఎడిటర్: విజయ్ ముక్తావరపు, మ్యూజిక్: గ్యాని, ఆర్ట్: రామాంజనేయులు, కొరియోగ్రాఫర్: జెడి మాస్టర్.

ఘనంగా సర్కారు నౌకరి టీజర్ రిలీజ్



దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మాణ సంస్థ ఆర్కే టెలీ షో స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా ఓ వేడుకని నిర్వహించారు. ఈ వేడుకలో గాయని సునీత కుమారుడు ఆకాష్‌ను హీరోగా పరిచయమవుతున్న 'సర్కారు నౌకరి' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో భావనా వళ పండల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

ఆర్కే టెలీ షో 25 ఏళ్ల వేడుకలో నిర్మాతలు సురేష్ బాబు, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, టీజీ విశ్వప్రసాద్, ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు గంగనమోని శేఖర్ మాట్లాడుతూ, 'ఆహా ఓటీటీలో నేను 'పంచతంత్ర కథలు' అనే వెబ్ సిరీస్ చేశాను. అది రాఘవేంద్రరావుకి బాగా నచ్చి, ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చారు' అని తెలిపారు. హీరో ఆకాష్ మాట్లాడుతూ, 'నన్ను హీరోగా పరిచయం చేస్తున్నందుకు రాఘవేంద్రరావుకి థ్యాంక్స్. మా దర్శకుడు శేఖర్ ఈ సినిమాకు నన్ను నమ్మారు. నేను ఈ వేదిక మీద ఉన్నానంటే మా అమ్మ కారణం' అని చెప్పారు.

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ, 'కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకే ఆర్కే టెలీ ఫిలింస్ స్టార్ట్ చేశాను. మాతో 25 ఏళ్లుగా ప్రయాణం చేస్తున్న టీమ్ అందరికీ కంగ్రాట్స్. చాలా మంది పెద్ద ప్రొడ్యూసర్స్ నా సినిమాలు చూసి ఇన్‌స్పైర్ అయ్యామని చెబుతున్నారు. మీరు చాలా పెద్ద సినిమాలు చేస్తున్నారు. అప్పుడప్పుడు చిన్న సినిమాలు చేసి కొత్త టాలెంట్‌కు అవకాశాలు ఇస్తే ఇన్నేళ్లుగా నేను చేసిన ప్రయత్నానికి కొనసాగింపుగా ఉంటుంది' అని అన్నారు. 'రాఘవేంద్రరావు సినిమాల్లో ఎన్నో పాటలు పాడాను. ఇవాళ ఈ వేడుకలో పాల్గొనడం ఎమోషనల్‌గా ఉంది. రాఘవేంద్రరావు మా అబ్బాయిని హీరోగా పరిచయం చేస్తూ ఈ సినిమా నిర్మించారు. ఈ సినిమాలో నేనొక ప్రమోషనల్ సాంగ్ పాడాను. ఈ సినిమా బాగా వచ్చింది' అని సింగర్ సునీత అన్నారు.

వెండితెరపై కూడా అదే ఒరవడి..

పాటల తోనూ విప్లవాన్ని తీసుకురావచ్చని నిరూపించిన ప్రజా గాయకుడు గద్దర్. కవిగా, విప్లవకారుడిగా, గాయకుడిగా.. ప్రజా సమస్యలపై పాట రూపంలో కోట్ల మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉద్యమకెరటం, ప్రజా యుద్ధనౌక గద్దర్. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై, సామాజిక సమస్యలపై ఆయన పాడిన పాటలు జనం మధ్య, వేదికలపైనే కాకుండా వెండితెరపై కూడా మారుమోగాయి.



'జై భోలో తెలంగాణ', 'మా భూమి' చిత్రాల్లో నటుడిగా గద్దర్

'మా భూమి' (1979) సినిమా కోసం తొలిసారి గద్దర్ పాట పాడటమే కాకుండా నటించారు కూడా. ప్రజా సమస్యలపై తెరకెక్కిన చిత్రమిది. సాయిచంద్, రామిరెడ్డి, తెలంగాణ శకుంతల ముఖ్య పాత్రధారులుగా ప్రముఖ దర్శకుడు గౌతమ్ ఘోష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో 'బండెనక బండి కట్టి..' పాటలో గద్దర్ నటించారు. గతంలో ఏ ప్రజా ఉద్యమం జరిగినా ఈ పాట లేకుండా అది పూర్తయ్యేది కాదు. పలు కార్యక్రమాల్లోనూ అనేక వేదికలపై ఈ పాట వినిపించేది.


అలాగే 'రంగుల కల' చిత్రంలోనూ గద్దర్ కనిపిస్తారు. ఆ తర్వాత ఆర్.నారాయణమూర్తి నటించిన 'ఒరేయ్ రిక్షా' సినిమా కోసం గద్దర్ రాసిన 'మల్లెతీగకు పందిరి వోలే.. నీ పాదం మీద పుట్టు మచ్చనై చెల్లెమ్మా..' పాట ఎవర్‌గ్రీన్ సాంగ్‌గా నిలిచింది. అన్నా చెల్లెళ్ళ అనుబంధం తెలిపే పాటల్లో అదొక కలికి తురాయి. ఒకప్పుడు రాఖీ పండగ వచ్చిందంటే రేడియో, టీవీల్లో ఈ పాట లేకుండా గడిచేది కాదంటే అతిశయోక్తి కాదు. ఈ పాటకు ఉత్తమ రచయితగా గద్దర్‌కు, ఉత్తమ సంగీత దర్శకుడిగా వందేమాతరం శ్రీనివాస్‌కు నంది అవార్డులు లభించాయి. అయితే ఈ అవార్డులను వీరు తిరస్కరించారు.

2011లో తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జగపతిబాబు కథా నాయకుడిగా రూపొందిన 'జై బోలో తెలంగాణ'లో గద్దర్ రాసిన 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా..' పాట ఉద్యమానికి కొత్త ఊపిరిలూదింది. ఈ పాటతో గద్దర్ మరోసారి సిల్వర్‌స్క్రీన్‌పై మెరిసి, మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపు తెచ్చారు. ఈ పాటకు కూడా ఆయనకు ఉత్తమ గాయకుడిగా నంది అవార్డు వరించింది.

అలాగే 'సాఫ్ట్‌వేర్ సుధీర్' సినిమాలో రాసిన 'మేలుకో రైతన్న..' పాట రైతులను ఉత్తేజపరిచింది.

గద్దర్ నటించిన చివరి చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'

సత్యారెడ్డి కథానాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో గద్దర్ కీలక పాత్ర పోషించడమే కాకుండా పాటలు కూడా రాశారు.



గద్దర్ నటించిన చివరి చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'

ప్రజా.. ప్రయోజన గాయకుడు

పల్లెపాట మీద ప్రేమ పెంచుకుని, జనం పాటను గుండెకు హత్తుకుని, పోరుపాటను ఎగిరే జెండాకు అద్దిన, ప్రజల గుండె గొంతుక ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల సినీ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అలాగే హైదరబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ఉన్న గద్దర్ భౌతిక కాయానికి పవన్‌కళ్యాణ్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు ఘన నివాళి అర్పించారు.

వారి గళం అజరామరం. ఏ పాట పాడినా.. దానికో ప్రజా ప్రయోజనం ఉండేలా గొంతు ఎత్తి పోరాడిన ప్రజా గాయకుడు, 'ప్రజా యుద్ధ నౌక' గద్దరన్నకి లాల్ సలాం. సరళంగా ఉంటూనే అత్యంత ప్రభావవంతమైన తన మాటల పాటలతో దశాబ్దాల పాటు ప్రజల్లో స్ఫూర్తిని రగిల్చిన గద్దరన్న ఇక లేరు అనే వార్త తీవ్ర విషాదాన్ని కలుగజేసింది. ప్రజా సాహిత్యంలో, ప్రజా ఉద్యమాలలో ఆయన లేని లోటు ఎప్పటికీ పూడనిది. పాటల్లోనూ, పోరాటంలోనూ గద్దరన్న గొంతు ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది.
- చిరంజీవి

తన ఆటపాటలతో ప్రజా ఉద్యమాలు నడిపించిన విప్లవకారుడు. ఆయనొక విప్లవశక్తి. ప్రజా ఉద్యమ పాటలంటే తెలుగు రాష్ట్రాల్లోనూ, దేశవ్యాప్తంగా మన గద్దర్ గుర్తుకు వస్తారు. ప్రజా ఉద్యమాల్లో గద్దర్ లేని లోటును ఎవ్వరూ తీర్చలేరు.
- బాలకృష్ణ

ప్రజాగాయకుడు గద్దర్ మరణించారంటే నమ్మశక్యం కావడం లేదు. అస్వస్థతతో బాధపడుతున్న ఆయనను చూడటానికి కొద్ది రోజుల క్రితమే ఆసుపత్రికి వెళ్ళాను. తమ్ముడా.. అంటూ అప్యాయంగా పలకరించారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులు, జాతీయ, అంతర్జాతీయ విషయాల గురించి మాట్లాడుకున్నాం. 'మాభూమి' చిత్రంలో ఆయన గానం చేసిన 'బండెనక బండి..' అనే చైతన్య గీతం అజరామం.
- పవన్‌కళ్యాణ్


నేను స్టూడెంట్‌గా ఉన్నప్పటి నుంచి మా ఇద్దరి మధ్య పరిచయం ఉంది. నా సినిమాలకు సంబంధించి ఫీడ్ బ్యాక్ ఇచ్చేవారు. 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఓ కీలక సన్నివేశం కోసం ఆయనే పాట రాసి, పాడి, నటించి సినిమాకు, తెలంగాణ ఉద్యమానికి, ప్రేక్షకులకు ఉద్యమం పట్ల ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చారు. ఆయన స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని చరిత్ర ఎన్నటికీ మరవదు.
- దర్శకుడు ఎన్.శంకర్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఉద్యోగులకు పేస్కేలు ఇస్తాం

- సింగరేణీయులకు రూ. వెయ్యికోట్లు బోనస్ :

అసెంబ్లీలో సీఎం కేసీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశం ఆశ్చర్యపోయేలా ఉద్యోగులకు పేస్కేలు ఇస్తామనీ, అతి త్వరలోనే ఐఆర్ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు శాసనసభలో చెప్పారు. ఉద్యోగస్తులు కూడా తమ పిల్లలే అని అన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిలో వారి పాత్ర గొప్పదని చెప్పారు. పెరిగిన సంపదలో వారికి వాటా ఇచ్చేందుకు వెనక్కి తగ్గేది లేదన్నారు. ఓసారి 40 శాతం, మరోసారి 30 శాతం మొత్తంగా 70శాతం వేతనాలు పెంచుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంకంటే ఎక్కువ జీతాలు ఇస్తామని తెలంగాణ ఉద్యమ సమయంలోనే చెప్పామనీ, ఇప్పుడే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని ఎక్కువ జీతాలు ఉద్యోగులకు తాము ఇస్తున్నామని అన్నారు. ఈ ఏడాది సింగరేణి కార్మికులకు వెయ్యి కోట్లను దసరా, దీపావళి కానుకగా ఇస్తామన్నారు. సింగరేణి ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ సంస్థే అనీ, కాంగ్రెస్ అసమర్థత వల్లే కేంద్రానికి వాటా ఇవ్వాల్సి వచ్చిందని చెప్పారు. ప్రజా సంక్షేమంలో భాగంగా అవసరమైతే పింఛన్ల మొత్తాన్ని కూడా పెంచుతామని అన్నారు.

రాష్ట్రం రాకముందే మిషన్ భగీరథ పేరు..

తెలంగాణ వస్తే పునర్నిర్మాణం ఎక్కడి నుంచి మొదలు పెట్టాలని చాలాసార్లు చర్చలు జరిపామని సీఎం కేసీఆర్ అన్నారు. 'ఆచార్య జయశంకర్, విద్యాసాగర్‌రావుతో చర్చించాం. స్వరాష్ట్రం వస్తే ముందుగా చెరువులు బాగు చేసుకోవాలని నిర్ణయించాం. రాష్ట్ర ఏర్పాటుకు 5, 6 నెలల ముందే మిషన్ భగీరథ అని పేరు పెట్టాలని భావించాం. మిషన్ కాకతీయ పుణ్యమే 30 లక్షల బోర్లు నీళ్లు పోస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. కాళేశ్వరం నుంచే తుంగతుర్తి, కోదాడ, డోర్నకల్‌కు నీళ్లు వెళ్తున్నాయి. కృష్ణా ప్రాజెక్టులకు నీళ్లు రాకుంటే కాళేశ్వరం నుంచి తీసుకొనేలా ప్రణాళికలు చేశాం. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన పునరావాస గ్రామాలు చూసి కేంద్ర బృందాలు ప్రశంసించాయి' అని అసెంబ్లీలో చెప్పారు.

ధన్యవాదాలు : అసెంబ్లీ స్పీకర్ పోచారం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా 2019 జనవరి 18న తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టాననీ, అప్పటి నుంచి 8 సెషన్స్‌లో సభను సజావుగా నడిపేందుకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు అని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. శాసనసభ చివరి సమావేశాల సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు. సభ వాయిదా పడిన అనంతరం పలువురు మంత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

హుందాగా సాగాయి-వేముల

అసెంబ్లీ సమావేశాలు హుందాగా, అర్థవంతంగా సాగాయని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభలో అనేక అంశాలపై అర్థవంతమైన చర్చలు జరిగాయనీ, పూర్తి సంతృప్తిగా ఉన్నామని చెప్పారు.

అసెంబ్లీ జరిగిందిలా...

నాలుగు రోజులు...26 గంటల 45 నిముషాల సేపు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు 11 గంటల 40 నిముషాలు మాట్లాడారు. బీఆర్ఎస్ సభ్యులు 5 గంటల 50 నిముషాలు, ఎంఐఎం 4 గంటల 12 నిముషాలు, కాంగ్రెస్ 3 గంటల 21 నిముషాలు, బీజేపీ 1 గంట 33 నిముషాలు మాట్లాడారు. ఈనెల 3వ తేదీ ప్రారంభమైన సమావేశాలు 6వ తేదీతో ముగిశాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 8 బిల్లులు పాస్ అయ్యాయి. గవర్నర్ తిప్పి పంపిన మరో నాలుగు బిల్లుల్ని మరోసారి ఆమోదించి, తిరిగి గవర్నర్‌కు పంపారు.

తెలంగాణ ప్రజల గోస, యాస, ధిక్కార వాణికి నిర్వచనం గద్దరన్న:కాసాని

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రజా గాయకుడు గద్దర్ మతి విచారకరం. సమ సమాజం కోసం తపిస్తూ చివరి శ్వాస వరకు పోరాడారు. పీడిత, తాళిత వర్గాలకు, పేద ప్రజల హక్కుల సాధనకు చివరి శ్వాస వరకు ఉద్యమించారు. గద్దరన్న మతి అందరికి లోటు. తెలంగాణ ప్రజల గోస, యాస, ధిక్కార అస్తిత్వాన్ని తన వాణితో ప్రస్ఫుటంగా ప్రపంచానికి వినిపించిన విప్లవకారుడు గద్దర్.

తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా ఉంటాడు
టీపీసీసీ ఉపాధ్యక్షురాల బంద్రు శోభారాణి

ప్రజాయుద్ధనౌక గద్దర్ తెలుగు ప్రజల హృదయాల్లో తన ఆట, తన పాట, తన శైలితో శాశ్వతస్థానం ఉంటుంది.తెలంగాణ యాస, భాష, సంస్కృతితో రచనలు చేశారు. ప్రజల్లోకి చొచ్చుకుపోవడం ఆయన ప్రత్యేకత. ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్దసంఖ్యలో కళారూపాలు, కళాకారుల ఆవిర్భావానికి ఆయనే స్ఫూర్తి. అందుకే గద్దరన్న ప్రజాకవి, ప్రజాకళాకారుడయ్యాడు. ఆయనకు నివాళి.

తీరనిలోటు :మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

గద్దర్ మృతి దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఆయన చనిపోవడం బాధాకరం. తన పాటతో ప్రజలను చైతన్యం చేసిన గద్దర్, జనం గుండెల్లో చిరస్థాయిగా ఉంటాడు. ఆయనకు నివాళి. కుటుంబానికి సానుభూతి.

ప్రజాగొంతుక మూగబోయింది
టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ

ప్రజాయుద్ధకౌక, ప్రజాగొంతుక గద్దర్ చనిపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య తెలిపారు. ఆయనో ఉద్యమ కెరటమని వ్యాఖ్యానించారు. తన పాటతో ప్రపంచాన్ని మేల్కొలిపారని చెప్పారు. అందుకే ఆయన ప్రజాగాయకుడయ్యారు. నిరంతరం ప్రజల మేలు కోరుకున్నాడన్నారు.

ఎఫ్‌టీసీసీఐ నూతన వైస్ ప్రెసిడెంట్‌గా ఆర్.రవికుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) నూతన వైస్ ప్రెసిడెంట్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త రాచకొండ రవికుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు. ఏడాది పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. ఈ మేరకు ఎఫ్‌టీసీసీఐ ఒక ప్రకటన విడుదల చేసింది.

రోడ్డు ప్రమాదంలో 24 మంది మృతి

మొరాకో : ఆఫ్రికాలోని మొరాకోలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మొరాకోలోని అజిలాల్ సెంట్రల్ ప్రావిన్స్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో 24 మంది మరణించారని అధికారులు వెల్లడించారు. డెమ్నాట్ పట్టణంలోని వీక్లీ మార్కెట్‌కు ప్రయాణికులను తీసుకెళ్తున్న మినీబస్సు బోల్తా పడడంతో వారు మరణించినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

అమెరికాలో మళ్లీ కాల్పులు..ముగ్గురి మృతి

న్యూయార్క్ : అమెరికాలో తుపాకి మోత మళ్లీ మోగింది. రాజధాని వాషింగ్టన్ డీసీలో జరిగిన మాస్ షూటింగ్‌లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఓ మహిళ ఉన్నారు. ఆగ్నేయ వాషింగ్టన్‌లోని అనకోస్టియా ప్రాంతంలో జరిగిందీ ఘటన. ఈ ఏడాది ఇక్కడ 150కిపైగా హత్యలు జరిగాయి. గత రెండు దశాబ్దాలతో పోలిస్తే ఇదే అత్యధికం. పోలీసులు దీనిని మతిలేని హింసాత్మక చర్యగా పేర్కొన్నారు. కాగా, ఈ నెలలో ఇప్పటి వరకు ఐదుగురు కాల్పులకు బలైనట్టు 'వాషింగ్టన్ పోస్ట్' తెలిపింది.

జమ్మూ ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాది హతం..

శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ ముష్కరుడు హతమయ్యాడు. రాజౌరీ జిల్లాలోని బరియామా ప్రాంతంలో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా టెర్రరిస్టుల కోసం గాలింపు చేపట్టాయి. వారా

బేఫికర్!



- రోగులు 'హరీ' అన్నా ఫర్వా నై
- జైలు శిక్ష పడదు... జరిమానాతో సరి
- ఫార్మసీలపై కేంద్రానికి ఎంత ప్రేమో
- జన్ విశ్వాస్ బిల్లులో

తూతూ మంత్రంగా నిబంధనలు

న్యూఢిల్లీ : ప్రతిపక్షాల నిరసన మధ్య ఎలాంటి చర్చ జరపకుండానే జన్ విశ్వాస్ బిల్లుకు పార్లమెంట్ ఉభయసభలు ఆమోదముద్ర వేశాయి. మణిపూర్ హింసపై సభ అట్టుడుకుతుండగానే ఈ బిల్లును లోక్‌సభ గత నెల 27న, రాజ్యసభ ఈ నెల 2న ఆమోదించాయి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా లేని (ఎన్ఎస్‌క్యూ) నాసిరకం ఔషధాలను ఉత్పత్తి చేసే కంపెనీల పైన, ఆ మందులను తయారు చేసే ఫార్మసిస్టుల పైన ఈ బిల్లు ఎలాంటి కఠిన చర్యలు సూచించలేదు. పైగా తూతూ మంత్రంగా పేలవమైన నియంత్రణలు ప్రతిపాదించి, ఉదారంగా వ్యవహరించింది. ఈ నేపథ్యంలో బిల్లులోని కొన్ని అంశాలపై ఆరోగ్య విధాన నిపుణులు, ఆరోగ్య కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి ప్రజారోగ్యానికి హాని కలిగిస్తుందని వారు తెలిపారు. ఔషధ సరఫరాలో కీలక పాత్ర పోషించే ఫార్మసీలపై ఎప్పటికప్పుడు అవసరమైన నియంత్రణలు అమలు చేసి, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అయితే మోడీ ప్రభుత్వం ఆమోదింపచేసుకున్న జన్ విశ్వాస్ బిల్లులో అలాంటి నియంత్రణ చర్యలేవీ లేవు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలపై ఈ బిల్లు తగినంత దృష్టి సారించలేకపోయింది. ఔషధాలు అనేవి అత్యవసర పరిస్థితులలో రోగుల ప్రాణాలను నిలబెడతాయి. అవే ఔషధాలు నాసిరకంగా ఉండి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే వారి ప్రాణాలను హరిస్తాయి. అంటే రోగుల జీవన్మరణాలకు ఇవే కారణమవుతాయి.

ఇదేమి శిక్షలు?

ఔషధాలను సరైన శిక్షణ పొందని ఫార్మసిస్టులు తయారు చేస్తే ...తయారీలో లోపాలు జరగవచ్చు. లేదా వాటి నిల్వలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవచ్చు. అప్పుడు ఏమవుతుందో ఊహించడం కష్టమేమీ కాదు. రోగి ప్రాణాలు గాలిలో కలసిపోతుంది. లేదా చికిత్స వికటించి అతను 'హరీ' అంటాడు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి విధించే శిక్ష ఎంత కఠినంగా ఉండాలి? అయితే ఫార్మసీ చట్టంలోని సెక్షన్ 42 ప్రకారం ఆరు నెలలకు మించని జైలు శిక్షతో సరిపెడతారు. లేకుంటే వెయ్యి రూపాయల వరకూ జరిమానా విధించి చేతులు దులుపుకుంటారు. ఔషధాలు-సౌందర్య సాధనాల చట్టంలోని సెక్షన్ 27 (డీ) ప్రకారమైతే గరిష్టంగా రెండు సంవత్సరాలు లేదా కనిష్టంగా సంవత్సరం (ప్రత్యేక మినహాయింపుతో) జైలు శిక్ష, 20 వేల రూపాయల జరిమానా విధిస్తారు.

నిపుణులు ఏమంటున్నారు?

మరణానికి దారితీసే నేరాలకు స్వల్ప శిక్షలు విధించడాన్ని 'ఔషధాలు-నియంత్రణలు' పుస్తక రచయితలు దినేష్ ఠాకూర్, ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. 'నాసిరకం మందుల తయారీని ఏదో చిన్నపాటి నేరంగా ప్రభుత్వం చిత్రీకరిస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఔషధ కంపెనీలపై స్వల్ప జరిమానాలు విధించి వదిలేస్తోంది. చట్ట ప్రకారం ఆ కంపెనీల యజమానులకు జైలు శిక్షలు కూడా పడడం లేదు. ఔషధ కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోగుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయి. అలాంటి వాటిని చట్టంలోని నిబంధనలను పూర్తిగా వినియోగించుకొని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది' అని వారు సూచించారు. ఫార్మసిస్టుల నియామకం విషయంలో పాటించాల్సిన పద్ధతులను చట్టాలు స్పష్టంగా నిర్దేశించాయి. అయితే కంపెనీలు వాటిని గాలికి వదిలేస్తున్నాయి. అనేక కంపెనీలు రిజిస్టర్డ్ ఫార్మసిస్టులను నియమించుకోకుండానే నెట్టుకొస్తున్నాయి. సుశిక్షితులు కాని ఫార్మసిస్టులు తయారు చేసే మందులు రోగుల ప్రాణాలు తీస్తుంటే ఆ నేరాలను చిన్నపాటివిగా ఎలా భావిస్తారని నిపుణులు ప్రశ్నించారు. ఇక్కడ ఓ కేసును పరిశీలిద్దాం. రిజిస్టర్డ్ ఫార్మసిస్టు ఎవరూ లేకుండానే ఇందూలాల్ బోగీలాల్ సాహా అనే వ్యక్తి ఓ ఫార్మసీని నడుపుతున్నాడు. ఆయన ఈ విషయాన్ని న్యాయస్థానంలో అంగీకరించాడు. కోర్టు ఏం చేసింది? సమయం ముగిసే వరకూ కోర్టులోనే ఉండాలని ఆదేశించింది. దీనితో పాటు ఇరవై వేల రూపాయల జరిమానా విధించింది.

బిల్లులో ఏముంది?

ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన బిల్లు ప్రకారం... సెక్షన్ 42 (2)ను సవరించి జైలు శిక్షను పూర్తిగా రద్దు చేశారు. దాని స్థానంలో జరిమానాను లక్ష రూపాయలకు పెంచారు. అలాగే సెక్షన్ 27 (డీ)ని సవరించి జరిమానాను ఐదు లక్షల రూపాయలకు పెంచారు. దీనర్థం ఔషధ కంపెనీ యజమాని ఐదు లక్షల రూపాయల జరిమానా చెల్లించేందుకు సిద్ధపడితే చాలు...జైలు శిక్ష తప్పుతుంది. ఏదైనా నాసిరకం ఔషధం కారణంగా రోగికి ప్రాణం మీదికి వచ్చినప్పటికీ దానిని తయారు చేసిన కంపెనీ యజమానిని జైలుకు పంపే అవకాశం ఉండదు. ఔషధ తయారీదారులు జరిమానా కట్టి, దర్జాగా బయట తిరగవచ్చు. మళ్లీ నాసిరకం మందులు తయారు చేస్తూ రోగుల ప్రాణాలతో ఆడుకోవచ్చు.

మూడోరోజూ జ్ఞానవాపి మసీదులో సర్వే

- వదంతులు వ్యాప్తి చేస్తే బహిష్కరిస్తాం : మసీదు కమిటీ

వారణాసి : ఇక్కడి జ్ఞానవాపి మసీదులో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) అధికారులు మూడోరోజైన ఆదివారం సర్వే కొనసాగించారు. 17వ శతాబ్దపు మసీదు ముందుగా నిర్మించారా? లేక అంతకుముందున్న నిర్మాణంపై మసీదును నిర్మించారా? అనే అంశం నిర్ధారించేందుకు జ్ఞానవాపి మసీదు వద్ద సర్వే నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ సర్వే కొనసాగిందని ప్రభుత్వ న్యాయవాది రాజేష్ మిశ్రా తెలిపారు. ఈ నెల 4న బేస్‌మెంట్ సర్వేలో విగ్రహాలు, త్రిశూలం, కలశం లభ్యమయ్యాయని ఓ వర్గం మీడియా శనివారం పుకార్లు వ్యాపింపజేసిందని మసీదును నిర్వహిస్తున్న అంజుమన్ ఇంతే జామియా కమిటీ జాయింట సెక్రటరీ సయ్యద్ మహ్మద్ యాసిన్ తెలిపారు. ఇలాంటి వదంతులకు అడ్డుకట్ట వేయకపోతే సర్వే పనులను బహిష్కరిస్తామని చెప్పారు. జ్ఞాన్‌వాపి మసీదులో ఎఎస్ఐ సర్వేపై అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులను నిలిపివేసేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించిన సంగతి తెలిసిందే. సర్వే సమయంలో ఎలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడవద్దని ఎఎస్ఐని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం కోరింది.



త్వరలోనే ఐఆర్, పీఆర్సీని ప్రకటిస్తామని అసెంబ్లీలో మాట్లాడిన సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న పీఆర్టీయూ నేతలు శ్రీపాల్ రెడ్డి, కమలాకర్,మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు

మాటలకందని క్రూరత్వం

- బాలురతో బలవంతంగా మూత్రం తాగించి..
- ప్రయివేట్ పార్ట్‌లో మిరపకాయలు రుద్ది..

సిద్ధార్థనగర్ : ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ జిల్లాలో ఇద్దరు బాలుర పట్ల అతిదారుణంగా వ్యవహరించిన ఘటన తాజాగా వెలుగుచూసింది. ఇద్దరు బాలురతో మూత్రం తాగించి, వారి మలద్వారంలో పచ్చిమిర్చి రుద్దారు. పెట్రోలు ఇంజక్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోళ్ల ఫారమ్‌లో రూ.2 వేలు దొంగిలించారని ఆరోపిస్తూ 10, 15 ఏండ్ల వయసున్న అఫ్జల్, విజయ్ సాహ్నిలను గత శుక్రవారం చేతులు కట్టేసి, పత్రబజార్‌లోని కొంకటి క్రాసింగ్ వద్ద ఉన్న చికెన్ షాపులో ఉంచారు. ఆ అబ్బాయిలను పచ్చి మిరపకాయలు తినేలా చేసి, బాటిల్‌లో నింపిన మూత్రాన్ని తాగాలని బలవంతపెట్టారు. కొంతమంది వ్యక్తులు వారిని దుర్భాషలాడడం, కొడతామని బెదిరించడం ఆ వీడియోలో కనిపించింది. మరొక వీడియోలో అబ్బాయిల చేతులను వెనుకకు కట్టి, ప్యాంటు కిందికి లాగి నేలపై పడుకుని ఉండగా, ఒక వ్యక్తి వారి మలద్వారంలో పచ్చి మిరపకాయలను రుద్దడం కనిపించింది. నొప్పితో అరుస్తున్న అబ్బాయిలకు పెట్రోలు ఇంజెక్ట్ చేశారు. పిల్లలిద్దరూ సహాయం కోసి అరిచినా, వారిని రక్షించడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఆగస్టు 4న చిత్రీకరించిన ఈ వీడియో జిల్లాలోని పత్రా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంకటి చౌరాహా సమీపంలోని అర్షన్ చికెన్ షాప్ నుంచి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. బాలలలో ఒకరి తండ్రి మహ్మద్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎనిమిదిమందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. వారిలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ సిద్ధార్థ తెలిపారు.

జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు: సీఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ చేనేత దినోత్సవం (ఆగష్టు 7) సందర్భంగా చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండేలా, వారి కుటుంబాల్లో సంతోషం ఉండేలా వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు సీఎం కేసీఆర్ వెల్లడించారు. బడుగు, బలహీనవార్గాల కుటుంబాలకు అన్ని వేళలా ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని సీఎం కేసిఆర్ అన్నారు. చేనేత కార్మికులకు సంక్షేమంలో భాగంగా నెలకు రూ.2,016 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పింఛను అందిస్తున్నదని పేర్కొన్నారు. బతుకమ్మ చీరల ద్వారా నేత కార్మికులకు ఉపాధి కల్పించి నేతన్నల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని సీఎం తెలిపారు. నేతన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రయోజనం కల్పించామని గుర్తుచేశారు. నేతన్నకు చేయూత పథకం అమలు చేస్తూ వారి ఆదాయం పెరిగేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ పథకాలు చేనేత కార్మికులకు నేరుగా చేరేలా మగ్గాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేసినట్టు సీఎం తెలిపారు. చేనేత మిత్ర ద్వారా నూలు, సిల్క్, ఉన్ని, డై, రసాయనాల కొనుగోలుపై ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని 20 శాతం నుంచి 40 శాతానికి పెంచిందని తెలిపారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్‌కు కేటీఆర్ ఘన నివాళి

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఆయనకు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో పాటు పలు కార్పొరేషన్ల చైర్మెన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా

సురవరం తెలంగాణం ఆవిష్కరణ

బహుముఖ ప్రజ్ఞాశాలి,పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డిపై వెలువరించిన సురవరం తెలంగాణం మూడు సంకలనాలను సీఎం కేసీఆర్ ఆదివారం ఆవిష్కరించారు. వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వీటిని సీఎంకు అందజేయగా ఆయన సురవరం సాహితీ, పత్రికా రంగానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వాటిని ఆవిష్కరించారు.

సౌర వెలుగులు ఎక్కడ?

- పని చేయని సోలార్ గ్రిడ్లు
- ప్రజా ధనం వృథా
- మోడీ గొప్పలన్నీ డొల్లే

సౌర విద్యుదుత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు నాలుగు వేల మినీ-గ్రిడ్లు ఏర్పాటు చేసింది. ఇంతవరకూ బాగానే ఉంది కానీ ప్రభుత్వ గ్రిడ్లలో కేవలం ఐదు శాతం మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ మేరకు రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ అనుబంధ సంస్థ అయిన స్మార్ట్ పవర్ ఇండియా అందజేసిన నివేదికను వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ప్రచురించింది. ప్రధాని నరేంద్ర మోడీ తన ఎన్నికల ప్రచార సభలలో సౌర విద్యుత్‌పై పదేపదే ఊదరగొట్టారు. అయితే ఈ విషయంలో భారత్ అనుభవాలు ప్రపంచానికి హెచ్చరికగా పని చేస్తాయని నివేదిక తెలిపింది.



న్యూఢిల్లీ : గత సంవత్సరం అక్టోబర్‌లో మోడీ తన 'మన్‌కీ బాత్' 94వ ఎపిసోడ్‌లో సౌర విద్యుత్ ప్రస్తావన చేశారు. భారత్ తన సంప్రదాయ అనుభవాలను ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో జోడించి సౌర విద్యుదుత్పత్తిలో అనేక అగ్ర దేశాల సరసన చేరిందని చెప్పుకొచ్చారు. దేశంలోని పేదలు, మధ్య తరగతి ప్రజల జీవితాలను సౌర విద్యుత్ మార్చేసిందని కూడా తెలిపారు. దేశంలో సౌర విద్యుత్‌తో నూరు శాతం వెలుగులు పంచిన మొట్టమొదటి గ్రామం గుజరాత్‌లోని మొధేరా అని గత సంవత్సరం ఆయన ప్రకటించారు. గుజరాత్ ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం మొధేరాలోని నివాస గృహాలలో వెయ్యికి పైగా సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేశారు. రేయింబవళ్లు గ్రామంలో నిరాటంకంగా విద్యుత్ సరఫరా జరుగుతోందని ప్రభుత్వం తెలిపింది. గ్రామస్థులకు పైసా ఖర్చు లేకుండా సౌర విద్యుత్‌ను అందిస్తున్నామని గొప్పలు పోయింది.

అన్నీ చేదు అనుభవాలే

అయితే సౌర విద్యుత్ అనేక గ్రామాలకు చేదు అనుభవాలే మిగిల్చిందని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక సోదాహరణంగా వివరించింది. రాష్ట్రంలోని ఓ గ్రామంలో సౌర విద్యుత్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేశామని బీహార్ 2014లోనే ప్రకటించుకుంది. అయితే ఇప్పుడు ఆ గ్రామాన్ని సందర్శిస్తే ఆ ఛాయలే కన్పించడం లేదు. గ్రామంలోని విద్యుత్ స్టేషన్ పశువుల కొట్టంగా మారిపోయింది. గ్రామంలోని సగం సోలార్ కనెక్షన్లు రెండు సంవత్సరాల వ్యవధిలోనే పనిచేయకుండా పోయాయి. ఎంతో ఖర్చు చేసి ఏర్పాటు చేసిన గ్రిడ్లు నిరుపయోగంగా మారాయని, వాటి సాంకేతిక పరిజ్ఞానం ఎందుకూ ఉపయోగపడడం లేదని నిపుణులు తెలిపారు. ఇదంతా ప్రజాధనం వృథా తప్ప మరేమీ కాదని తేల్చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిగా ఉపయోగించుకోలేకపోవడమే దీనికి కారణమని చెప్పారు. జార్ఖండ్‌లోని బార్చెరా గ్రామ ప్రజలు తమకు సౌర విద్యుత్ వద్దని, మామూలు కరెంటే కావాలని తెగేసి చెబుతున్నారు. జార్ఖండ్‌లో మొత్తం 200 మినీ గ్రిడ్లు ఏర్పాటు చేయగా వాటిలో 90% మొరాయించాయి. ఇక పశ్చిమ బెంగాల్‌లోని మర అడవులలో ఏర్పాటు చేసిన గ్రిడ్లు పనిచేయడం లేదు. బ్యాటరీలు మార్చాల్సిన అవసరం ఉన్నదని నిపుణులు తెలిపారు. నిర్వహణ సరిగా లేకపోవడంతో సోలార్ గ్రిడ్లపై ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఇవన్నీ నకిలీ గ్రిడ్లు అని వారు నమ్ముతున్నారు. కాలం చెల్లిన బ్యాటరీలు ఎంతమాత్రం సురక్షితమైనవి కావని, వాటి నుండి విషపూరితమైన పదార్థాలు వెలువడతాయని ఓ నిపుణుడు వాషింగ్టన్ పోస్ట్ పత్రికకు తెలిపారు. సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్వహణలో నెదర్లాండ్స్, ఉగాండా, నైజీరియా దేశాలు కూడా సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

వాయిదా తీర్మానం తిరస్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)తో ఎవరికి లాభం? ఎవరికి నష్టం? అనే అంశంపై చర్చించాలని కోరుతూ నర్సిరెడ్డి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తిరస్కరించారు.

కార్పొరేట్ చేతులెత్తేసింది...
నిమ్స్ ప్రాణాలు నిలబెట్టింది...

నిమ్స్‌లో మంచి వైద్య సేవలు అందుతున్నాయని నర్సిరెడ్డి అభినందించారు. తనకెప్పుడు ఎలాంటి ఆరోగ్య సమస్య ఎదురైనా కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లబోనని తెలిపారు. వైద్య విజ్ఞాన సంస్థ బిల్లును ఆమోదం కోసం ఆ శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదివారం శాసనమండలిలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ఇక బతకరని కార్పొరేట్ ఆస్పత్రులు చేతులెత్తేసిన వారి విషయంలో, నిమ్స్‌కు వెళ్లాలని సూచించినట్టు తెలిపారు. వారందరికి మెరుగైన చికిత్స లభించిందనీ, అందరూ బతికే ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం నిమ్స్ తరహాలో నాలుగు టిమ్స్‌లను, వరంగల్‌లో హెల్త్ సిటీని ఏర్పాటు చేయాడాన్ని ఆయన స్వాగతించారు. అవి సకాలంలో పూర్తయితే తక్కువ ధరలో వైద్యమందుతుందని తెలిపారు. టిమ్స్ పాలకమండలి దేనికదే ఉంటుందా? అనే విషయం తెలపాలని కోరారు.

నర్సిరెడ్డికి థాంక్స్-హరీశ్ రావు

చాలా కాలానికి నర్సిరెడ్డి నోట మంచిమాట వచ్చిందంటూ మంత్రి హరీశ్ రావు కతజ్ఞతలు తెలిపారు. నిమ్స్, ఎయిమ్స్ తరహాలో ఏ టిమ్స్‌కు ఆ టిమ్స్ ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగి ఉంటాయనీ, అన్నింటికి కలిపి ఒక ప్రత్యేక బోర్డు ఉంటుందని బదులిచ్చారు.

సభ అభినందనలు

దేశంలోనే రాష్ట్ర వైద్యారోగ్యరంగాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దినందుకు శాసనమండలి సీఎం కేసీఆర్‌ను, మంత్రి హరీశ్ రావును, వైద్య సిబ్బందిని అభినందించింది. ఈ మేరకు మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటన చేయగా, సభ్యులు ఆమోదం తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ స్టీల్‌ప్లాంట్‌లో పేలుడు

- కార్మికుడి మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని ఉక్కు ఫ్యాక్టరీలో ఆదివారం పేలుడు సంభవించడంతో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. రస్మారాలోని రాయ్‌పూర్ స్టీల్ ప్లాంట్‌లో స్టీల్ కరిగించే పని జరుగుతుండగా పేలుడు సంభవించింది. ఘటనా స్థలంలో కనీసం వంద మందికి పైగా కార్మికులు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రమదంలో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సెక్టార్ 9 భిలాయ్‌లోని జెఎల్ఎన్ మెమోరియల్ ఆస్పత్రికి తరలించారు. వారిలో ఖేమ్లాల్ సాహు (38) మరణించినట్టు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు కార్మికుల పరిస్థితి నిలకడగా ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

యూఐడీఎఫ్ ప్రాజెక్టుల వివరాలు అందించండి

- రాష్ట్రాలను కోరిన కేంద్రం

న్యూఢిల్లీ : పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (యూఐడీఎఫ్) కింద దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు కేటాయించిన పది వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్రం కోరింది. కేంద్ర బడ్జెట్‌లో ఈ నిధిని ప్రకటించిన విషయం తెలిసిందే. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ నిధిని ఉద్దేశించారు. ఐదు కోట్ల నుంచి వంద కోట్ల రూపాయల వరకూ ఖర్చయ్యే ప్రాజెక్టులకు ఈ నిధి నుంచి సాయం అందుతుందని కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) తరహాలోనే యూఐడీఎఫ్‌కు బడ్జెట్‌లో ఏటా పది వేల కోట్ల రూపాయలు కేటాయిస్తారు. దీని కింద ప్రస్తుతం 459 ద్వితీయ శ్రేణి, 580 తృతీయ శ్రేణి నగరాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఈ నిధిని అమలు చేసేందుకు నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. లక్ష నుండి 99,99,999 వరకూ జనాభా ఉన్న నగరాలను ద్వితీయ శ్రేణి నగరాలుగా, యాభై వేల నుండి 99,999 వరకూ జనాభా కలిగిన నగరాలను తృతీయ శ్రేణి నగరాలుగా పరిగణిస్తారు. రుణ రూపంలో అందించే సాయంతో 11 రకాల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడతారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందకపోవడంతో ప్రత్యేకించి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఈ నిధిని కేటాయించారు.

అంతర్జాతీయం

బ్రిక్స్ పట్ల పశ్చిమ దేశాల అసహనం

• నెల్లూరు నరసింహారావు



బ్రిక్స్ : దేశాల(బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) గ్రూప్ లోని మిగిలిన దేశాలు చైనాకు 'సామంత రాజ్యాలు'గా మారే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయని, అవి పూర్తిగా చైనా ఆర్థిక ఆధిపత్య ప్రాబల్యానికి లోనుకానున్నాయని పశ్చిమ దేశాల నిష్ణాతులు వాదిస్తున్నారు. అమెరికాకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఈ దేశాలను చైనా పావులుగా ఉపయోగించనున్నదని ఇటీవల ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ప్రచురించిన ఒక వ్యాసంలో వాదించటం జరిగింది. 'సంపన్న ప్రపంచాన్ని' ప్రతిఘటించటం కోసమే బ్రిక్స్ నిర్మాణం జరుగుతున్నదని ఆ వ్యాస రచయిత పేర్కొన్నాడు.

ఇటువంటి వ్యాఖ్యానాలు, అవగాహన బ్రిక్స్ ని, దాని లక్ష్యాలను అర్థం చేసుకోవటంలో విఫలమౌతున్నాయి. తటస్థంగావున్న దేశాలను, పశ్చిమ దేశాలతో సత్సంబంధాలను కలిగిన దేశాలను చైనా తనకు అనుకూలంగా మార్చుకుంటుందనే ఆరోపణ అసలు విషయాన్ని మరుగుపరుస్తున్నాయి. గ్లోబల్ సౌత్ లోగల దేశాల అభివృద్ధి సంబంధిత ప్రయోజనాలను నెరవేర్చే వేదికగా బ్రిక్స్ రూపొందుతోంది. ఇది భావజాలపరమైన లేక సైనిక కూటమి కాదు. అయితే ఈ బ్రిక్స్ దేశాలు తమ అభివృద్ధి కోసం బహుళ ధ్రువ వాతావరణంలో, పశ్చిమ దేశాల వ్యూహాత్మక నమూనాల పరిధిని అధిగమించి, భావజాల షరతులను పట్టించుకోకుండా ముందుకు సాగేందుకు కావలసిన రాజకీయ స్థలాన్ని సృష్టించుకునేందుకు చేయగలిగినంత చేస్తున్నాయి.

ఇది అర్థం కావాలంటే ఒక దేశం అభివృద్ధి సాదాసీదాగా ఉండదనే వాస్తవం తెలియాలి. 'సోషలిజం విఫలమైంది' అని, 'గ్లోబల్ సౌత్ లోని కొన్ని దేశాలలో నెలకొన్న దారిద్ర్యానికి ఆ దేశాలే బాధ్యతవహించాలి' అని మితవాదులు చేసే వికృత వాదనలను వల్లెవేయటం చాలా తేలిక. వాస్తవం మరింత సంక్లిష్టంగా ఉంటుంది. అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు, మార్కెట్లు అవసరం. గత 400సంవత్సరాలుగా పెట్టుబడులపైన, మార్కెట్లపైన కొన్ని పశ్చిమ దేశాలు హింసాయుతంగాను, దోపిడీతోను ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. అలా పోగయిన సంపద వర్ధమాన దేశాలకు ఏ కొంచమైనా అందుబాటులోకి రావాలంటే సంపన్న దేశాల షరతులను ఆమోదించాలి.

అంటే గ్లోబల్ సౌత్ లోని వర్ధమాన దేశాలు అభివృద్ధి చెందాలంటే సంపద పునఃపంపిణీకి ఏమాత్రం అవకాశం ఇవ్వని పశ్చిమ దేశాల రాజకీయ క్రమానికి(పొలిటికల్ ఆర్డర్), షరతులకు లోబడాలి. అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా తమ జాతీయ సార్వభౌమాధికారాన్ని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని వదులుకోవటంవల్లనే దక్షిణ కొరియావంటి కొన్ని దేశాలు అభివృద్ధి చెందాయి. మరోవైపు పశ్చిమ దేశాల రాజకీయ ఆధిపత్యాన్ని ప్రతిఘటించే ఇరాన్ వంటి పెద్ద దేశాలకు కావలసిన పెట్టుబడులను, మార్కెట్లను అందుబాటులో లేకుండా చేయటం ద్వారా పశ్చిమ దేశాలు వాటి అభివృద్ధిని కుంటుపరుస్తున్నాయి.

కాబట్టి గ్లోబల్ సౌత్ దేశాల అభివృద్ధికి కావలసిన దారులన్నీ ప్రపంచ ఫైనాన్షియల్ వ్యవస్థపైన పశ్చిమ దేశాల ఆధిపత్యంవల్ల మూసుకుపోయాయి. అయితే ప్రపంచం మారుతోంది. స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక విధానాలను అనుసరిస్తే తనకు లోబడి వుంటుందనే ఉద్దేశంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా చైనాను భాగం చేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అలా భాగమైన చైనా అప్రతిహతంగా అనూహ్య అభివృద్ధిని సాధించటంతో వర్ధమాన దేశాలకు పశ్చిమ దేశాల ఆర్థిక నమూనాలకు ఆవల తమ ఆర్థికాభివృద్ధిని సాధించటానికి కావలసిన వెసులుబాటు ఏర్పడింది. ప్రపంచంలో ఆవిర్భవిస్తున్న ఈ ప్రత్యామ్నాయాన్ని నిరోధించేందుకు, తన షరతులతో నిమిత్తం లేకుండా అభివృద్ధిని కాంక్షించే వర్ధమాన దేశాలకు తనదైన శైలిలో పాఠం నేర్పేటందుకు చైనా ఎదుగుదలను అణచివేయటానికి అమెరికా పూనుకుంది.

ఇటువంటి భౌగోళిక రాజకీయ వాతావరణంలో పశ్చిమ దేశాల ఆధిపత్యానికి ఆవల వర్ధమాన దేశాలు పరస్పర సహకారంతో తమతమ ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో ఏర్పడిన బ్రిక్స్ కు వ్యూహాత్మక ప్రాధాన్యత పెరిగింది. ఫైనాన్షియల్ టైమ్స్ రాసినట్టు ఇది చైనా నాయకత్వంలో ఏర్పడిన కూటమి కాదు. బ్రిక్స్ అలీన విధాన సంప్రదాయాలపై ఆధారపడి ఏర్పడిన గ్రూపు. బ్రెజిల్ ఎక్కువ వాణిజ్య సంబంధాలు కావాలని చూస్తున్నదని లేక ఇండియాకు చైనాతో సరిహద్దు తగాదా ఉన్నదని ఫైనాన్షియల్ టైమ్స్ రాయటం తప్పుత్రోవ పట్టించటానికే తప్ప మరొకటి కాదు. బ్రిక్స్ చేయవలసింది పశ్చిమ దేశాల ఆధిపత్యంలోని ఏకధ్రువ ప్రపంచాన్ని అధిగమించి బహుళ ధ్రువ వాతావరణాన్ని సృష్టించటమేతప్ప 'ఈ దేశాన్నో, ఆ దేశాన్నో' ఎంచుకోవటం కాదు. ఈ కారణం చేతనే అనేక దేశాలు బ్రిక్స్ లో చేరటానికి ఉత్సాహంగా ముందుకు వస్తున్నాయి.

వేతనాలు పెంచండి

• బడ్జెట్ కేటాయింపులు కూడా...
• ఉపాధి హామీ పథకంపై ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు



న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లబ్దిదారుల వేతనాలను గణనీయంగా పెంచాలని ఉన్నతస్థాయి కమిటీ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుత వార్షిక పెరుగుదల కంటే వేతనాలు ఎక్కువగానే అందజేయాలని తెలిపింది. ఈ పథకానికి బడ్జెటరీ కేటాయింపులు సైతం పెంచాలని సిఫార్సు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి అమర్‌జీత్ సిన్హా నేతృత్వంలో ఏర్పడిన ఈ కమిటీ ఉపాధి పథకాన్ని మరింత సమర్ధవంతంగా రూపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలను సూచించింది. కాగా వేతనాలు పెంచాలని సూచించిన కమిటీ, ఎంత మేరకు పెంచాలో మాత్రం చెప్పలేదు. ఉపాధి పథకంలో చెల్లించే వేతనాలు వ్యవసాయ, గ్రామీణ వేతనాలకు సూచికగా ఉండడంతో పాటు పారిశ్రామిక వేతనాలను కూడా ప్రభావితం చేస్తాయి. ఈ నేపథ్యంలో వేతనాలు ఏ మేరకు పెంచాలో నిర్ణయించే అధికారాన్ని ఉన్నతస్థాయి కమిటీ ప్రభుత్వానికే వదిలేసింది. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల వేతనాలు పెంచితే వ్యవసాయ రంగంలో కూడా వేతనాలు పెరుగుతాయి. దీనివల్ల రైతుల పెట్టుబడి వ్యయం పెరిగి, ఆర్థిక వ్యవస్థలో ధరలపై ఒత్తిడి పడుతుంది. మరోవైపు కార్మికుల వేతనా లు పెరిగితే గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు శక్తి, వినియోగం కూడా పెరుగుతాయి. కాగా వార్షిక వేతన పెరుగుదల రేటును ధరల సూచీ (వ్యవసాయ కార్మికుల)తో కాకుండా గ్రామీణ వినియోగదారుల ధరల సూచీ ఆధారంగా నిర్ణయించాలని కమిటీ సూచించింది. వేతనాలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మదింపు చేయాలని అభిప్రాయపడింది. కమిటీ తన నివేదికను గత నెలలోనే గ్రామీణాభివృద్ధి శాఖకు సమర్పించినప్పటికీ దానిని ఇంకా ప్రజలకు బహిర్గతం చేయలేదు.

కాకమ్మ కథలు వద్దు

• ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులే దొరకడం లేదా?
• అధికారుల నియామకంపై కేంద్రాన్ని నిలదీసిన పార్లమెంటరీ కమిటీ
• రొటీన్ సమాధానాలు వద్దని చురక





న్యూఢిల్లీ : అత్యున్నత స్థాయి అధికారుల పోస్టులలో నియమించేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులే దొరకడం లేదా అని కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంటరీ కమిటీ ప్రశ్నించింది. ఎస్సీ, ఎస్టీలలో అర్హులైన అభ్యర్థులు లేనందునే అత్యున్నత పదవుల భర్తీలో వారికి సముచిత ప్రాతినిధ్యం కల్పించలేకపోతున్నామంటూ ప్రభుత్వం చెబుతున్న కార ణాలను తోసిపుచ్చుతూ 'రొటీన్' సమాధానాలు వద్దని చురక వేసింది. ఎస్సీ, ఎస్టీలలో అన్ని అర్హతలు కలిగిన వివేకవంతులైన అభ్యర్థులు ఉన్నారని తెలిపింది. ఈ విషయంలో తీసు కున్న చర్యలే మిటో తెలియ జేస్తూ మూడు నెలలలో నివే దిక అందజే యాలని సూచించింది. బీజేపీ సభ్యుడు కిరిత్ ప్రేమ్‌జీ భాయ్ సోలంకీ నేతృత్వంలోని 30 మంది సభ్యుల కమిటీ అందజేసిన నివేదికను లోక్‌సభ ముందు ఉంచారు. రిజర్వేషన్ విధాన రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న పాత్రపై పార్లమెంటరీ కమిటీ నివేదికను రూపొందించింది. ఎస్సీలకు 15%, ఎస్టీలకు 7% రిజర్వేషన్లు కల్పించాలంటూ రాజ్యాంగం నిర్దేశించినప్పటికీ వివిధ స్థాయిలలో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉన్నదని కమిటీ అభిప్రాయపడింది.

నియామకాల విషయంలో ప్రస్తుతం ఉన్న అసమానతలను తగ్గించి, ఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు అన్ని అవకాశాలనూ పరిశీలించాలని సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖను కమిటీ ఆదేశించింది. ఇందుకోసం తీసుకున్న చర్యల నివేదికను మూడు నెలలలో అందజేయాలని సూచించింది. 'ఎస్సీ, ఎస్టీ తరగతులలో సరైన అభ్యర్థులు లేకపోవడం వల్లనే ఛైర్మన్, సభ్యుడు వంటి అత్యున్నత స్థాయి అధికారుల పోస్టులను వారితో భర్తీ చేయలేకపో తున్నామని చెబుతున్నారు. ఇలాంటి రొటీన్ సమాధానాలను అంగీకరిం చేందుకు మేము సిద్ధంగా లేము. ఎందుకంటే ఎస్సీ, ఎస్టీలలో ఉన్నత చదువులు చదివిన, వివేకవంతులైన, అర్హులైన అభ్యర్థులు అందుబాటులో ఉన్నారు' అని స్పష్టం చేసింది.

కమిటీ సూచనలు ఇవే

కమిటీ తన నివేదికలో ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. నిష్పాక్షిక అంచనా కోసం పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల పేర్లను వెల్లడించకుండా వారికి 'ప్రత్యేక ఐడీ సంఖ్యను ఇవ్వాలని చెప్పింది. ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకూ ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల పేర్లను కూడా వెల్లడించవద్దని సూచించింది.

దీనివల్ల ఆయా సామాజిక వర్గాల వారిపై వివక్ష ప్రదర్శించే అవకాశం ఉండదని తెలిపింది. రిజర్వేషన్ విధానాలను అర్థవంతంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం చట్టం చేసే వరకూ అందుకోసం ఓ ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని భర్తీ చేసేందుకు ప్రత్యేక నియామకాల ప్రక్రియ చేపట్టాలని సూచించింది.

ప్రాతినిధ్యం పెరిగినా...

'అత్యున్నత స్థాయిలో ఎస్సీ, ఎస్టీ అధికారుల సంఖ్య 2017తో పోలిస్తే 2020 నాటికి 458 నుండి 550కి పెరిగింది. డిప్యూటీ సెక్రటరీ లేదా డైరెక్టర్ స్థాయిలో నియామకాలు కూడా ఆ కాలంలో 423 నుండి 509కి పెరిగాయి. జాయింట్ సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రటరీ, సెక్రటరీ వంటి సీనియర్ స్థాయి పోస్టుల భర్తీలో మాత్రం పెద్దగా పెరుగుదల లేదు. అదనపు కార్యదర్శి పోస్టులు 90 మంజూరైతే 12 మందిని, జాయింట్ సెక్రటరీ పోస్టులు 242 మంజూరైతే 90 మందిని మాత్రమే ఎస్సీ, ఎస్టీల నుండి నియమించారు. డిప్యూటీ సెక్రటరీలు, డైరెక్టర్ల స్థాయిలో 509 పోస్టులు మంజూరైతే కేవలం 79 మంది ఎస్సీ, ఎస్టీ అధికారులను మాత్రమే నియమించారు' అని కమిటీ ఎత్తిచూపింది. అన్ని మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ యూనిట్లు, ప్రభుత్వ బ్యాంకులలో డైరెక్టర్ల బోర్డులలో ఎస్సీ, ఎస్టీ సభ్యులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారని, కొన్నింటిలో అసలే లేరని కమిటీ తెలిపింది. దీనివల్ల విధానపరమైన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారి భాగస్వామ్యం లేకుండా పోతోందని చెప్పింది. ప్రభుత్వంలోని సీనియర్ పోస్టులలో అధికారుల నియామకాన్ని డిప్యుటేషన్‌పై చేపడుతున్నామని సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణపై పార్లమెంటరీ కమిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇలాంటి 'రొటీన్' సమాధానాలను తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది.

ఆపిల్ రైతులను ఆదుకుంటాం

• సహకార సంస్థలతో మార్కెట్ మద్దతు ఇస్తాం : ఆపిల్ రైతు సంఘం నేతలకు కేరళ సీఎం పినరయి హామీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆపిల్ రైతులకు సహకార సంస్థలతో కేరళ దేశీయ మార్కెట్‌లో మద్దతు ఇస్తామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. ఆదివారం నాడిక్కడ హరి కిషన్ సింగ్ సుర్జీత్ (హెచ్‌కెఎస్) భవన్‌లో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఆపిల్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఫ్ఎఫ్ఐ) ప్రతినిధి బృందం కలిసింది. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రతినిధి బృందంలో ముహమ్మద్ యూసుఫ్ తరిగామి, రాకేష్ సిన్హా, ఎఎఫ్ఎఫ్ఐ కన్వీనర్ సోహన్ సింగ్ ఠాకూర్, ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే,విజ్జు కృష్ణన్, ఎఐకెఎస్ ఆర్థిక కార్యదర్శి పి. కృష్ణప్రసాద్ ఉన్నారు. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఆపిల్ రైతులకు లాభసాటి ధరను అందజేయడం కోసం కేరళ దేశీయ మార్కెట్‌లో సహకార సంస్థలతో మార్కెటింగ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించింది. ఉత్పత్తి వ్యయం అనేక రెట్లు పెరిగి రైతులకు రాబడి తగ్గడంతో జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ఆపిల్ రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని తెలిపారు. ఇటీవల, ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా, అమెరిక ఆపిల్ దిగుమతి సుంకాన్ని 70 శాతం నుంచి 50 శాతం వరకు తగ్గించారని, దీని ఫలితంగా అమెరికా ఆపిల్ భారత దేశీయ మార్కెట్లకు పెద్ద మొత్తంలో దిగుమతి అవుతాయని తెలిపారు.

ఆపిల్ వ్యవసాయానికి సంబంధించిన అన్ని సమస్యలపై ఆపిల్ రైతుల పక్షాన ఎఎఫ్ఎఫ్ఐ పని చేస్తుందని తెలిపారు. అలాగే ఆపిల్ ఉత్పాదకతను ఎలా పెంచాలి?, శాస్త్రీయ సాగు సాంకేతికతను, మార్కెటింగ్ వ్యూహాన్ని వ్యవసాయం నుంచి వినియోగదారునికి నేరుగా అనుసరించడంతో దాని నాణ్యతను ఎలా పెంచాలి? వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, బ్రోకర్లు, కార్పొరేట్ కంపెనీల ఆధిపత్యం ఉన్న ప్రస్తుత మార్కెటింగ్ పద్ధతులతో ఆపిల్ రైతు ఒత్తిడి విక్రయాల నుంచి బయటపడటానికి సహకార సంస్థల ఆధారంగా ప్రత్యామ్నాయ మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఎఎఫ్ఎఫ్ఐ భావిస్తోందని అన్నారు. విక్రయించిన ఉత్పత్తుల డబ్బును కూడా రైతులకు అందడం లేదని, ఎందుకంటే విక్రయించే సమయంలో కాకుండా తరువాత ఎప్పటికో వస్తాయని, అవి కూడా పూర్తిగా అందటం లేదని తెలిపారు. కొన్ని సార్లు రైతుల చేతికి అసలు డబ్బు అందటం లేదని వివరించారు. ఈ ప్రతికూల పరిస్థితులను ప్రతినిధి బృందం ముఖ్యమంత్రికి తెలియజేసింది.కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఆపిల్ రైతులకు సహకార సంఘాల ద్వారా ఆపిల్‌ను పొలం నుంచి వినియోగదారునికి తీసుకెళ్లడానికి ఎలా సహాయం చేస్తుందో కోరింది. ఆపిల్ రైతులు రైల్వే నెట్‌వర్క్‌ను ఉపయోగించి ఆపిల్‌ను చండీగఢ్ నుంచి కొచ్చిన్‌కు 48 గంటల్లో రవాణా చేయవచ్చు, ఇది పండ్ల షెల్ఫ్ జీవితాన్ని మంచి స్థితిలో ఉంచడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ యంత్రాంగం పని చేయగలిగితే, ఇది ఆపిల్ రైతులకు సహాయం చేస్తుందని, దీని కోసం రైతులు సహకార సంఘాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొంది. ఆపిల్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

కోల్‌కతాలో నిరుద్యోగుల నిరసన

• రైల్వేలో ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్



కోల్‌కతా : రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న మూడు లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ కోల్‌కతాలో నిరుద్యోగులు భారీ ప్రదర్శన నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ నిరుద్యోగుల జాయింట్ ఫోరం ఆధ్వర్యంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్‌ఆర్‌బీ) కార్యాలయం ఎదుట ఈ ప్రదర్శన జరిగింది. అసిస్టెంట్ లోకో పైలట్, టెక్నీషియన్, జూనియర్ ఇంజినీర్, ఎన్టీపీసీ గ్రూప్ సీ, డీ పోస్టులు సహా ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ప్రదర్శన అనంతరం ఫోరం ప్రతినిధి బృందం అధికారులకు మెమొరాండం సమర్పించింది. నియామక ప్రక్రియను రూపొందిస్తున్నామని, త్వరలోనే పరీక్ష తేదీని ప్రకటిస్తామని అధికారులు హామీ ఇచ్చారని బృందం సభ్యులు విలేకరులకు తెలిపారు. 2019 నుండి ఉద్యోగ నియామక నోటిఫికేషన్ విడుదల చేయనందున అభ్యర్థుల వయోపరిమితిని సడలించాలని ఫోరం డిమాండ్ చేయగా, అధికారులు ఎలాంటి హామీ ఇవ్వలేదు.

ఫోరం తరపున సీఐటీయూ నేత ఇందర్‌జిత్ ఘోష్ మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారని, రోజ్‌గార్ మేళాలో ఉద్యోగాలు ప్రకటిస్తామని చెప్పారని, కానీ చేసిందేమీ లేదని విమర్శించారు. నియామకాల ప్రక్రియ ప్రారంభించని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. పరిమిత సంఖ్యలో పనిచేస్తున్న ఉద్యోగులపై పని భారం పెరగడం వల్లనే కోరమాండల్ రైలు ప్రమాదం జరిగిందని ఆయన చెప్పారు.

బీజేపీ ఎంపీకి రెండేండ్లు జైలు

• శిక్ష విధించిన ఆగ్రా కోర్టు



ఆగ్రా : 2011లో విద్యుత్ సరఫరా సంస్థ ఉద్యోగులపై దాడి కేసులో బీజేపీ లోక్‌సభ సభ్యుడు రామ్ శంకర్ కతేరియాకు ఆగ్రా కోర్టు రెండేండ్లు జైలు శిక్ష విధించింది. ఈ మేరకు ఆగ్రాలోని ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టు మేజిస్ట్రేట్ శనివారం తీర్పు వెలువరించారు. 2011లో టోరెంట్ పవర్ కంపెనీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని, ఉద్యోగులను కొట్టారన్న కేసులో కతేరియా నిందితులుగా ఉన్నారు. కతేరియా 2014 నవంబర్ నుండి 2016 జులై వరకు కేంద్ర మానవ వనరుల అభివద్ధి శాఖ సహాయమంత్రిగా పనిచేశారు. ఎస్‌సీ/ ఎస్‌టీ కమిషన్ ఛైర్మెన్‌గానూ వ్యవహరించారు. ఆయనపై 12 నేరారోపణ కేసులు ఉన్నాయి. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 ప్రకారం, రెండు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు శిక్ష విధించబడిన ఎన్నికైన ప్రజా ప్రతినిధిపై అనర్హత పడే అవకాశం ఉంది. ఇటీవల పరువునష్టం కేసులో రెండేండ్లు జైలుశిక్ష పడటంతో రాహుల్‌గాంధీపై లోక్‌సభ స్పీకర్ అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. అయితే రాహుల్ విషయంలో వేగంగా స్పందించిన కేంద్రం ఇప్పుడెలా స్పందిస్తుందో చూడాల్సి వుంది.

మణిపూర్‌లో ఐదుగురు పోలీసుల సస్పెన్షన్

ఇంఫాల్ : మణిపూర్‌లో మే 4న ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన ప్రాంతంలోని ఐదుగురు పోలీసులను సస్పెండ్ చేసినట్లు అధికారులు ఆదివారం ప్రకటించారు. తౌబాల్ జిల్లా నాంగ్‌పోక్ సెక్మాయ్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి, మరో నలుగురు పోలీసులను సస్పెండ్ చేయాలని మణిపూర్ పోలీసు శాఖ నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 3న బిష్ణుపూర్ జిల్లా నరన్సినాలో ఉన్న 2వ ఇండియా రిజర్వ్ బెటాలియన్ (ఐఆర్‌బీ) ప్రధాన కార్యాలయం నుంచి ఆయుధాలు, 19 వేల బుల్లెట్లు దోపిడీ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆధ్వర్యంలో ఆరు వారాల కాలపరిమితితో కూడిన విచారణకు రాష్ట్ర పోలీసులు ఆదేశించినట్లు చెప్పారు.

ఉద్యోగులకు కష్టాలు రాకుండా సీఎం చూసుకుంటారు

• ఉద్యోగ జేఏసీ చైర్మన్ రాజేందర్, సెక్రెటరీ జనరల్ మమత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలే, దేశం ఆశ్చర్యపోయే విధంగా మళ్లీ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామంటూ అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించడం సంతోషకరమని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మామిళ్ల రాజేందర్, సెక్రెటరీ జనరల్ వి. మమత, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, టీజీవో ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గతంలోనే ఒకసారి 43 శాతం, మరోసారి 30 శాతం వేతనాలు పెంచిన ఘనత కేసీఆర్‌దని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోనే రెండో వేతన సవరణ సంఘాన్ని వేసి, త్వరలోనే వేతనాలను బ్రహ్మాండంగా పెంచుతామంటూ ప్రకటించడం గొప్ప విషయమని వివరించారు.

వంద పడకల ఆస్పత్రుల సంఖ్యను పెంచాలి

అసెంబ్లీ జీరోఅవర్‌లో పలువురు సభ్యుల వినతి | **గ్రామపంచాయతీ కార్మికులు, వీఓఏలను పర్మినెంట్ చేయాలని వేడుకోలు**



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ఆయా జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఉన్న ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేయాలని పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం అసెంబ్లీ జీరో అవర్ సమయంలో జగిత్యాలలో 100 పడకలు, గంగాధరలో 50పడకల ఆస్పత్రులతోపాటు, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ కోరారు. చొప్పదండి, కుదురుపాక, ఒడియాల మండలాల్లో సబ్‌స్టేషన్లు, కొండగట్టులో 108అబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను 30 పడకల నుంచి 50 పడకలకు పెంచాలని, దొరవారి తిమ్మాపూర్‌లో చెక్‌డ్యామ్‌ను నిర్మించాలని బీఆర్ఎస్ సభ్యుడు శంకర్‌నాయక్ కోరారు. పాలేరులో 100 పడకల ఆస్పత్రి, కూసుమంచిలో 50 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు ఉపేందర్‌రెడ్డి విన్నవించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 100పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు ఆరూరి రమేష్ కోరారు. కోదాడలో 30పడకల నుంచి 100పడకల ఆస్పత్రిగా మార్చాలని బీఆర్ఎస్ సభ్యుడు బొల్లం మల్లయ్యయాదవ్ సూచించారు. వైరాలో100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు రాములు నాయక్ కోరారు. ఇల్లంతకుంటలో 50పడకల ఆస్పత్రి. గన్నేవాగులో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు రమసయి కోరారు. అయిజ మండలంలో 28 గ్రామాలు ఉన్నాయని, దీనిలో కొన్ని గ్రామాలతో మేడికోండ మండలాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు అబ్రహాం కోరారు. గోదావరి ప్రవాహంతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలు నీటమునుగు తున్నాయని, దీన్ని నివారించడానికి సుందిళ్ల బ్యాక్ వాటర్ రాకుండా కరకట్టను నిర్మించాలని బీఆర్ఎస్ సభ్యుడు కోరుకంటి చందర్ కోరారు.సింగరేణి కార్మికులకు స్వచ్ఛ నీటిని సరఫరా చేయడానికి పంప్‌హౌస్‌ను నిర్మించాలన్నారు. మానేరు, వీణవంక, కొనపర్తి వాగులతో పొలాల్లో ఇసుకమేటలు పేరుకుపోయాయని బీజేపీ సభ్యులు ఈటల రాజేందర్ సభ దృష్టికి తీసుకొచ్చారు. భారీ గుంతలతో వ్యవసాయ భూములు పాడయ్యాయి. పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. వికలాంగులకు ఇంటి వద్దకే పింఛన్ ఇచ్చేవిధంగా ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు బాజిరెడ్డి గోవర్ధన్ సూచించారు. వృద్ధాప్య ఫించన్‌దారుల్లో భర్త చనిపోతే భార్యకు, భార్య మరణిస్తే భర్తకు బదిలీ చేయాలని కోరారు.

వారిని పర్మినెంట్ చేయాలి

గ్రామపంచాయతీ కార్మికులు, ఐకేపీ వీఓఏల సమస్యలను పరిశీలించి పర్మినెంట్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు కోరారు. జిల్లా, మండల సమాఖ్యలో పనిచేస్తున్న 1,542 మంది అకౌంటెంట్‌ల సమస్యలు పరిష్కరించాలి. వీఆర్ఏ కారుణ్య నియామకాల్లో సమస్యలను పరిష్కరించాలని శ్రీధర్‌బాబు కోరారు. మిషన్‌భగీరథలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు రావడంలేదని, ల్యాబ్ ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్లను పరిశీలించి పర్మినెంట్ చేయాలని సండ్ర వెంకటవీరయ్య సూచించారు. సాంస్కృతిక సారథి కళాకారులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఆర్‌సీ వర్తింపచేయాలని రసమయి బాలకిషన్ కోరారు.

ఇంజినీరింగ్ కాలేజిని ఏర్పాటు చేయండి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్న 200 ఎకరాల్లో పీజీ కాలేజీ, ప్రభుత్వం ఇంజినీరింగ్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ట్రైనింగ్ సెంటర్, పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సభ్యుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరారు. గ్రామపంచాయతీ కార్మికులు, వీఓఏ ఉద్యోగులను పరిశీలించి న్యాయం చేయాలని సూచించారు.

గ్రామీణ యువతకు న్యాయం చేయాలి

పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో గ్రామీణ యువతకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు గువ్వల బాలరాజు కోరారు. క్యాడర్-1లో హైదరాబాద్ వాళ్లకు, క్యాడర్-2లో గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు కేటాయించారని, దీంతో గ్రామీణప్రాంత యువకులు తీవ్రంగా నష్ట పోతున్నారని, దీన్ని పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన విన్నవించారు. ఇదే విషయంపై కాంగ్రెస్ సభ్యుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పోలీసు నియామకాలకు సంబంధించిన జీఓ నెం.46తో గ్రామీణ యువతకు నష్టం జరుగుతున్నదని, దీన్ని సవరించాలని కోరారు.

పోడు పట్టాలు..ధరణి

హుజూరునగర్‌లో 7,373పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే 84 దరఖాస్తులను మాత్రమే ఆమోదించారనిబీఆర్ఎస్ సభ్యుడు శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మిగిలినవాటిని పెండింగ్‌లో పెట్టారని గుర్తుచేశారు. వీటితోపాటు మాన్యువల్‌గా చేసిన 1485దరఖాస్తులను సైతం పరిశీలించి పట్టాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధరణిలో సమస్యలు ఉన్నాయని, భూమి రగ్గులో 10గంటల భూమి ఉంటే 20గుంటలు చూపిస్తున్నదని తహసీల్దార్‌ను అడిగితే కలెక్టర్‌కు రాశారని, కలెక్టర్‌ను కలిస్తే సీసీఎల్ఏకు రాశారని సభ్యుడు అంజయ్యయాదవ్ తెలిపారు. దీని కోసం రైతులు హైదరాబాద్‌కు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తహసీల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యేవిధంగా చూడాలని కోరారు. పట్టాభూమిని ధరణిలో దేవాదాయ భూములుగా నమోదు చేశారని, విరాసత్ విషయంలోనూ ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

డ్రగ్స్‌పై నియంత్రణేది?

పాతబస్తీలో డ్రగ్స్‌తో యువత చెడిపోతుందని ప్రతిపక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. డ్రగ్స్, గంజాయి, వైట్‌నర్, కాఫ్‌సిరఫ్ తీసుకుని మత్తులో మునిగితేలుతున్నారని, పోలీసుల పర్యవేక్షణ కరువైందన్నారు. స్కూల్, పాన్‌షాప్, పబ్స్, మెడికల్ షాపులపై నిఘా పెట్టాలని కోరారు. స్కూల్స్, జనావాసాలకు దగ్గర ఉన్న వైన్‌షాపులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

గురుకుల యూనివర్సిటీ

తెలంగాణలో గురుకుల విద్యా సంస్థలు పెద్దఎత్తున ఉన్నాయని, స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీలు మాత్రమే ఉన్నాయని రసమయి బాలకిషన్ తెలిపారు. వీటికి అనుబంధంగానే గురుకుల యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నేదునూర్‌లో 450 ఎకరాల్లో జెన్‌కో గ్యాస్ ఆధారిత పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పిందని, కానీ ఇప్పటికీ చేయలేదన్నారు. దాని స్థానంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తే దళితులకు ఉపాధి అవకాశాలు వస్తాయని విన్నవించారు.

హైదరాబాద్ నగర సమస్యలు

కొత్త రేషన్‌కార్డులు దరఖాస్తులను స్వీకరించాలని మజ్లీస్‌పార్టీ సభ్యులు మోజంఖాన్ తెలిపారు. దానికి సంబంధించిన వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలని, ఏడాది నుంచి షాదీముబారక్ దరఖాస్తులను పరిష్కరించడంలేదని తెలిపారు. జీఓనెం.118ని సవరించాలని సభ్యుడు కౌసర్‌మొహినుద్దీన్ తెలిపారు. ఖైరతాబాద్‌లో మంజూరు మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన భూమిని హెచ్ఎండీఏ నుంచి జీహెచ్ఎంసీకి మార్చాలని సభ్యుడు దానం నాగేందర్ కోరారు.

వాయిదా తీర్మానాల తిరస్కరణ

ఇండ్ల సమస్యల గురించి చర్చించాలని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తిరస్కరించారు. దీంతోపాటు మల్లన్నసాగర్, ఇతర రిజర్వాయర్ల భూ నిర్వాసితుల సమస్యలపై దుబ్బాక శాసనసభ్యుడు రఘునందన్‌రావు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని సైతం తిరస్కరించారు.

దీపిక

నవతెలంగాణ
www.navatelangana.com

రాష్ట్రపతిగా పోటీ చేసిన మహిళల్లో ద్రౌపది ముర్ము ఎన్నవవారు?

డాక్టర్ అలీ సార్
భారత రాజ్యాంగ నిపుణులు
9494228002



1. క్రింది వాటిలో సరైన వాక్యం/ వాక్యాలు గుర్తించండి.
ఎ . రాష్ట్రపతిని నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి అనే పద్ధతిని అమెరికా నుండి తీసుకున్నాము.
బి. దేశంలో కార్యనిర్వహణ అధికారాలు రాష్ట్రపతికి సంక్రమిస్తాయి. దీనిని అమెరికా రాజ్యాంగా నుండి తీసుకున్నాము.
1.బి మాత్రమే 2. ఎ మాత్రమే 3. ఎ,బి 4. ఏదికాదు.

2. భారత రాజ్యాంగంలో భారత రాష్ట్రపతి గురించి తెలిపే భాగము మరియు అధికరణలు ఏవి?
1.4వ భాగం, 52-62 అధికరణలు 2.5వ భాగం, 52 - 72 అధికరణలు
3. 4వ భాగం 51- 72 అధికరణలు 4. 5వ భాగం - 52-62 అధికరణలు

3. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు గుర్తించండి.
ఎ. దేశంలోని విధాన పరిషత్ సభ్యులు
బి. కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు
సి. ప్రతి రాష్ట్ర అసెంబ్లీలోని ఒక ఆంగ్లో ఇండియన్.
డి. రాష్ట్ర విధాన సభకు ఎన్నికయిన సభ్యులు.
1.డి మరియు ఎ 2. ఎ,బి,డి 3. ఎ,బి,సి 4. ఎ,బి,సి,డి

4. రాష్ట్రపతి పదవికాలంలో ప్రథమ పౌరుడిగా ఉంటే విరమణ తర్వాత హోదా క్రమంలో దేశంలో ఎన్నవ స్థానంలో ఉంటారు?
1.2 2. 3 3.4 4. 5

5. భారత రాష్ట్రపతి ఎన్నిక విధానమును రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించినవారు.
1.కె.టి. షా 2. హెచ్.వి. కామత్ 3. గోపాలస్వామి అయ్యంగార్ 4. అంబేద్కర్

6. జతపరుచుము. రిటర్నింగ్ అధికారులు.
1. పిడిటి ఆచారి — ఎ. ప్రతిభాపాటిల్ ఎన్నిక
2. అనూప్ మిశ్రా — బి. మొదటి రాష్ట్రపతి ఎన్నిక
3. ఉత్పల్ కుమార్ సింగ్ — సి.ప్రస్తుత లోక్‌సభ సెక్రటరీజనరల్
4. యం.ఎన్. కౌల్ — డి. రామ్‌నాథ్ కోవింద్ ఎన్నిక
1.ఎ1,బి2,సి3,డి4 2. ఎ3,బి2,సి1,డి4
3. ఎ1,బి3,సి4,డి2 4. ఎ1,బి4,సి3,డి2



7. భారత రాజ్యాంగం లోకి ఏ నిబంధన రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులను వివరిస్తుంది.
1.69 2. 72 3.71 4. ఏది కాదు.

8. ఈ క్రింది వాటిలో సరైన వాక్యం/ వాక్యాలు గుర్తించండి.
ఎ. ఎలక్ట్రోరల్ సభ్యులు మాత్రమే రాష్ట్రపతి ఎన్నికపై ఫిర్యాదులు చేయాలి.
బి. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు సుప్రీంకోర్టు విచారిస్తుంది.
సి. ఎన్నిక జరిగిన రోజు నుండి 14 రోజులలోపు ఫిర్యాదు చేయాలి.
1.ఎ,బి,సి 2. ఎ,సి 3. ఎ,బి 4. బి,సి

9. 70 వ రాజ్యాంగసవరణ చట్టం ద్వారా ఢిల్లీ - పుదుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికయిన సభ్యులు రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనవచ్చు అయితే ఢిల్లీకి ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రత్యేక శాసనసభ ఏర్పాటు చేశారు?
1.69వ రాజ్యాంగ సవరణ చట్టం 2.10వ రాజ్యాంగ సవరణ చట్టం
3.14వ రాజ్యాంగ సవరణ చట్టం 4.12వ రాజ్యాంగ సవరణ చట్టం

10. క్రింది వాటిలో సరైన వాక్యం/ వాక్యాలు గుర్తించండి.
ఎ. మహాభియోగ తీర్మానం ను అమెరికా నుండి గ్రహించాము.
బి. 2/3 వంతు మెజార్టీతో రాష్ట్రపతిని తొలగించవచ్చు.
సి. రాష్ట్రపతి తొలగింపు తీర్మానం మొదటగా లోక్‌సభలో ప్రవేశపెట్టాలి.
1.బి మరియు సి 2. ఎ,బి 3. ఎ,సి 4. ఎ,బి,సి

11. క్రింది వాక్యాలలో సరైన వాక్యం/ వాక్యాలు గుర్తించండి.
1.రాష్ట్రపతి ఎన్నికల సమయంలో ఏదేని రాష్ట్ర శాసనసభ రద్దు అయితే శాసన సభ్యుడికి కూడా ఓటు వేయడానికి అనర్హుడు.
2. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్ యం.ఎల్.ఏ లు ఓటు వినియోగించుకున్నారు.
3. 1మరియు 2 4. పై ఏది కాదు.

12. రాష్ట్రపతిని ఎలక్ట్రోరల్ కాలేజ్ నైష్పత్తిక ప్రాతినిధ్య ఒక ఓటు బదిలీ పద్ధతి ద్వారా ఎన్నిక చేస్తుంది. అయితే ఈ పద్ధతికి గల ఇతర పేర్లను కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1.హేర్ పద్ధతి 2. ప్రిఫరెన్షియల్ పద్ధతి 3. ఆండ్రే పద్ధతి 4. పైవన్నీ

13. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి పదవిని చేపట్టిన వారు ఎంత మంది .
1. 6 2. 5 3.3 4. 4

14. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రెండు పదవులు ఖాళీ ఏర్పడినపుడు కింది వారిలో ఎవరు రాష్ట్రపతి విధులు నిర్వహించాల్సి ఉంటుంది.
1. స్పీకర్ 2. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి/ సీనియర్ న్యాయమూర్తి.
3. ప్రధానమంత్రి 4. రాజ్యసభ చైర్మన్

15. 16వ రాష్ట్రపతి ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించినవారు.
1. ఉత్పల్ కుమార్‌సింగ్ 2. స్నేహలత శ్రీవాస్తవ
3. ప్రమోద్ చంద్రమోదీ 4. అనూప్ మిశ్రా

16. రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసిన మహిళల్లో ద్రౌపది ముర్ము ఎన్నవవారు?
1. 1 2. 4 3. 2 4. 6

17. 16వ రాష్ట్రపతి ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం ఏ రోజున నిర్వహించింది.
1. 27.7.2022 2. 18.7.2022
3. 21.7.2022 4. 25.7.2022

18. ప్రస్తుత రాష్ట్రపతి ఏ రాష్ట్రానికి చెందిన వారు?
1.జార్ఖండ్ 2. ఒడిషా 3. అస్సాం 4. ఉత్తరప్రదేశ్

19. 2022 రాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక ఓటు విలువ కలిగిన రాష్ట్రం ఏది?
1.అరుణాచల్‌ప్రదేశ్ 2. మహారాష్ట్ర 3. తమిళనాడు 4. ఉత్తరప్రదేశ్

20. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2015-2021 వరకు ఏ రాష్ట్రానికి గవర్నర్ గా పని చేశారు?
1.జార్ఖండ్ 2. పశ్చిమబెంగాల్ 3. ఒడిషా 4. అస్సాం

21. 2022 రాష్ట్రపతి ఎన్నికల్లో అతి తక్కువ ఓటు విలువ కల్గిన రాష్ట్రం ఏది?
1. ఆంధ్రప్రదేశ్ 2. తెలంగాణ 3. అస్సాం 4. సిక్కిం

22. ద్రౌపది ముర్ము స్వాతంత్ర్యానంతరం జన్మించిన రాష్ట్రపతుల జాబితాలో ఎన్నవ వారు?
1. 4 2. 2 3. 1 4. 4

23. 2022 రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ ఓటు విలువ ఎంత?
1. 176 2.148 3.132 4. 159

24. ద్రౌపది ముర్ము గురించి క్రింది వాక్యాలలో సరైనవి గుర్తించండి.
1. తొలి గిరిజన రాష్ట్రపతి
2. రాయ్‌రంగపూర్ నుండి నగర పంచాయితీ కౌన్సిలర్ గా ఎన్నిక
3. వాణిజ్య మరియు రవాణా శాఖ మంత్రిగా పని చేశారు.
4. పైవన్నీ

25. 2022 రాష్ట్రపతి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటు విలువ ఎంత?
1. 208
2. 176
3. 148
4. 159

సమాధానాలు

1.1	2.4	3.3	4.4	5.3
6.4	7.3	8.3	9.1	10.2
11.1	12.4	13.1	14.2	15.3
16.4	17.2	18.2	19.4	20.1
21.4	22.3	23.3	24.4	25.4

కరెంట్ అఫైర్స్

- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545



రుద్రగిరి కొండల్లో మధ్యతరగతి యుగపు కళాఖండాలు : గుంటూరు జిల్లా ఓర్వకల్లి గ్రామంలో మధ్యరాతి యుగం కాలం నాటి చిత్రలేఖనాలు మరియు కాకతీయ రాజవంశానికి చెందిన అద్భుత కళాఖండాలు కనుగొనబడ్డాయి. ఈ రుద్రగిరి కొండలు క్రీ.పూ. 5000 మధ్యరాతి యుగంంలో ప్రజలకు నివాస గృహాలుగా పనిచేశాయి. ఈ కొండకు దక్షిణాన 2 సహజ సిద్ధ గుహల్లో కాకతీయ రాజ్యానికి చెందిన కుడ్య చిత్రాలు కనుగొనబడ్డాయి. మొదటి గుహలో వానర సోదరులు వాలి సుగ్రీవుల యుద్ధ సన్నివేశం, 2వ గుహలో హనుమంతుడు సంజీవని పర్వతం ఎత్తుకొన్న రామాయణ సన్నివేశం, 3వ గుహలో మధ్యరాతియుగం నాటి చరిత్ర పూర్వ రాతి చిహ్నాలు వున్నాయి. ఈ మధ్యరాతి యుగం (రాతి యుగం 2 వ భాగం) ను మెసోలిథిక్ యుగం అని పిలుస్తారు (క్రీ.పూ. 9000 నుంచి క్రీ.పూ.4000 వరకు). ఈ యుగం నాటి మైక్రోలిత్స్ (చిన్న బ్లేడ్ స్టోన్) టూల్స్ కనిపించాయి. ఈ యుగంలో ప్రజలు వేట, చేపలు పట్టడం, ఆహార సేకరణపై ఆధారపడి జీవించారు.

2.09 లక్షల కోట్ల మొండి బకాయిలు రద్దు : 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారతీయ బ్యాంకులు 2.09 లక్షల కోట్ల మొండి బకాయిలను రద్దు చేశాయి. గత ఐదేళ్లలో బ్యాంకింగ్ రంగం మొత్తం రుణ మాఫీ 10.57 లక్షల కోట్లకు చేరుకుంది. సమాచార హక్కు చట్టం అడిగిన ప్రశ్నకు బదులుగా రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ భారీ రుణమాఫీ బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తులు గణనీయంగా తగ్గడానికి దోహదం చేశాయి. అయితే బ్యాంకులు మాఫీ చేసిన రుణాలు ఇప్పటికీ వారి పుస్తకాల్లో తిరిగి చెల్లించని రుణాలుగా నమోదు అవుతాయని గమనించాలి.



అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్‌ను ప్రారంభించిన భారత్ : భూమిపై వున్న 7 పెద్ద పిల్లి జాతులను సంరక్షించే లక్ష్యంతో భారతదేశం ఇటీవల ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (IBCA)ను ప్రారంభించింది. 70 శాతం పులులకు భారతదేశం నిలయంగా ఉండడానికి కారణం అయిన ప్రాజెక్ట్ టైగర్ యొక్క విజయం ప్రేరణతో IBCA పులి, సింహం, చిరుతపులి, మంచు చిరుత, ప్యూమా, జాగ్వార్ వంటి పెద్ద పిల్లి జాతులను రక్షించడం, సంరక్షించడంపై దృష్టి సారిస్తుంది. పెద్ద పిల్లులతో సంబంధం వున్న మొత్తం పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి ఆర్థిక, సాంకేతిక వనరులను సమీకరించడంలో ఈ IBCA కీలక పాత్ర పోషించి తద్వారా వాటి సంరక్షణను నిర్ధారిస్తుందని ప్రధాని మోడీ తెలిపారు.

వరల్డ్ సిటీస్ కల్చర్ ఫోరమ్‌లో చేరిన మొదటి భారతీయ నగరం - బెంగళూరు : కర్ణాటకకు రాజధాని బెంగళూరు ప్రపంచ నగరాల సంస్కృతి ఫోరమ్ (WCCF) లో భాగమైన మొదటి భారతీయ నగరంగా అవతరించింది. ఇది భవిష్యత్ శ్రేయస్సులో సంస్కృతి యొక్క పాత్రను అన్వేషించడానికి, పరిశోధన మేధస్సును పెంచుకునే ప్రపంచ నగరాల నెట్‌వర్క్ ఫోరమ్‌లో చేరిన 41వ నగరంగా బెంగళూరు అవతరించింది. నెట్‌వర్క్‌లో ప్రస్తుతం ఆరు ఖండాల్లో 40 నగరాలు వున్నాయి. ఫోరమ్‌లో న్యూయార్క్, లండన్, పారిస్, టోక్యో, దుబాయ్ వంటి నగరాలు వున్నాయి.



WTO 13వ మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షుడు - థానీ అల్ జెయోదీ : అబుదాబిలో జరగనున్న ప్రపంచ వాణిజ్య సంస్థ 13వ మంత్రివర్గ సమావేశానికి UAE విదేశీ వాణిజ్య మంత్రి థానీ అల్‌జెయోదీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.
జెనీవాలోని WTO జనరల్ కౌన్సిల్‌లో WTO డైరెక్టర్ జనరల్ న్గోజి ఒకోంజో - ఇవాలా తో జరిగిన సమావేశంలో ఈ ప్రకటన చేశారు.

ఏపి హైకోర్టు నూతన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ : ఎపి హైకోర్ట్ నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.
జమ్ముకాశ్మీర్ కు చెందిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గతంలో బాంబే హైకోర్ట్‌లో న్యాయమూర్తిగా పనిచేసి ఎపి హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. సిజేగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ రాకతో న్యాయమూర్తుల సంఖ్య 28కి చేరింది.

UAR లో MERS - COV మొదటి కేసును గుర్తించిన WHO : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన 28 ఏళ్ల యువకుడిలో మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ కరోనా వైరస్ (MERS - COV) కేసును ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది.
(MERS - COV అనేది MERS గా పిలువబడే ఒక కరోనావైరస్ వలన కలిగే వైరస్ శ్వాసకోశ సంక్రమణం) MERS - COV సంక్రమణం సహజ హోస్ట్ మరియు జూనోటిక్ మూలం అయిన డ్రోమెడరీ ఒంటెలతో ప్రత్యక్ష లేదా పరోక్ష పరిచయం ద్వారా సంక్రమణ మానవులకు వ్యాపిస్తుంది.


ప్రభుత్వమా... ప్రాథమిక విధులు పాటించు

వేదిక

"ద్వేష భావజాలం భారతదేశాన్ని మిగిస్తుంది" మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా ఆయన మునిమనవుడు చేసిన వ్యాఖ్య ద్వేష భావజాలం భారతదేశంలో ఎందుకు పెరుగుతుందో దేశ రాజకీయాలను సూచయగా పరిశీలించే వారికి సైతం తెలుస్తుంది. ద్వేష భావజాలాన్ని పెంచటంలో, వ్యాప్తి చేయటంలో రాజకీయ నాయకులు, పాలకులు ఎంత పాత్ర పోషిస్తున్నారో వారికి రాజ్యాంగం చెప్పిందేమిటో, వారు చేస్తున్నదేమిటో చర్చించటమే ఈ వ్యాసం ఉద్దేశ్యం. ఈ క్రమంలో ప్రాథమిక విధుల గురించి తెలుసుకోవటం అవసరం.

జస్టిస్ జె.యస్.వర్మ సిఫార్సులు: రాజకీయ నాయకులు ఈ విధుల గురించి మాట్లాడేటప్పుడు ఇవి ప్రజలు పాటించవలసినవిగా తమకేమీ సంబంధం లేదు అన్నట్లుగా చెబుతారు. కాని వాస్తవంలో వారే ఈ విధులను పాటించవలసిన బాధ్యత ఉంది. నైతిక విలువల వ్యాప్తిలో ఆదర్శనీయులుగా, ఉదాహరణలుగా ఉండే వ్యక్తుల పాత్ర చాలా ప్రముఖమైనది. కేవలం చట్టపరమైన నిబంధనల ద్వారా ఈ విలువల వ్యాప్తి జరగదు. ఉదాహరణలుగా జీవించి విలువలు పాటించటం ద్వారా ఆదర్శప్రాయులుగా మారటం ద్వారా, సామాజిక ఆంక్షల ద్వారా ఈ విలువలు వ్యాప్తి చెందుతాయి అని ఆయన అభిప్రాయపడ్డారు.

రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ అధికారాలు కల్గియున్న ప్రధానమంత్రి, రాష్ట్రాల ముఖ్య మంత్రులు, మంత్రులు, ఎం.పీ.లు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు మొదలైన వారు సామరస్యాన్ని ఉమ్మడి సోదరభావాన్ని మత, భాష ప్రాంత మొదలైన విభ జనలకు అతీతంగా పెంచాలి. దీనిని నిజాయితీగా జరపాలి. ఎవరైతే సంకుచితంగా ఆలోచిస్తూ ఎన్నికల ప్రయోజనాల కోసం సమాజంలో ఏదో ఒక



సంకు చిత తరగతికి ప్రాతినిధ్యం వహిస్తూ, ఇతర మతాల పట్ల సమాన భావాన్ని కల్గి ఉండరో వారు ప్రజలకు స్ఫూర్తినివ్వరు. ఉదాహరణలనివ్వరు. పంచాయితీ నుండి పార్లమెంటు వరకు ఉన్న ప్రతినిధులు ఈ ప్రాథమిక విధులు ఒక బాధ్యతగా ప్రచారం వేయాలి, పాటించాలి.

ప్రభుత్వ ఉద్యోగస్తులు, కార్యాలయాలు

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉండే అధిపతులు ప్రాథ మిక విధులు ఆచరించి, వ్యాప్తి చేయాలనే బాధ్యత కల్గి ఉన్నారని, వారికి ఇది అదనపువిధి అని, సిబ్బంది అందరిముందు ప్రతి సంవత్సరం ప్రాథమిక విధులను ఆచరిస్తానని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. అవినీతి లేకుండా, ప్రజలకు సన్నిహితంగా ఉంటూ స్నేహపూర్వకమైన విధానంతో విధులు నిర్వర్తించాలని పారదర్శకత చూపాలని సిపార్సు చేశారు. ప్రతి అధికారికి రెండు రకాలైన బాధ్యతలు అనగా వ్యక్తిగతంగా, అధికార యుతంగానూ రెండు బాధ్యతలు ఉంటాయని ఆ రెండింటి సందర్భంగా కూడా విధులు పాటించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ అధి కారులు లేదా ప్రభుత్వ కార్యాలయాల మీద ఆధి పత్యం ఉన్న వారు ఎవరైనా అది రాజకీయ, పరిపా లనా, విద్య ఏ ఇతర ప్రజా సేవలకు సంబంధించి నదైనా వారు తమ అధికార పరిధి ఉన్నంతవరకు _ ప్రాథమిక విధుల విషయంలో ఉదాహరణగా నిలుస్తూ ప్రచారం చేయాలి. ప్రతి ఏటా జనవరి 3న ప్రాథమిక విధులుగా పాటించాలి. ఈ సిఫార్సులు పరిశీలించినప్పుడు ప్రధానంగా రాజకీయ నాయకులు ఎన్నికల్లో పాల్గొనేవారు ప్రభుత్వాధికారులు ఎక్కువ నిజాయితీగా ఉండాలి. ముఖ్యంగా సోదరభావం పెంచటంలో ప్రముఖపాత్ర పోషించాలని అర్థమవుతుంది.

ఆచరణ ఎలా ఉంది?

2014 నుంచి 2018 మధ్య 4 సంవత్సరాల కాలంలో ప్రముఖ రాజకీయ నాయకుల విద్వేష ప్రసంగాలు ఐదువందల శాతం పెరిగాయని ఎన్‌డిటివి పరిశోధనలో తేలింది. అలాగే కర్నాటకలో బీజేపీ ప్రభుత్వం 2019 నుండి 2023 మధ్యలో 7 ఉత్త ర్వులు జారీ చేయడం ద్వారా 182 మత హింస ద్వేష ప్రసంగాలు, గోరక్షణ నేరాలకు సంబంధించిన కేసులను ఉప సంహరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ఫలితంగా ఈ నేరాలలో నిందితులుగా ఉన్న వందలాది మంది శిక్ష నుంచి బయట పడ్డారు. వీరిలో ఎంఎల్‌ఏలు, ఎంపీలు కూడా ఉన్నారు. అంటే వందల మంది రాజకీయ నాయకులు ప్రాథమిక విధులకు విరుద్ధంగా విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని అర్థమవుతుంది. అలాగే 2017లో హిందుస్థాన్ టైమ్స్ చేసిన సర్వే ప్రకారం ఎన్నికయినా, కాబడిన అధికారాలు పొందిన వానిలో 50 మందిపై మత హింస, ద్వేష ప్రసంగాలు సంబంధించిన నేరాలు నమోదయి ఉన్నాయి.

2018-2019 మధ్యకాలంలో అసత్యపు వార్తలను నమ్మి వాట్సాప్ వార్తలు నమ్మి 31 మంది చనిపోయారని బిబిసి తన పరిశోధనలో తెలిపింది. ఇతర మతాలపై ద్వేషాలు, అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంగా గల్ఫ్ దేశాలు, ముస్లిం దేశాలు తమ అసమ్మతిని తెలియజేయటం మనం గమనించాం. మణిపూర్‌లో రెండు తరగతుల మధ్య పెరిగిన ఘర్షణ, స్త్రీలపై ఘోరమైన హింసాత్మక సంఘటనల వెనుక, హర్యానాలో జరిగిన.. జరుగుతున్న మత ఘర్షణలు దేశంలో ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఉద్రిక్తత, ఘోరమైన సంఘటనలు ఇటీవల కాలంలో జరిగిన ద్వేష ఫలితాలే.

సుప్రీంకోర్టు తీర్పులు

ప్రాథమిక విధులను క్షేత్రస్థాయి నుంచి ప్రచారం చేయాలని, జస్టిస్ వర్మ కమిటి సిఫార్సులను వెంటనే అమలు చేయాలని 2003లో జస్టిస్ రంగనాథ్ మిశ్ర పిటిషనర్‌గా భావించబడిన కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. స్కూలు స్థాయి నుంచి అన్ని విద్యా స్థాయిల వరకు సమాజంలోని అన్ని విభాగాలలోను ఈ విధులను ప్రచారం చేయాలని, సోదరభావం, మతాల పట్ల సమభావం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. 20 ఏండ్లు గడిచిన తర్వాత ద్వేష భావం తీవ్రస్థాయికి చేర్చిన రాజకీయ నాయకులు, పాలకులు తమ చర్యకు సమాధానం చెప్పుకోవాలి. ద్వేష ప్రసంగాల విషయంలో వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి తక్షణం చర్యలు తీసుకోవాలని జస్టిస్ కెఎం. జోసెఫ్ బెంచ్ ఇటీవల తీర్పునిచ్చింది.

ఈ నేపథ్యంలో ప్రచారం చేయవల సిన, పాటించవలసిన ప్రాథమిక విధులు, నైతిక విలువలను ప్రక్కన బెట్టి మత పరమైన విషయాలు ప్రచారం చేస్తామని, అవగాహన కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ మంత్రి ప్రకటించటం విపరీతం. ఇప్పటికైనా ప్రభుత్వాలు కండ్లు తెరిచి భారతదేశ సంస్కృతి సాంప్రదాయమైన పరమత సహనం, సహోదర భావం, ఇతర అన్ని ప్రాథమిక విధులు పాటించి ప్రచారం చేస్తారని ఆశిద్దాం.

- పొత్తూరి సురేష్‌కుమార్
సుప్రీంకోర్టు న్యాయవాది

ప్రాథమిక విధులు - చరిత్ర

రాజ్యాంగం ఆమోదించినపుడు ప్రాథమిక విధులు అందులో భాగం కాదు. ఆనాటి రాజ్యాంగ నిర్మాతలు అప్పుడున్న సామాజిక, నైతిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక విధులు అవసరం లేదని బహుశా భావించి ఉండి ఉండవచ్చు. కాని 1976లో స్వరణ్ సింగ్ కమిటి సిఫార్సుల మేరకు 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలో పొందుపరిచారు.

ప్రాథమిక విధులును ఎందుకు చేర్చారు ?

"కాలక్రమేణా కాలం గడిచేకొలది నైతిక విలువలు పతనం.. ముఖ్యంగా ప్రజా జీవితంలో విలువల పతనం ప్రస్ఫుటం, స్పష్టం అయిన కారణంగా ప్రాథమిక విధులు ప్రత్యేకంగా రూపొందించటం అవసరమని దేశం భావించింది"
- జస్టిస్ జె.ఎస్. వర్మ కమిటి

ప్రాథమిక విధులు - స్వభావం

మొత్తం 51ఏ అధికరణంలో 11 ప్రాథమిక విధులుంటాయి. వాటిలో 51(ఎ)(ఇ)లో ఉన్న ప్రాథమిక విధిని మాత్రమే ఈ వ్యాసంలో చర్చించాం. కొన్ని విధులు నైతిక నియమావళి లాగా, మరికొన్ని పౌర నియమావళిలాగా ఉంటాయి.

అధికరణం 51(ఎ)ఇ లో ఏముంది?

ఈ అధికరణంలో రెండు భాగాలున్నాయి. మొదటి భాగం భారత ప్రజలందరి మధ్య కుల, మత, భాషా, ప్రాంత లేదా ఏ ఇతర విభజనలతో వైవిద్యాలతో వైవిద్యాలతో సంబంధం లేకుండా ప్రజలందరి మధ్య సామరస్యం, సోదరి భావాన్ని పెంపొందించాలని ఆదేశిస్తుంది. రెండవ భాగం స్త్రీలను అగౌరవ పరిచే అన్ని అంశాలు, విధానాలను విడనాడాలని ఆదేశిస్తుంది.

ప్రాథమిక విధులు ఎవరు పాటించాలి

51వ అధికరణం ప్రారంభంలో ఇది ప్రతి పౌరుని విధి అనే వాక్యం ఉన్నది. దీని అర్థం.. ప్రభుత్వానికి, పాలకులకు, అధికార గణానికి, రాజకీయ నాయకులకు వర్తించదా అనేది ప్రశ్న? ఈ ప్రశ్నకు సమాధానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మ సమాధానం చెప్పారు. ప్రాథమిక విధులపై 199లో ఆయన చైర్మెన్‌గా వేసిన కమిటి అనేక సిపార్సులు చేసింది.

వాస్తవికతను ప్రతిబింబించని వినియోగదారుల ధరల సూచి

నిర్ణీత ప్రాంతాలలో నిర్దిష్ట జన సమూహం వినియోగించే వస్తుసేవల రిటైల్ ధరలలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులకు కొలమానంగా వినియోగించే ధరల సూచీ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ). ఇది ప్రజలు వినియోగించే వివిధ వస్తుసేవల ధరలలో వచ్చే మార్పులను నిర్ధారించే ప్రామాణికంగా పరిగణించినపుడు, క్షేత్రస్థాయి మార్కెట్‌లో వస్తుసేవల వాస్తవ ధరల ప్రభావం ఈ ప్రక్రియలో ప్రతిబింబించటం లేదనేది గమనార్హం.



ద్రవ్యోల్బణ గణనకు, వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) సహకారిగా ఉంటూ సగటు మనిషికి ధరల పెరుగుదల తీరు తెన్నులను తెలియజేసే ప్రధాన కొలమానంగా నిలిచి ప్రజల జీవన వ్యయాన్ని నిర్ధారించవలసిన ఈ సూచి, దీనికి భిన్నంగా నియంత్రణా సంస్థలు నిర్దేశించిన పరిమితులకు లోబడి నివేదికలను విడుదల చేయడంతో ప్రభుత్వ ద్రవ్యోల్బణ గణాంకాలకు, ఆకాశాన్ని తాకుతున్న వస్తూత్పత్తుల వాస్తవ ధరలకు సారూప్యత ఉండడం లేదు. టమాటా వంటి కూరగాయల ధర కిలో రూ. 180, పచ్చిమిర్చి రూ. కిలో రూ.200 స్థాయికి చేరిన ప్రస్తుత నేపథ్యంలో వినియోగ దారుల ధరల సూచీలో వెజిటబుల్స్‌కి ఇస్తున్న వెయిటేజ్ సారూప్యతతో సరిపోలిస్తే ఈ విషయం ప్రస్ఫుటమవుతుంది.

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరపతి విధాన సమీక్షలకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కీలక భూమిక పోషించటంతో పాటుగా, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలన్న రిజర్వ్ బ్యాంక్ ప్రాథమిక లక్ష్యానికి సిపిఐ గణాంకాలు అత్యంత ఉపయుక్తం. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ స్థాయిని బట్టి రిజర్వ్ బ్యాంక్ మానిటరీ పాలసీ, రెపోరేటు వంటి అంశాలమీద నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ లెక్కింపు ప్రక్రియ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం, నియంత్రణా సంస్థలు తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. ఆర్థిక వ్యవస్థలో పొంచివున్న సవాళ్ళను, సంక్షోభ ప్రభావాన్ని ఎదుర్కొవాలంటే ఉన్నత ప్రమాణాలతో కూడిన సమాచారం, డేటాలో ఖచ్చితత్వం అనివార్యం. వస్తుసేవల విలువ గణన, వివిధ బాస్కెట్‌లుగా పరిగణించటంతో పాటుగా బాస్కెట్‌లో ఉన్న ప్రతి ఐటమ్‌కు వినియోగదారుల అభిరుచులలో మార్పుల కనుగుణంగా, వాటిని ఉపయోగించే తీరునుబట్టి వెయిటేజ్ ఇవ్వడం జరుగుతుంది. విద్య, కమ్యూనికేషన్, రవాణా, వినోదం, దుస్తులు, ఆహారం, పానియాలు, గృహ, వైద్య సౌకర్యాలు వంటి వివిధ క్యాటగిరీలుగా విభజించి వినియోగదారుల ధరల సూచీని గణన చేస్తారు.వివిధ గ్రూపులు, సబ్ గ్రూపుల కూర్పుతో, వెయిటేజి పరంగా చూసినపుడు ఆహారం, పానియాలకు 45.86 శాతం; పాన్, టుబాకో ఉత్పత్తులు 2.38 శాతం; దుస్తులు, పాదరక్షలు 6.53 శాతం; హౌసింగ్ 10.07 శాతం; ఇంధనం, విద్యుత్ 6.84 శాతం; ఇతరాలు 28.32 శాతంగా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ నిర్మాణం ఇమిడి ఉంది.

నిత్యావసరాలైన బియ్యం కిలో రూ.60 కి చేరి, 26 కిలోల బస్తా రూ. 1550 మేరకు, కందిపప్పు వంటివి అతిస్వల్ప కాలంలోనే కిలో రూ.100 నుంచి రూ.150కి, వెల్లుల్లి 80 నుంచి రూ.170కి, అల్లం 80 నుంచి రూ.200 రూపాయల స్థాయికి చేరి, సామాన్యుడికి కొనుగోలు శక్తిని హరించి వేస్తున్నాయి. మరొకపక్క గతంలో వాడిన విద్యుత్‌కు కూడా సర్దుబాటు చార్జిల పేరుతో అదనపు భారాలు, నియంత్రణ లేని పాఠశాలల ఫీజులు వంటి భారాలు, సామాన్యుడికి అందు బాటులోలేని కార్పొరేట్ వైద్యం ప్రజల జీవన ప్రమాణస్థాయిని దిగజారుస్తున్నాయి. వాస్తవ ధరల భారాల తీరుకు భిన్నంగా కన్స్యూమర్ ప్రైస్‌ఇండెక్స్ కూర్పులో అంశాలుగా ఇమిడి వున్న వెజిటబుల్స్ 6.04 శాతం, వంట నూనెలు 3.56శాతం, ఫ్రూట్స్ 2.89 శాతం, రవాణా క మ్యూనికేషన్ 8.59 శాతం, విద్య 4.46 శాతంగా మాత్రమే వెయిటేజ్ ఇవ్వడం అంతరాలకు అద్దం పడుతుంది.

కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ బాస్కెట్ పరిమాణంలోని అంశాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల నుండి 448 ఐటమ్స్, పట్టణ ప్రాంతాల నుండి 460 ఐటమ్స్ ప్రాతిపదికగా సర్వేను నిర్వహిస్తారు. రిటైలర్స్, సర్వీస్ ప్రొవైడర్స్, ప్రభుత్వ విభాగాల వంటి వివిధ మూలాల నుంచి స్టాటిస్టికల్ ఏజెన్సీలు ఈ సమాచారాన్ని రాబడతాయి. అయితే బాస్కెట్‌లోని వస్తువులకు ఇచ్చే వెయిటేజి వినియోగదారుల అభిరుచులు, ఖర్చుల తీరుతెన్నులలో వచ్చే మార్పుల ఆధారంగా సర్వే ప్రామాణికంగా నిర్ణయించబడుతుంది.వినియోగదారుల ధరల సూచీ నిర్ణీత బేస్‌ఇయర్ ప్రాతిపదికగా గణన చేస్తారు. 2015వ సంవత్సరం నుంచి 2012 సంవత్సరం ప్రామా ణికంగా సిపిఐను లెక్కించాలని నిర్ధారించి, ప్రస్తుతానికి కూడా ఇదే అమలు చేయబడుతోంది. దేశంలోని 1114 పట్టణ, 1181 గ్రామీణ ప్రాంతాల మార్కెట్ల నుంచి వివరాలను నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్‌ఓ) నెలవారీ ప్రాతిపదికన సమాచారం సేకరిస్తుంది.

ప్రస్తుత సంవత్సర వస్తూత్పత్తుల స్థిర బాస్కెట్ విలువను, బేస్ ఇయర్ వస్తూత్పత్తుల స్థిర బాస్కెట్ విలువతో భాగాహరించి దానిని 100తో గుణించడం ద్వారా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ)ను సూత్రీకరిస్తారు. వినియోగదారుల ధరల సూచీని, ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఆరోగ్యకరమైన వివిధ నిర్ణయాలు తీసుకోవడం కోసం, వ్యాపారవేత్తలు, మదుపు దారులు, ఆర్థికవేత్తలు, విధాన నిర్ణేతలు, వ్యూహా త్మక పెట్టుబడి దారులు భవిష్యత్ అంచనాలకు కొలమానంగా తీసుకుంటారు. అయితే బియ్యం ఎగుమతుల నిషేధంతో విదేశాలలో కొరత ఏర్పడడం వలన మన దేశంలో ధరల పెంపుదల ప్రభావం, రష్యా-ఉక్రేయిన్ యుద్ధ నేపథ్యంలో వంటనూనెల దిగుమతుల ప్రభావంతో ఏర్పడిన ధరల పెరుగుదల పరిస్థితులు, ఇటీవల కాలంలో సంభవించిన తీవ్ర వరదలు, వానల వలన కూరగాయలు-పండ్ల సరఫరాలో కొరత వల్ల ఏర్పడిన ధరల పెరుగుదల వంటి వాస్తవ పరిస్థితుల నేపథ్యాన్ని వినియోగదారుల ధరల సూచీ విస్మరిస్తోంది. ప్రపం చీకరణ పేరుతో అంతర్జాతీ యంగా మార్కెట్లు అనుసంధానమైన నేపథ్యంలో వివిధ వస్తూత్పత్తులు డిమాండ్- సప్లయ్ సూత్రీకరణలకు భిన్నంగా, వ్యవసాయ సరుకులను ఫ్యూచర్, ఫార్వార్డ్ ట్రేడింగ్‌లకు అనుమతించటం వలన స్పెక్యులేషన్ వ్యాపార ప్రక్రియ ద్వారా పెరుగుతున్న ధరలు జన బాహుళ్యంపై ప్రభావాన్ని చూపుతున్నాయి.

ద్రవ్యోల్బణ పరిణామాలను నిర్ధారించే సామర్థ్యమున్న కీలక ఆర్థిక సూచికగా వినియోగదారుల ధరల సూచీకి ఎంతో ప్రాధాన్యం ఉంది. వేతనాలు, పన్నులు, వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణం, వివిధ వస్తుసేవల ధరల తీరుతెన్నుల అంచనాలకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ దిక్సూచి. దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లెక్కింపులో, ఆర్థిక వృద్ధిరేటు గణనలో వినియోగదారుల కొనుగోలు శక్తిపై ద్రవ్యోల్బణ ప్రభావాన్ని అంచనా వేయడంలో వినియోగదారుల ధరల సూచినే కీలకం. ఆర్థిక వ్యవస్థలో మార్పులను అంచనా వేసి వ్యాపార వ్యూహాలకు, రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరపతి విధాన నిర్ణయ ప్రామాణికతకు, ఉద్యోగుల, పెన్షనర్ల కరువు భత్యం (డిఎ) గణనకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కొలమానం. ఈ నేపథ్యంలో కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ రూపకల్పనలో లోప భూయిష్టత కారణంగానే పెరుగుతున్న ధరలకనుగుణంగా కరువుభత్యం (డిఎ) పెరగక పోవడానికి కారణమని వేతనజీవులు, పెన్షనర్ల ప్రధాన ఆరోపణ.

రిజర్వ్‌బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ (ఎమ్‌పిసి) ద్రవ్యోల్బణం స్థాయి గరిష్ఠంగా ఆరు శాతానికి పరిమితమవ్వాలని నిర్దేశిస్తుంది. ఆరు శాతం కంటే మించితే ద్రవ్యోల్బణాన్ని నియంత్రించటంలో విఫలమవ్వటానికి కారణాలను రిజర్వ్ బ్యాంక్ ప్రభుత్వానికి నివేదికివ్వాల్సి ఉంటుంది. ద్రవ్యోల్బణానికి కీలక సూచికగా ఉన్న వినియోగదారుల ధరల సూచీ గణన, నిర్దేశిత ప్రమాణాలకనుగుణంగా రూపకల్పన చేయడంతో వాస్తవికతకు విఘాతం ఏర్పడుతోంది. మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ (ఎమ్ఓఎస్‌పిఐ) ఆధ్వర్యంలోని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు సంబంధించిన ప్రామాణిక సంవత్సరాన్ని, సర్వే నిర్వహించే ప్రాంతాలు, బాస్కెట్‌లోని వస్తుసేవల జాబితా, అంశాలవారీ వెయిటేజికి సంబంధించి సమయానుకూల మార్పులు చేస్తుంది.

ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ బేస్ ఇయర్‌ను పదేండ్లకోసారి మార్పుచేయడం, సాంకేతికత, టెక్నాలజీలో వస్తున్న మార్పులను అంచనా వేయడం, మారుతున్న జన బాహుళ్యం యొక్క ప్రాముఖ్యతలు, అభిరుచులకు అనుగుణంగా పరిస్థితులను అధ్యయనం చేయడం, భారంగా మారిన విద్య, వైద్యం, చమురు, విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలను కచ్చితత్వంతో కూర్పుచేయడంతోపాటు వినియోగదారుల ధరల సూచీ ప్రజల జీవన ప్రమాణస్థాయి, కొనుగోలు శక్తి ప్రతిబింబించేలా ప్రాధాన్యతలతో రూపొందించడం అనివార్యం.

- జి. కిషోర్ కుమార్, 9440905501